RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:16 హైదరాబాద్, బుధవారం, 25 జూన్ 2025 పేజీలు: 12 వెల: 1.00

## రాబోయే రోజుల్లో సవాళ్లు ఎదుర్కోబోతున్నాం: రేవంత్ రెడ్డి

హైదరాబాద్: రాబోయే రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కోబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు తెలిపారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్, జమిలి ఎన్నికల వంటి అనేక అంశాలు రాబోతున్నట్లు చెప్పారు. పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడారు. త్వరలో మార్కెట్, టెంపుల్ కమిటీల్లో నామినేషన్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం పార్టీని సిద్ధం చేయాలని చెప్పారు.

"మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా పని చేయాలి. బూత్, గ్రామ, మండలస్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీ కమిటీ నాయకులు క్షేత్రస్థాయిలో పని చేయాల్సిందే. పని చేస్తేనే పదవులు వస్తాయి. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసిన వారికి పదవులు ఇచ్చాం. లక్ష్యాలు నిర్దేశించుకొని పార్టీ నాయకులు పని చేయాలి. నేను గ్రామాల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను. పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకెళ్తాయి" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

" కులగణన చేసి మోదీ ప్రభుత్వానికి సవాల్ విసిరాం. కేంద్రం కూడా జనగణనతోపాటు కులగణన చేసే పరిస్థితికి తీసుకువచ్చాం. ఎస్సీ వర్గీకరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది.



తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ తీసుకువస్తున్నాం. పార్టీ నిర్మాణంలో కార్యకర్తలు క్రియాశీల పాత్ర పోషించాలి. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రియాశీలంగా ఉండాలి. పార్టీ పదవిని కార్యకర్తలు చిన్నచూపు చూడవద్దు. పదవుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కార్యకర్తలకే తీరని నష్టం" అని సీఎం అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ గుట్టు విప్పేసారా...

హైదరాబాద్, జూన్ 24

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితులైన మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుల వాంగ్మూలాలు దర్యాప్తును మరింత ఆసక్తికరంగా మార్చాయి. తాజాగా విచారణలో ప్రణీత్‌రావు అసలు గుట్టు విప్పారు. ప్రణీత్ రావు ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం, 2018 నుంచే తెలంగాణలో రాజకీయ నాయకులు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టుల ఫోన్లను అనధికారికంగా ట్యాప్ చేసినట్లు వెల్లడైంది. నాలుగేళ్ల కాలంలో వేల సంఖ్యలో ఫోన్లు ట్యాప్ చేయబడ్డాయి. ఇది గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన నిఘా కార్యకలాపాల తీవ్రతను సూచిస్తుంది. ఈ విషయం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది, ఎందుకంటే ఇది గోప్యతా హక్కుల ఉల్లంఘనతో పాటు, రాజకీయ దురుద్దేశాలను సూచిస్తుంది. ప్రణీత్ రావు వెల్లడించిన మరో కీలక అంశం ఏమిటంటే, ట్యాప్ చేసిన ఫోన్ సంభాషణల డేటాను పెన్ డ్రైవ్‌లో కాపీ చేసి ప్రభాకర్ రావుకు అందించినట్లు తెలిపాడు. ఈ డేటా ఎవరికి చేరిందనే విషయంపై ప్రణీత్ రావు తనకు తెలియదని చెప్పడం దర్యాప్తులో కొత్త సందిగ్ధతను సృష్టించింది. ఈ పెన్ డ్రైవ్ ఎవరి చేతుల్లోకి వెళ్లింది, దాని ద్వారా ఎలాంటి సమాచారం ఉపయోగించబడింది అనే ప్రశ్నలు ఇప్పుడు సిట్ దర్యాప్తు దృష్టిలో కీలకంగా మారాయి. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ప్రణీత్ రావు మరియు ప్రభాకర్ రావులను విడివిగా విచారిస్తోంది. ప్రణీత్ రావు తన చర్యలన్నీ ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే జరిగాయని చెబుతుండగా, ప్రభాకర్ రావు తాను ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, అన్నీ అప్పటి డీజీపీ సూచనల మేరకే జరిగాయని వాదిస్తున్నాడు. ఈ విరుద్ధమైన వాంగ్మూలాలు దర్యాప్తును మరింత సంక్లిష్టం



చేస్తున్నాయి. సిట్ ఇప్పుడు ఈ డేటా బదిలీ గొలుసు ఎక్కడిదాకా వెళ్లిందనే దానిపై దృష్టి సారించింది. ఈ కేసు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చను రేపుతోంది. కొందరు రాజకీయ నాయకులు, ముఖ్యంగా బీజేపీ నేత బండి సంజయ్, ఈ ట్యాపింగ్ వ్యవహారం గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార దుర్వినియోగానికి నిదర్శనమని ఆరోపిస్తున్నారు. అయితే, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఈ ఆరోపణలను రాజకీయ కుట్రగా చిత్రీకరిస్తూ, దర్యాప్తును ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తున్నాయనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఈ రాజకీయ ఒత్తిళ్లు సిట్ దర్యాప్తును మరింత సవాలుగా మార్చాయి. సిట్ దర్యాప్తు ఇప్పుడు పెన్ డ్రైవ్ గమనాన్ని గుర్తించడంపై కేంద్రీకరించింది. ఈ డేటా ఎవరి చేతుల్లోకి వెళ్లింది, దానిని ఎలా ఉపయోగించారు అనే విషయాలు ఈ కేసు యొక్క తదుపరి దశను నిర్ణయిస్తాయి. అదనంగా, రివ్యూ కమిటీ నుంచి అనుమతులు ఎలా పొందారు, మావోయిస్టు ముసుగులో ఎలా ట్యాపింగ్ జరిగింది అనే అంశాలపై కూడా సిట్ ఆరా తీస్తోంది. ఈ కేసు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు లేదా రాజకీయ నాయకుల వరకు చేరే అవకాశం ఉంది, ఇది రాజకీయ రంగంలో మరింత గందరగోళాన్ని సృష్టించవచ్చు.

## మోండా మార్కెట్ జ్యువెలరీ షాప్‌లో దోపిడీ కేసు.. ఛేదించిన పోలీసులు

సికింద్రాబాద్: సికింద్రాబాద్ మోండా మార్కెట్‌లో ఇటీవల జరిగిన దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ నెల 18న మోండా మార్కెట్‌లో జ్యువెలరీ షాప్ యజమానిని ఓ ముఠా మోసం చేసి దోపిడీకి పాల్పడింది. బంగారం తక్కువ ధరకే ఇస్తామని నకిలీ బంగారం తీసుకొచ్చి రూ. 72లక్షలతో ఉడాయించారు. సినీ ఫక్కీలో జరిగిన ఈ దోపిడీని పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. నిందితుల్లో కొండాపూర్ 8వ బెటాలియన్‌కి చెందిన కానిస్టేబుల్ కేశవ్ పట్టుబడ్డాడు. ప్రధాన నిందితులు ఇద్దరిని గోవాలో అదుపులోకి తీసుకున్నారు. కేసుతో సంబంధం ఉన్న మరి కొంతమందిని కర్ణాటకలో అరెస్ట్ చేశారు. ఈ కేసులో మొత్తం 18 మంది నిందితులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. చోరీ చేసిన డబ్బును నిందితులు వివిధ మార్గాల ద్వారా తరలించి పోలీసుల దృష్టి మరల్చే ప్రయత్నం చేశారు. సీసీ కెమెరాలు, సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా పోలీసులు నిందితుల్ని అరెస్ట్ చేశారు.




## హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయానికి అరుదైన గుర్తింపు

ఢిల్లీ: రాజధాని ఢిల్లీలో జరుగుతున్న ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారుల సమావేశం-2025లో హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయానికి అరుదైన గుర్తింపు దక్కింది. 2024-25 మధ్య కాలానికి గానూ ' సంస్కరణలు, ప్రజా సేవపట్ల నిబద్ధత' విభాగంలో హైదరాబాద్ ఆర్పీవో (రీజినల్ పాస్‌పోర్టు ఆఫీస్) అవార్డు సాధించింది. ఈ అవార్డును మంగళవారం నిర్వహించిన 13వ పాస్‌పోర్టు సేవా దివస్ కార్యక్రమంలో విదేశాంగశాఖ సహాయమంత్రి పవిత్ర మార్గెరిటా ప్రదానం చేశారు. హైదరాబాద్ పాస్‌పోర్టు అధికారిణి జొన్నలగడ్డ స్నేహజ ఈ అవార్డు అందుకున్నారు. అంతేకుండా పాస్‌ఫోర్టు వెరిఫికేషన్‌లో ఉత్తమ సేవలు అందించినందుకుగానూ తెలంగాణ పోలీసు విభాగాన్ని కూడా సత్కరించారు. తెలంగాణ పోలీస్ తరఫున ఇంటెలిజెన్స్ డీజీ బత్తుల శివధర్‌రెడ్డి ఈ అవార్డు అందుకున్నారు.

## ఏఐసిసి నేతలు అభినందించారు

### టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్‌రాష్ట్రంలో అద్భుతమైన ప్రజా పాలన సాగుతోందని టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కితాబునిచ్చారు. మంగళవారం నాడు గాంధీ భవన్ లో జరిగిన సమావేశంలో అయన పాల్గోన్నారు.

మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఏఐసీసీ మనకు ఇస్తున్న సూచనల మేరకు లక్ష్యాల మేరకు పని చేస్తున్నాం.. దేశానికి ఆదర్శంగా ఉండే విధంగా పాలన సాగుతుంది. అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా చేస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రి వర్గం అద్భుతమైన ఆలోచనలతో చేస్తున్నారు. ఏఐసీసీ ఇచ్చిన జైబాపు జై భీమ్ సంవిధాన్, సంస్థాగత నిర్మాణం తదితర కార్యక్రమాలను రాష్ట్రంలో చాలా బాగా అవుతున్నాయని ఏఐసీసీ నేతలు అభినందించారు. మనం కూడా




రాష్ట్రంలో సంస్థాగత నిర్మాణం పకడ్బందీగా చేపట్టాలి.. అందుకు అందరూ పని చేయాలి. గ్రామాలలో ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేపట్టాలి. రైతు భరోసా ఒక మంచి కార్యక్రమం ఇది గతంలో ఎన్నడూ లేని విదంగా 9 రోజులలో 9 వేల కోట్లు రైతులకు ఇవ్వడం జరిగింది. ఈ రోజు అన్ని ప్రాంతాలలో పెద్దఎత్తున ఉత్సవాలు ఘనంగా చేయాలని అన్నారు కొనసాగుతున్నాయి.

## రాజకీయాలకు అతీతంగా బోనాలు సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం

సికింద్రాబాద్

శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానం సికింద్రాబాద్ ఆషాఢ బోనాల జాతర ఉత్సవాలు - 2025 పై హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ,జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన,డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత,స్థానిక కార్పొరేటర్ సుచిత్ర శ్రీకాంత్ ,మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి,కోట నీలిమ వివిధ విభాగాల అధికారులు,ముఖ్య నేతలు పాల్గోన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చరిత్రాత్మకమైన మహిమ గల ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా అమ్మవారి సేవ చేసుకుందామని అన్నారు.

ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టిన స్థానికులు సహకారం లేకపోతే విజయవంతం కాదు. గత సంవత్సరం ఏమైనా పొరపాటు జరిగితే సమీక్షించుకుని మరిన్ని ఏర్పాట్లు చేయడానికి ఈ సమీక్ష. దేవాలయ ఏర్పాట్ల కోసం భాగస్వామ్యం అవుతున్న అందరికీ అభినందనలు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ఆలయ ఈవో నీ కోరుతున్న ఆలయం లోపల కేబుల్ వైర్ లు కొత్తవి వేసి ఇబ్బందులు ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని అన్నారు.

బాకికేడింగ్ జాలి ఏర్పాటు చేయాలి. ఆతిధ్యం ఇవ్వడంలో హైదరాబాద్ నగర ప్రజలు ఎవరికి తీసి పోరు. దేశ విదేశాల నుండి వచ్చే భక్తులకు స్థానిక హైదరాబాద్ ప్రజలు వారి ఆతిధ్యం ఇవ్వాలి. ఏ ఏ పండగలు ఆయా ఏరియాలలో వాటర్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి..అవసరమైతే రెండు సార్లు ఇవ్వండి.




హైదరాబాద్ మొత్తం ఒకే సారి అయితే కొంత ఇబ్బంది ఉంటుంది.. కానీ ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉంటుంది..భద్రత విషయంలో పోలీసులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. అమ్మవారి ఆశీర్వాదం ఉండాలి..ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలి. 3600 దేవాలయాలకు సంబంధించి సమీక్ష రాష్ట్ర స్థాయి అధికారులతో జరిగింది. గోల్కొండ ,ఉజ్జయిని మహంకాళి, బల్కంపేట , లాల్ దర్వాజా ఇలా ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉత్సవాలు జరుగుతాయి. జోగిని వాళ్ళకి ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. మాకు బోనం ఎత్తుకునే వారే ప్రథమ ప్రాధాన్యత..బోనాల సమయంలో కాకుండా రద్దీ తక్కువ ఉన్న సమయంలో వీఐపీ వస్తె ఇబ్బందులు ఉండవని అన్నారు. ఉజ్జయిని మహంకాళి బోనాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండాలి. డెక్కన్ మానవ సేవ సమితి , ఇతర సంస్థలు ఇక్కడ చాలా సేవ కార్యక్రమాలు చేస్తున్నాయి. అందరూ వారి సహకారం అందించి ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలని అన్నారు.

## భాజపాలో చేరడానికి అవి సంకేతాలు కావు: శశిధరూర్

మోదీ సర్కారు అనుకూల వ్యాఖ్యలు చేస్తూ సొంత పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిథరూర్ తాజాగా మోదీ (ప్రభుత్వ విదేశాంగ విధానాలపై ప్రశంసలు కురిపిస్తూ ఆయన ఓ ఆంగ్ల పత్రికలో రాసిన వ్యాసం చర్చనీయాంశమైంది. ఈక్రమంలో ఆయన భాజపాలో చేరడం ఖాయమనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఈ ఊహాగానాలపై తాజాగా థరూర్ స్పందించారు.

'ఆపరేషన్ సిందూర్ విజయాన్ని వివరించిన వ్యాసం అది. అన్ని పార్టీల ఐక్యతను అది చెబుతోంది. ఇతర దేశాలతో సంబంధాలు బలపరుచుకోవడంలో ప్రధాని మోదీ శక్తి, చైతన్యం ప్రదర్శించారని నేను చెప్పా. ఇది భాజపా లేక కాంగ్రెస్ విదేశాంగ విధానాలకు సంబంధించింది కాదు. ఇది భారత విదేశాంగ విధానం గురించి మాత్రమే. నేను 11 ఏళ్ల క్రితం పార్లమెంటు విదేశాంగ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు కూడా ఇదే విషయం పేర్కొన్నా. నేను ఇలా మాట్లాడటం భాజపాలో చేరడానికి సంకేతం కాదు. ఇది జాతీయ ఐక్యతకు సంబంధించింది' అని ఆయన పేర్కొన్నారు.

శశిథరూర్ రాసిన వ్యాసాన్ని ప్రధాని కార్యాలయం సోమవారం




ఎక్స్‌లో పోస్టు చేసింది. అందులో ప్రపంచవ్యాప్తంగా దేశం ఒంటరిగా ఉందంటూ మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానంపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలకు విరుద్ధంగా ఆయన పేర్కొనడం గమనార్హం. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత జరిగిన దౌత్యపరమైన కృషి జాతీయ సంకల్పం, ప్రభావవంతమైన వ్యక్తీకరణకు రుజువుగా పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత జరిగిన పరిణామాలు, ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దృఢమైన ప్రతిస్పందనను చాటిచెప్పిందని తెలిపారు.

భారత శక్తి
VOICE OF INDIAN

## ఏళ్లలో వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి

ప్రధాని నరేంద్ర మోదీ 26 మే 2014న ప్రమాణ స్వీకారం చేసినప్పుడు చాలామంది ఆయనను రాజకీయ 'విఘాతకారి'గా చూశారు. పదకొండు సంవత్సరాల తరువాత ఆయన కొత్త భారతీయ ఏకాభిప్రాయానికి రూపశిల్పిగా నిలిచారంటే నిజమైన ప్రగతిశీలవాదులు ఒప్పుకొని తీరవలసిందే. ఆయన చూపించిన ప్రజాపాలనలోని నిర్ణయాత్మకత, పేదలకు గౌరవం, క్షమాపణ లేని జాతీయ వి శ్వాసం వంటి వాటివల్ల ఒకప్పటి అసాధ్యా లు ఇప్పటికి సుసాధ్యమవుతున్నాయని చెప్పాలి. ఈ పదకొండు సంవత్సరాలు కే వలం ఎన్నికల విజయాల చరిత్ర మాత్రమే కాదు ఆర్థిక వ్యవస్థ, జాతీయ భద్రత, దౌ త్యం వంటి విషయాల్లో వ్యవస్థాగత పరివర్తనను ఒక అరుదైన రికార్డుగా ఒప్పుకోక తప్పదు. ఈ మోదీ యుగాన్ని విభిన్నంగా చేసేది సాధించిన దానిద్వారా మాత్రమే కాదు, అధిగమించిన సవాళ్ల స్వభావం ద్వారా కూడా విశ్లేషించవలసి ఉంటుంది. భారతదేశానికి వారసత్వంగా వచ్చిన ఆర్థిక గందరగోళం, లోతైన సంస్థాగత అపనమ్మకం, అంతర్గత తిరుగుబాట్లు, శత్రు సరిహద్దులు, ప్రపంచ మహమ్మారి, దేశంలోని వెలుపల శక్తివంతమైన వర్గాల నుంచి నిరంతర సైద్ధాంతిక ప్రతిఘటనల ను ఎదుర్కొంది. అయినప్పటికీ ప్రతి మలుపులోనూ, ఈ ప్రభుత్వం ఎగవేతతో కాదు స్పష్టత, దృఢ నిశ్చయంతో స్పందించింది. 2013లో భారతదేశం 'ఫ్రాజిల్ ఫై వ్' (టర్కీ, బ్రెజిల్, ఇండియా, దక్షిణాఫ్రికా, ఇండోనేషియా) ఆర్థిక వ్యవస్థలలో ఒకటి గా ముద్ర సంపాదించుకున్నది. అప్పట్లో ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉండింది. పెట్టుబడి సెంటిమెంట్ తక్కువగా ఉండేది. ఒక రకంగా చెప్పాలంటే, నిర్ణయం తీసుకోవ డం దాదాపు స్తంభించి పోయిన పరిస్థితి అది. కానీ, నేడు భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అంతర్జాతీయ స్థాయికి ఎదిగిం ది. ప్రపంచ మందగమనాల మధ్య కూడా స్థిరమైన 7%+ వృద్ధిరేటును నమోదు చేస్తున్నది. మన దేశం ఇప్పుడు ప్రపంచంలో ఐద వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. 2027 నాటికి జపాన్, జర్మనీలనూ మరింతగా అధిగమించడానికీ సిద్ధంగా ఉంది. 2014 నుం చి జీడీపీ రెట్టింపు కంటే ఎక్కువైంది. విదేశీ నిల్వలు 650 బిలియన్ అమెరికన్ డాలర్ల ను దాటాయి. వ్యాపారం చేయడంలో సౌ లభ్యంలో భారతదేశం డజన్ల కొద్దీ ర్యాంకులకు ఎగబాకింది. తయారీ, మౌలిక సదు పాయాలలోకి భారీ మూలధనం ప్రవహించింది. 11ఒకప్పుడు చెదిరిపోయిన పెట్టుబడి ఇంజిన్ మళ్ళీ సజీవంగా ఉంది. ఎం దుకంటే, ప్రజలతోపాటు మార్కెట్‌లోనూ విశ్వాసం పునరుద్ధరణకు నోచుకుంది. ఈ వృద్ధి స్వయంచాలకంగా జరగలేదు. ఇది ఒక రకంగా కఠినమైన, తరచుగా రాజకీయంగా సాహసోపేత నిర్ణయాల ద్వారానే సాధ్యమైనట్టుగా చెప్పాలి. వాటిలో నోట్ల రద్దు, జీఎస్టీ, దివాలా, దివాలా స్మృతి (ఇన్సాల్వెన్సీ, బాంక్రప్ట్సీ కోడ్) బ్యాంకింగ్ రంగాన్ని శుభ్ర పరచడం వంటివి ప్రధా నం. వీటి తర్వాత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే దేశం ముందడుగు వేసింది. ఉత్పత్తి లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకాలు, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండి యా –వంటివి నిర్మాణరంగాన్ని గణనీయ స్థాయిలో వృద్ధిలోకి తీసుకువచ్చాయి. భారతదేశం ఇప్పుడు తన సొంత స్మార్ట్‌ఫోన్‌లను ఉత్పత్తి చేస్తోంది. రక్షణ పరికరా లను ఎగుమతి చేస్తోంది. సెమీకండక్టర్ ప్లాంట్లను ఆకర్షిస్తోంది. యూపీఐ ద్వారా డిజిటల్ చెల్లింపులలో ప్రపంచంలోనే ఉన్నత స్థితికి చేరుకుంది. ఇది ఇకపై వినియోగ ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాదు, బిల్డ ర్ల ఆర్థిక వ్యవస్థగానూ మారుతున్నది. మో దీ పాలనా నమూనా పాత టాప్–డౌన్ పో షక వ్యవస్థను తిరస్కరించింది. బదులుగా, ఇది సంతృప్త డెలివరీ విషయంలో పందెం కాసిందనే చెప్పాలి. ఫలితాలు భారత చరిత్రలో అపూర్వమైనవిగా విశ్లేషకుల ప్రశం సలు పొందాయి. జల్ జీవన్ మిషన్ కింద రూ.12 కోట్ల కు పైగా కుళాయి కనెక్షన్లు దేశప్రజలకు అందాయి. స్వచ్ఛ భారత్ కింద రూ.11 కో ట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మితమైనాయి. ఉజ్వల కింద రూ.9 కోట్లకు పైగా గృహాల వారు ఉచిత ఎల్పీజీ కనెక్షన్లతో ప్రయోజనం పొందారు. పీఎం ఆవాస్ యోజన కింద రూ.3 కోట్లకు పైగా ఇళ్లు మంజూరైనాయి. ఆయుష్మాన్ భారత్ కింద రూ. యాభై కోట్ల మంది భారతీయులు లబ్ధి పొందారు. కొవిడ్ మహమ్మారి సమయంలోనూ 'పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న' యోజ న కింద 80 కోట్లమంది ఉచిత రేషన్ పొందారు. ఇవన్నీ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా పంపిణీ అయ్యాయి. ఆధార్, మొబైల్ కనెక్టివిటీ వెన్నెముకగా ఆయా పథకాలలో అవాంఛనీయ మధ్యవర్తులకు అవకాశం లేకుండా పోయింది. సంక్షేమం అన్నది ఒక హక్కు ఆధారితంగా మారింది. అంత్యోదయ యోజన ప్రధాన భూమికగా– ఏ భారతీయుడు కూడా అభివృద్ధిలో వెనుకబడి ఉండకూడదన్నది ము ఖ్య లక్ష్యంగా నిలబడింది. పేదరికం, నిర్ల క్ష్యం సాధారణీకృతమైన భారతదేశంలో నిజంగానే వీటన్నింటినీ ఒక నాగరిక దిద్దుబాటు చర్యలుగా అభివర్ణించవలసిందే. దశాబ్దాలుగా ఆర్టికల్ 370 రద్దును చా లా సున్నితమైందిగానే కాక చాలా ప్రమాదకరమైంది గానూ పలువురు భావించా రు. కానీ, 2019 ఆగస్టు 5న ఆ సమీకరణం శాశ్వతంగా మారిపోయింది. జమ్మూ కశ్మీ ర్ ప్రత్యేక హోదాను శాంతియుతంగా, రాజ్యాంగబద్ధంగా, చాలామంది హెచ్చరించిన హింసాత్మక తిరుగుబాటును ప్రేరే పించకుండా తొలగించడంలో మోదీ ప్ర భుత్వం విజయం సాధించింది. ఐదు సం వత్సరాల తర్వాత కశ్మీర్ విలీనం పూర్తయింది. పర్యాటకుల రాక రికార్డులను బద్ద లు కొట్టిందనే చెప్పాలి. పెట్టుబడులు ప్రా రంభమయ్యాయి. కానీ, దీన్నంతా చూడలేని ఉగ్రవాదుల కళ్లు మండాయి. పహ ల్గాం హింసాకాండతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చినంత పనైంది. 'కశ్మీర్ పర్యాట కంగా మళ్లీ ఎప్పటికి కోలుకోవడ మో కదా' అన్న భయాందోళనలను దూరం చే సే దిశగా సర్కారు పలు ప్రయత్నాలలో నిమగ్నమైంది. మరోవైపు 150కి పైగా జిల్లాల్లో ఒకప్పుడు చురుకుగా ఉన్నవా మపక్ష తీవ్రవాదం ఇప్పుడు కొన్నింటికి తగ్గిం ది. రోడ్లు, భద్రతాదళాల సమన్వయం లక్ష్యంగా చేసుకున్న అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోని మావోయిస్టు తిరుగుబాటు వెన్నెముకను విరిచాయి. భారతదేశ అంతర్గత భద్రతా సిద్ధాంతానికి అవసరమైంది దృఢమైన బృహత్ సంకల్పం. ఈ ప్రభు త్వం దానిని అందించింది. 2014కి ముందు భారతదేశం రియాక్టివ్‌గా చూడబడింది. బాధను గ్రహించగ లదు కానీ 'స్పందించని శక్తి'గానే దేశాన్ని అంతర్జాతీయ సమాజం భావించింది. తర్వాత ఆసిద్ధాంతం ముగిసింది. దాని స్థానంలో 2016లో సర్జికల్ స్ట్రైక్స్, 2019 లో బాలకోట్ వైమానిక దాడులు, 2025 లో ఆపరేషన్ సిందూర్‌లు పై భావనను తుడిచేశాయి. పహల్గామ్ మారణకాండ తర్వాత పాకిస్థాన్ సరిహద్దు అంతటాలో తైన ఉగ్రవాద మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్న మిషన్ తన సత్తా ను చాటింది. భారతదేశం ఇప్పుడు స్పష్టమైన ఎరు పు గీతలతో పని చేస్తుంది. దాని ఉగ్రవాద వ్యతిరేక సిద్ధాంతం ముందస్తు శిక్షాత్మకమైంది. దాని సైనిక ఆధునీకరణ వేగంగా ఉంది. –ఆత్మ నిర్భర్ భారత్ కింద భారతదేశం తన రక్షణ– పారిశ్రామిక స్థావరాన్ని కూడా పునర్నిర్మిస్తోంది. ఆయుధ దిగుమతిదారు నుంచి రక్షణ ఎగుమతిదారు వర కు – ఈ పరివర్తన అలంకారికం కాదు, గణాంకపరంగా ముఖ్యమైందిగా చెప్పాలిమోదీ పదవీ బాధ్యతలు స్వీకరించినప్పు డు, ప్రపంచం భారతదేశాన్ని సందే హం గా చూసింది. ముఖ్యంగా పాశ్చాత్య ప్రభుత్వాలు, మీడియా ఆయనను ఒక విభజన వాదిగా, ఉదారవాదియేగాక అతి–జాతీయ వాదిగానూ చిత్రీకరించాయి.

# మూలపాడు వద్ద అమరావతి గేట్ వే

విజయవాడ, జూన్ 24, (న్యూస్ పల్స్)

ఇప్పటి వరకు ఎన్నో గేట్ వేలు చూసి ఉంటారు. కానీ ఇక్కడ నిర్మిస్తున్న గేట్ వే గురించి తెలుసుకుంటే, ఔరా అనేస్తారు. అందుకు వేదికగా మారింది ఏపీ రాజధాని అమరావతి. ఇప్పటికే ఎన్నో రికార్డులను దక్కించుకున్న అమరావతి అమ్ముల పొదిలో మరో రికార్డు చేరువ కానుంది. ఇంతకు ఆ రికార్డు ఏమిటి? అసలు గేట్ వే వింతలు విశేషాలు ఏమిటో తెలుసుకుందాం. అమరావతి ఇది కేవలం ఒక పేరు కాదు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధాని. కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న మౌన చలనాలకి ఇప్పుడు కొత్త ఊపొస్తుందనిపిస్తోంది. మళ్లీ ఓ దిశగా అమరావతి వైపు అధికారులు, ఇంజినీర్లు కదులుతున్నట్టుంది. అయితే ఈసారి దృష్టి కేంద్రంలో ఉన్నది ఒక ప్రత్యేక ప్రాంతం. అక్కడే రాజధానికి ప్రధాన ద్వారం ఏర్పడబోతోందన్న వార్తలు అధికార వర్గాల్లో హల్‌చల్ సృష్టిస్తున్నాయి. ఈ బ్రిడ్జి ఎక్కడా.. చూసి ఉండరేమో! ఇప్పటికే విజయవాడ ? హైదరాబాద్ జాతీయ రహదారి వెంబడి మూలపాడు వద్ద ఒక ప్రతిష్ఠాత్మకమైన బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఈ బ్రిడ్జి కేవలం ఓ ట్రాన్స్‌పోర్ట్ కనెక్టివిటీ గానే కాకుండా, అమరావతి నగరానికి ఒక గుర్తింపు చిహ్నంగా మారే అవకాశం ఉన్నదని అధికారులు భావిస్తున్నారు. అందుకే, మూలపాడు ప్రాంతాన్ని అమరావతికి ప్రధాన ప్రవేశ ద్వారంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో భూకణాలను పరీక్షించేందుకు అక్కడ మట్టి నమూనాల పరీక్షలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ భూసామర్థ్య పరీక్షలు విజయవాడ ? హైదరాబాద్ జాతీయ రహదారి పై అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఇది కేవలం ఒక సాధారణ పరీక్ష ప్రక్రియ కాదు.. ఇది రాజధాని యొక్క భవిష్యత్ ప్రవేశద్వారానికి వేసే మొదటి అడుగు అని చెప్పవచ్చు. మూలపాడు ప్రాంతం రాజధానికి దగ్గరగా ఉండడమే కాకుండా, రవాణా దృష్టికోణంలోనూ అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంది. అందువల్లే అధికార యంత్రాంగం ఈ ప్రాంతాన్ని పరిశీలిస్తూ, అక్కడే ఐకానిక్ బ్రిడ్జితో కూడిన గేట్‌వే అభివృద్ధికి పునాదులు వేస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కు ప్రభుత్వ స్థాయిలో ఆమోదం లభిస్తే, మూలపాడు ప్రాంతం అమరావతి నగరానికి ప్రధాన ఎంట్రీ పాయింట్‌గా మారనుంది. దీంతో ఆ ప్రాంత అభివృద్ధి వేగంగా పెరిగే అవకాశముంది. ఒకవేళ మూలపాడు ద్వారా రాజధాని అభివృద్ధికి తొలి అడుగు పడితే, అక్కడి స్థానికులకు, వ్యాపారికులకు, రవాణా రంగానికి ఎంతో లాభం చేకూరుతుంది. అంతేగాకుండా, విమానాశ్రయాల నుంచి వచ్చే ప్రయాణికులు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ప్రముఖులకూ ఇదే ప్రధాన మార్గంగా నిలవనుంది! ఇకపోతే, మూలపాడు బ్రిడ్జి ప్రాజెక్టు ప్రత్యేకత ఏంటంటే, ఇది కేవలం వాహనాల రాకపోకలకే కాదు, నగర ముఖచిత్రాన్ని ప్రతిబింబించేలా ఒక ఐకానిక్ ఆర్కిటెక్చర్‌గానూ నిర్మించనున్నారు. శిల్పకళ, ఆధునిక నిర్మాణ శైలి కలబోతగా ఇది ఉండనుంది. ఒక నగరాన్ని గుర్తించే ప్రధాన ద్వారం ఎలానీ ఉండాలో దానికి ఇది ఒక ప్రేరణగా నిలవబోతోంది. విదేశీ మోడళ్లను పరిశీలించి, ఉత్తమ డిజైన్‌ను ఎంచుకునేందుకు అధికారులు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇదొక అద్భుతం.. ఇక మొట్టమొదటగా మూలపాడును ఎంపిక చేయడానికి మరో కారణం.. ఇది విజయవాడకు అత్యంత సమీపంగా ఉంది. విజయవాడ మెట్రో రైలు, రింగ్ రోడ్ల ప్రాజెక్టులతో కలిపి అమరావతికి తీసుకెళ్లే ప్రధాన రహదారిగా దీన్ని అభివృద్ధి చేయవచ్చు. దీంతో పర్యాటక రంగం, వాణిజ్య కార్యకలాపాలు మరియు ఆస్తి విలువలు అన్నీ పెరిగే అవకాశముంది. మూలపాడు పేరే వచ్చే రోజుల్లో హాట్ లొకేషన్‌గా మారిపోవచ్చని అంటున్నారు రియల్ ఎస్టేట్ వర్గాలు కూడా. ఇప్పటికే రాజధాని నిర్మాణం విషయంలో ప్రభుత్వం సరికొత్త చర్యలు చేపడుతుండగా, వాస్తవిక దిశగా ముందడుగులు పడుతున్నాయి. అలా ముందుగా ప్రారంభించబోయే ప్రధాన అడుగు.. గేట్‌వే టు అమరావతి అనేది మూలపాడులో ఉండబోతుందన్న సంకేతాలు ఇప్పుడు అధికార వర్గాల్లో స్పష్టంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న మట్టినమూనాల పరీక్షలు ఆ ప్రాంత భవిష్యత్తుకు పునాది వేస్తున్నట్లుగా భావించవచ్చు. మొత్తంగా చూస్తే, మూలపాడు ప్రాంతం ఒక సాధారణ గ్రామం నుండి రాజధానికి ముఖద్వారంగా అభివృద్ధి చెందబోతుంది. అక్కడ ప్రారంభించబోయే బ్రిడ్జి కేవలం కాంక్రీటు నిర్మాణం కాదు.. అది అక్షరాలా అమరావతికి తలుపుగా నిలవనుంది. ఇది రాజధాని నగరంలో అధికారిక అభివృద్ధి ప్రారంభమవుతోందని సంకేతమిచ్చే తొలి నిర్మాణం కావడం విశేషం. ఇక అమరావతికి మార్గం ఖరారవుతోంది, కదలిక మొదలైంది

## మియాపూర్ లో చిరక్ స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

హైదరాబాద్

మియాపూర్ లో చిరక్ స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

చెందాడు. కొండాపూర్ నుండి మియాపూర్ కు హోండా యూనికాన్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న పవన్ కుమార్(43)ను హఫీజ్పేట్ ఫ్లైఓవర్ వద్ద వెనుక నుండి వేగంగా వచ్చి స్కూల్ బస్సు ఢీకొంది. ప్రమాదం జరిగిన వెంటనే బస్సుతో సహా డ్రైవర్ అక్కడి నుండి పారిపోయాడు. ఈ ప్రమాదంలో కింద పడ్డ పవన్ కుమార్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. దాంతో పవన్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు మియాపూర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలికి చేరుకున్న మియాపూర్ పోలీసులు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు.

# వైసీపీకి కలిసి రాని కాలం

గుంటూరు, జూన్ 24,

వైసీపీలో నేతలు ఎందుకు భయపడుతున్నారు? పల్నాడు టూర్ వ్యవహారం అధినేతతోపాటు కేడర్‌కు చిక్కులు తెచ్చిపెట్టిందా? ఈ వ్యవహారంపై మాట్లాడేందుకు కీలక నేతలు ముఖం చాటేస్తున్నారా? పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలని కేడర్ ఆలోచన చేస్తోందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. అధినేత అనేవారు జాగ్రత్తగా అడుగులు వేయాలి. ఆవేశంతో నిర్ణయాలు తీసుకుంటే నేతలేకాదు.. చివరకు కేడర్ సైతం దూరం అవుతుంది. వైసీపీకి ఇప్పుడు అలాంటి పరిస్థితి ఎదురైంది. పల్నాడు టూర్ వ్యవహారంలో కీలక నేతలపై గుంటూరు జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ టూర్‌లో జగన్ ప్రయాణిస్తున్న వాహనం కిందపడి ఓ వ్యక్తి చనిపోవడంతో కలకలం రేపింది. దీనికి సంబంధించి సాక్షాలు బయటపెట్టి కేసు నమోదు చేశారు పోలీసులు. ఏ1 రమణారెడ్డి కాగా, ఏ2గా జగన్ పేరు ప్రస్తావించారు. హత్య కిందకు రాని కల్పబుల్ హోమిసైడ్ సెక్షన్ కింద కేసు రిజిస్టర్ అయ్యింది. అంటే ఒక వ్యక్తికి చావుకు కారణమైనప్పుడు ఆ తరహా సెక్షన్ ఉపయోగిస్తారు. ప్రస్తుతం పల్నాడు పోలీసులు అదే చేశారు. ఈ కేసు నమోదు చేయడానికి ముందు ఆ సెక్షన్‌పై కూలంకుషంగా చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకున్నారు. నిర్లక్ష్యంతో చావుకు కారణమని భావించి బీఎన్ఎస్ 106(1)) సెక్షన్ కింద కేసు నమోదు చేశారు పోలీసులు. దర్యాప్తులో దొరికిన ఫుటేజీలు ఆధారంగా కల్పబుల్ హోమిసైడేనని నిర్ధారణకు వచ్చారు అధికారులు. చివరకు ఈ సెక్షన్ జత చేశారు. జగన్ సహా మిగతా నిందితులపై ఈ సెక్షన్ పెట్టారు పోలీసుల. నేరం నిరూపణ అయితే ఈ సెక్షన్ కింద జీవిత ఖైదు విధించే అవకాశముందని కొందరు అడ్వకేట్లు చెబుతున్నమాట. నేర తీవ్రతను బట్టి జైలు శిక్ష, జరిమానా రెండూ విధించేందుకు అవకాశముందని అంటున్నారు. ఈ సెక్షన్ పూర్తిగా నాన్ బెయిల్‌బుల్ సెక్షన్ అని అంటున్నారు. నేరానికి ప్రేరేపించారనే అభియోగంపై బీఎన్ఎస్ 49 సెక్షన్‌ను ఈ కేసులో చేర్చినట్టు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఫుటేజ్ ఉండడంతో అధినేత జగన్‌కు కష్టాలు తప్పవని అంటున్నారు నేతలు, కేడర్. కేసు వేగంగా దర్యాప్తు న్యాయస్థానం ముందుకు వస్తే జగన్‌కు ఇబ్బందులు తప్పవని అంటున్నారు. మరోవైపు సాక్షి టీవీ డిబేట్‌లో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలపై నిరసన తెలిపారు అమరావతి మహిళలు. ఆయనకు మద్దతుగా మాట్లాడిన వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై కేసు నమోదైంది. 'సాక్షి ఛానల్‌పై కడుపు మంటతో నిరసన వ్యక్తం చేస్తున్నారని చెబుతూనే మీడియా సమావేశంలో వెల్లడించారు. అంతేకాదు అమరావతి మహిళలను పిశాచులు, రాక్షసులు, రెండు కలిసిన సంకరజాతికి చెందినవారుగా వర్ణించారు. ఆ తెగకు చెందినవారిగా కనిపిస్తున్నారని, అలాంటి వారు మాత్రమే చేస్తారని' వ్యాఖ్యానించారు. తమ ఆత్మాభిమానం దెబ్బతినేలా సజ్జల వ్యాఖ్యలు చేశారని భావించింది మాదిగ కార్పొరేషన్. ఆ సంస్థ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. మహిళలను హేళన చేయడంతోపాటు వారి పుట్టుకను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. సజ్జల రామకృష్ణారెడ్డితోపాటు సాక్షి మీడియాపై చర్యలు తీసుకోవాలని ఆమె తన ఫిర్యాదులో ప్రస్తావించారు. ఒకేరోజు అధినేత, కీలక నేతపై కేసులు నమోదు చేయడాన్ని జీర్ణించుకోలేకపోతోంది కేడర్.

## ఇజ్రాయెల్-ఇరాన్) దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమలు

## దేశీయ మార్కెట్లకు పెరిగిన జోష్

న్యూ డిల్లీ జూన్ 24;ఇజ్రాయెల్–ఇరాన్) దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి రావడంతో దేశీయ మార్కెట్లకు జోష్ పెరిగింది. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో సూచీలు (ాబినీఇ‌ఎ ఓజీతీఎవబి) భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ (ావనిబవలీ) ఏకంగా 900 పాయింట్లకుపైగా ఎగబాకింది. నిఫ్టీ (ఔతిటబిఎ) 25,200 మార్క్ దాటి ట్రేడ్ అవుతోంది. సెన్సెక్స్ 930 పాయింట్లకు పైగా లాభంతో, నిఫ్టీ 275 పాయింట్లకుపైగా లాభంతో ట్రేడవుతున్నాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ కూడా 68 పైసలు పెరిగి 86.10గా ట్రేడవుతోంది. దాదాపు అన్ని రంగాల సూచీలు రాణిస్తున్నాయి. ఆటో, బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ, లోహ, ఐటీ రంగ సూచీలు ఒక శాతానికి పైగా పెరిగాయి. రియల్టీ, హెల్త్‌కేర్ రంగ సూచీలు కూడా లాభాల్లో ఉన్నాయి. ట్రంప్ కాల్పుల విరమణ ప్రకటనతో ముడి చమురు ధరలు కూడా దిగొచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ధర 3.76 శాతం తగ్గి 68.79 డాలర్లుగా ఉంది. ఇక ఆసియా–పసిఫిక్ మార్కెట్లు కూడా నేడు రాణిస్తున్నాయి. జపాన్ నిక్కీ 1.59 శాతం, దక్షిణ కొరియా కోస్పి 2.09 శాతం, ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ సూచీ 0.69 శాతం, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీ 1.38 శాతం మేర పెరిగాయి.

# ఏపీలో మరో నేషనల్ హైవేకు మహర్ధశ

విజయవాడ, జూన్ 24,

ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా 216హెచ్ జాతీయ రహదారికి మోక్షం కలిగింది. పెడన–లక్ష్మీపురం మధ్య 120.85 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారిని రూ.4245 కోట్లతో విస్తరించనున్నారు. ఈ హైవే గుడివాడ, హనుమాన్‌జంక్షన్, నూజివీడు మీదుగా లక్ష్మీపురం వరకు వెళుతుంది. ఈ హైవే వల్ల పరిశ్రమలు అభివృద్ధి చెందడంతో పాటు వాహనాల రద్దీ కూడా తగ్గుతుందని భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ హైవేలకు సంబంధించి కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఈ క్రమంలో మరో హైవేకు మోక్షం కలిగింది. 216హెచ్ జాతీయ రహదారిలో పెడన–లక్ష్మీపురం మధ్య విస్తరించనున్నారు. ఈ 216హెచ్ రహదారి 120.85 కి.మీ మేర నాలుగు వరుసలుగా రూ.4245 కోట్లు కేటాయించారు. ఈ హైవే విషయానికి వస్తే.. పెడన నుంచి మొదలై.. 'గుడివాడ, హనుమాన్‌జంక్షన్, నూజివీడు, విసన్నపేట మీదుగా లక్ష్మీపురం' వరకు వెళ్తుంది. ఈ రహదారి విస్తరణ వల్ల పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని.. అలాగే వాహనాల రద్దీ తగ్గుతుందని భావిస్తున్నారు. ఈ నేషనల్ హైవే విస్తరణలో భాగంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో 9 చోట్ల బైపాస్‌ను నిర్మించాలని ప్లాన్ చేశారు. గుడివాడలో 15.3 కిలోమీటర్ల మేర.. హనుమాన్‌జంక్షన్‌లో 12.5 కిలోమీటర్ల మేర.. గుడ్లవల్లేరులో 6.7 కిలోమీటర్ల మేర బైపాస్‌లు రానున్నాయి. అన్నవరంలో 2.9 కి.మీ మేర, పుట్టగుంటలో 2.4 కి.మీ చిన్న బైపాస్‌లు వస్తాయి. మొత్తం 54.6 కి.మీ మేర బైపాస్‌లు.. హనుమాన్ జంక్షన్‌లో రైల్వే లైన్ క్రాసింగ్ దగ్గర ఆర్వోబీ ప్లాన్ చేశారు. మరికొన్ని బ్రిడ్జిలు, కల్వర్టులు కూడా రానున్నాయి. ఈ మేరకు ఈ హైవేకు సంబంధించి అధికారులు డీపీఆర్ సిద్ధం చేశారు. ఈ హైవేకు అన్ని అనుమతులు అయ్యాక పనులు మొదలవుతాయంటున్నారు అధికారులు. ఈ హైవే విస్తరణ కోసం 700 ఎకరాల భూమిని సేకరించాలని.. దీనికి రూ.500 కోట్లు ఖర్చు అవుతుందని భావిస్తున్నారు. రెవెన్యూ అధికారులు భూమి ధరలను లెక్కించి.. ఆ తర్వాత దాని ప్రకారం పరిహారం అందజేస్తారు. ఈ నేషనల్ హైవేతో తెలంగాణకు, మచిలీపట్నం పోర్టుకు అనుసంధానం కూడా ఏర్పడుతుందని చెబుతున్నారు. ఖమ్మం నుంచి గ్రానైట్‌ను మచిలీపట్నం పోర్టుకు తరలించడం ఈజీగా ఉంటుందంటున్నారు. నూజివీడు మామిడి పండ్లను రవాణా అనుకూలంగా ఉంటుంది. ఈ హైవే అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంగా వెళుతుంది.. దీంతో రాజధానికి కూడా జనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా పోతుందంటున్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఉంటుంది. మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్‌కు కూడా ఉపయోగంగా ఉంటుంది. ఈ 216 హైవే?కు అనుసంధానంగా ఒంగోలు–కత్తిపూడి మధ్య ఆక్వా ఉత్పత్తులు, ఎగుమతులకు వీలుగా ఉంటుంది. డీపీఆర్ పూర్తి చేయడంతో అన్ని అనుమతులు రాగానే పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు.

===============

# వెలుగులోకి నిత్య పెళ్లి కూతురు కతలు

ఏలూరు, జూన్ 24 (

పెళ్లయి విడాకులు తీసుకున్నారా.. లేదా వివాహం కాలేదన్న డిప్రెషన్లో ఉన్నారా.. అయితే మీకు ఫోన్ ద్వారా కానీ, ఎవరైనా పెళ్లిళ్ల బ్రోకర్ల ద్వారా కానీ మీకు చక్కని అమ్మాయి ఉంది.. చాలా మంచిది.. చాలా అందంగా ఉంటుంది.. అంటూ చెబితే మీరు అమ్మాయి ఫోటోచూసి ఉబ్బితబ్బిబ్బయ్యి పోకండి.. ఇలా చాలా మందే ఇలా మోసపోయారు.. ఈ విషయం ఎవరో చెబితే పెద్ద విషయం కాదు కానీ స్వయంగా మోసపోయిన బాధితులే బాబోయ్ ఈ నిత్య పెళ్లి కూతురు వలలో పడి మోసపోయామని ఏకంగా జిల్లా ఎస్పీకే ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కు నరసాపురం, పాలకొల్లు, కొవ్వూరు పట్టణాలకు చెందిన ముగ్గురు బాధితులు జిల్లా ఎస్పీ కృష్ణారావును కలిసి ఫిర్యాదు చేశారు. తమలాగ మరి ఎవరూ మోసపోకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసామన్నారు. నిత్య పెళ్లికూతురు కాజేసిన సొమ్మును తిరిగి తమకు ఇప్పించాలని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం గ్రామానికి చెందిన బేతి వీర దుర్గ నీలిమ, ఆమె తల్లి బేతి వీరలక్ష్మి, రామకృష్ణ, కళ్యాణ్ లు ఆర్థిక స్థిరత్వం కలిగి విడాకులు తీసుకున్న పురుషులను టార్గెట్ గా చేసుకుని మోసం చేస్తున్నారని ఇటీవలే పశ్చిమ గోదావరి జిల్లాలో కేసు నమోదయ్యింది.. అయితే ఈ కేసు విషయంలో న్యాయం కోరుతూ నిత్య పెళ్లికూతురిపై అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణరావుకు బాధితులు సోమవారం ఫిర్యాదు చేశారుతమ లాంటి వారిని మోసం చేసి 12 పెళ్లిళ్లు చేసుకుందని, ఆ తరువాత తమ వద్ద మొత్తం డబ్బు,బంగారం లాగేసి ఆపై సెక్షన్ 498 కేసులు పెట్టి వేధిస్తోందని వారంతా జిల్లా ఎస్పీ వద్ద వాపోయారు.. ఈ నిత్య పెళ్లికూతురు వలలో పడి మోసపోయిన తమకు న్యాయం చేయాలని వారు ఎస్పీకు విజ్ఞప్తి చేశారు..వైవాహిక జీవితంలో మనస్పర్థలు వచ్చో లేక మరే కారణం చేతనైనా విడిపోతే వారిలో చాలా మంది డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి మానసికంగా ఇబ్బందులు పడుతుంటారు.. సరిగ్గా ఈ నిత్య పెళ్లికూతురుకు వీళ్లే టార్గెట్‌గా మారుతున్నారని బాధితులు వాపోయారు. విడాకులు తీసుకుని డిప్రెషన్ లో ఉన్న పురుషులకు మాయ మాటలు చెప్పి వివాహం వరకు తీసుకువెళతారని, ఈ లోపు వారి నుండి అందినకాడికి డబ్బును దోచుకుని, బాధితులు తిరగబడితే తప్పుడు కేసులు పెట్టి వేధించేవారన్నారు. ఈ విధంగా రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన 12 మంది పురుషులను మోసం చేసి లక్షల్లో డబ్బులు వసూలు చేసుకుని పరారయ్యారని బాధితులు గొల్లు మన్నారు.. ఇటీవల నిత్య పెళ్ళి కూతురు బేతి వీర దుర్గా నీలిమపై కేసులు నమోదు కావడంతో బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. సోమవారం నరసాపురం, పాలకొల్లు, కొవ్వూరు పట్టణాలకు చెందిన ముగ్గురు బాధితులు జిల్లా ఎస్పీ కృష్ణారావును కలిసి ఫిర్యాదు చేశారు. తమలాగ మరి ఎవరూ మోసపోకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసామన్నారు. నిత్య పెళ్లికూతురు కాజేసిన సొమ్మును తిరిగి తమకు ఇప్పించాలని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. బయటకు వచ్చని వారు చాలా తక్కువేనని, పరువు కోసం చాలా మంది బయటకు రాకపోవడంతో నిత్యపెళ్లికూతురు, ఆమె కుటుంబం ఇదే పనిగా పెట్టుకుని ఎంతో మంది జీవితాలతో ఆడుకుంటున్నారని వారు వాపోయారు.

## రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా విధ్వంసం సృష్టించిన జగన్

విజయవాడ జూన్ 24,

బీజేపి రాష్ట్ర మీడియా ఇంచార్జ్ పాతూరి నాగభూషణం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి లేకుండా విద్వంసం సృష్టించారు. గత సంవత్సరం నుంచి కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకి అనేక సంక్షేమ పథకాలతో పాటు పెట్టుబడులు తీసుకొచ్చి అభివృద్ధి వైపు తీసుకెళ్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర రాజదాని కోసం ప్రధాని మోదీ వచ్చి పునః ప్రారంభించారు అలాగే నిధులు కేటాయించారు.

కార్ కింద పడి పోయిన వ్యక్తి పొరబాటున జరిగిన సంఘటన అని జగన్ ఒప్పుకోవాల్సింది పోయి మళ్ళీ కేసు లు పెడుతున్నారని ఆరోపణలు చేస్తున్నాడు. బనకచర్ల ప్రాజెక్ట్ కోసం కేంద్రం నిధులు కేటాయించింది. బనకచర్ల ప్రాజెక్ట్ పై జగన్ స్పందన ఏంటి. తెలంగాణ లో ఃఖీూ, కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తున్నారు. ఇక్కడున్న జగన్ మాత్రం వీటిపై ఖండించకుండా మౌనం వహిస్తున్నారు. పోలవరం నుంచి వచ్చే నీళ్లు బోల్లాపల్లి మీదుగా నల్లమల్ల వైపు నీళ్లు తీసుకెళ్లి అక్కడ ప్రాంత ప్రజలకి ఉపయోగ పడేది ప్రాజెక్ట్. సముద్రంలో కలిసే నీళ్లని వృధా చేయకుండా ఈ బనకచర్ల ప్రాజెక్ట్ తో ఎంతో మందికి ఉపయోగపడనుంది. ప్రకాశం నెల్లూరు ఇలా అనేక ప్రాంత ప్రజలకి త్రాగునిటీ సమస్య లేకుండా ఎంతగానో ఉపయోగపడుతుంది. వ్యాలి పరిసర ప్రాంతంలో నీళ్ళని నిల్వ ఉంచటం వల్ల గ్రౌండ్ వాటర్ పెరిగి నీటి సమస్య లేకుండా ఉంటుందని అన్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కోసం పని చేస్తుంటే మరొక పక్క జగన్ సహించలేక నెగటివ్ ప్రచారాలు చేస్తున్నావు. గత ప్రభుత్వంలో మధ్యంలో ఇసుక లో అవినీతి చేసినట్టు కూటమి ప్రభుత్వంలో ఉండవు. బాధ్యతయుతంగా ఉన్నటువంటి వ్యక్తి పుష్ప లాంటి డైలాగ్స్ వేసి శాంతి భద్రతలకి విఘాతాం కలిపిస్తున్నావు. జగన్ అవినీతి సొమ్ము తో డబ్బు సంపాదించినవాడికి రాష్ట్ర ప్రజా సమస్యలు తెలియవు. కేంద్రంలో తల్లి కాంగ్రెస్ రాష్ట్రంలో పిల్ల కాంగ్రెస్ చేసే అరాచకాలతో అత్యవసర పరిస్థితులు ఏర్పడేలా చేశారని అన్నారు. 2024 లో శని పోయిందనుకున్నప్పుడికి ఇంకా అడ్డు పడుతూనే ఉన్నాడని అన్నారు.

## ఏసీబీ వలలో పంచాయతీ కార్యదర్శి

నిర్మల్

ఓ వ్యక్తి దగ్గర 12 వేల రూపాయలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఓ పంచాయతీ కార్యదర్శి పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళితే నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలంలోని గొడిసెర్యాల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంటి వద్ద షెడ్డు తో పాటు వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకోగా పంచాయతీ కార్యదర్శి శివకృష్ణ అతని వద్ద రూ.15 వేల లంచం డిమాండ్ చేయగా, ఆ వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు 12000 రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం శివకృష్ణను రిమాండ్ కు తరలించడం జరుగుతుందని ఏసీబీ డిఎస్పీ మధు తెలిపారు.

## యాదాద్రి నరసింహుడిని దర్శించుకున్న బీసీ కమిషన్ ఛైర్మన్

యాదాద్రి

యాదాద్రి–భువనగిరి జిల్లా పరిధిలోని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారిని తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ కుటుంబ సమేతంగా స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. మొదటిసారి ఛైర్మన్ అయిన తర్వాత స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్నానని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు 43 శాతం పెంచటానికి కృషి జరుగుతుందని.. పూర్తిగా సఫలం కావాలని స్వామివారిని కోరుకున్నారని తెలిపారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రజల అదృష్టం మేరకు బీసీలకు అత్యధిక స్థానాలు రావాలని స్వామివారి ఆశీర్వాదం ఉండాలని కోరారు. తెలంగాణ ప్రజలందరికీ లక్ష్మీనరసింహస్వామి ఇలవేల్పు కుటుంబంలో ఏ మంచి జరగాలన్న స్వామి వారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.

## 369 కేజీల గంజాయిని పట్టుకున్న నక్కపల్లి పోలీసులు

పాయకరావుపేట

రెండు కార్లలో తరలిస్తున్న 369 కేజీల గంజాయిని అనకాపల్లి జిల్లా నక్కపల్లి పోలీసులు పట్టుకున్నారు.

డిఎస్పీ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం వేంపాడు టోల్ ప్లాజా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి గంజాయి తరలిస్తున్న ఫోక్స్ వేగన్,ఎతియో కార్లలో స్మగ్లర్లు యుటర్న్ తీసుకుని పారిపోతుండగా వారిని పోలీసులు వెంబడించారు.

ఈ క్రమంలో వెదుళ్ళపాలెం జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనంపై వెళుతున్న వ్యక్తిని ఢీ కొట్టి సమీప జీడి తోటలో ఒక కారుని వదిలి పరార్ అయ్యాడు.

మరో కారుని పోలీసులు పట్టుకుని నిందితుడిని అదుపులోకి తీసుకొని రెండు కార్లను తనిఖీ చేయగా 369 కేజీల గంజాయి గుర్తించినట్లు డిఎస్పి శ్రీనివాస్ తెలిపారు. కార్లను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. అలాగే పరారైన స్మగ్లర్లను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను పంపించామని గంజాయిని ఎక్కడ నుండి ఎక్కడకి తరలిస్తున్నదీ విచారణ చేస్తామని డిఎస్పీ తెలిపారు.

======================లీలీలీ

# రెంటపాళ్ల పాటు ఘటనలో తప్పెవరిది...

గుంటూరు, జూన్ 24,

తప్పా.. తప్పున్నర..! మనం మామూలుగా తప్పు చేసినప్పుడు వాళ్లని మందలించడానికి ఉపయోగించే ఓ మాట..! ఇప్పుడు దాని గురించి మనం మాట్లాడుకోవాల్సిన సందర్భం వచ్చింది. ఐదు రోజుల కిందట జగన్ మోహనరెడ్డి పర్యటన సందర్భంగా జరిగిన ఓ దుర్ఘటనకు దీనికి సంబంధం ఉంది. వైఎస్సార్సీపీ అధినేత జగన్ మోహనరెడ్డి వాహనం కింద పడి ఓ వ్యక్తి చనిపోయిన వీడియో ఒకటి తిరుగుతోంది. ఆ పార్టీని టార్గెట్ చేస్తూ.. వచ్చే వీడియో నిజమా.. అబద్దమా??అన్న అనుమానాలు జనాలకు వచ్చాయి. అంతకంటే ముందు పోలీసులు మరో వాహనం కింద పడి ఓ వ్యక్తి చనిపోయినట్లు చెప్పారు. ఇప్పుడు.. నేరుగా జగన్ వాహనం కిందనే పడ్డట్లు కేసు నమోదు చేశారు.ఈ వీడియో నిజం అయితే పోలీసులు ముందుగా వేరేలా ఎందుకు చెప్పారు?? ఇది ఫ్యాబ్రికేటేడా అన్న అనుమానాలు జఅఖ వ్యక్తం చేస్తోంది. పోలీసులు ముందుగా తప్పు చేశారు అంటోంది.. ఒక వేళ పోలీసులు నిర్ధారించుకోకపోవడం తప్పైనా? తెలిసీ ఆ విషయాన్ని జూఖీఅఖ దాచిపెట్టడం తప్పున్నర అనే వాదన ఉంది. ఈ విషయంలో వైసీపీ చేసింది ఇంకా పెద్ద తప్పు అని ప్రభుత్వం టీడీపీ వర్గాలు అంటున్నాయి. ఈ డిబేట్ కు దారితీసిన పరిస్థితులేంటో ఓ సారి డీకోడ్ చేద్దాం..ఈనెల 18వ తేదీన వైఎస్ జగన్ మోహనరెడ్డి పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో చనిపోయిన తమ కార్యకర్త విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెళ్లారు. భారీగా వాహనాలతో ? జనాలతో వెళ్లేందుకు పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదు. కాన్వాయ్‌లో మూడు వాహనాలకు.. 100 మంది వెళ్లేందుకు అనుమతి ఇచ్చారు. అయితే జగన్ పర్యటనకు భారీ ఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు. ఇందులో ఏటుకూరు బైపాస్‌లో రోడ్డులో జగన్ కాన్వాయ్ వెళుతుండగా.. భారీగా తోపులాట జరిగి వాహనం కింద పడి ఒకరు.. తొక్కిసలాటలో మరో చోట మరో వ్యక్తి చనిపోయారు. కాన్వాయ్‌లో ప్రైవేట్ వాహనం తగిలి వ్యక్తి చనిపోయారని గుంటూరు పోలీసులు అధికారికంగా ప్రకటించారు. ఆ కార్యక్రమంలో రప్పా రప్పా ప్లకార్డులు.. వాటిపై కేసులు , నరుకుతాం.. అనే ప్లకార్డులకు ఆ తర్వాత రోజు "అయితే తప్పేంటి" జగన్ మోహనరెడ్డి సమర్థింపులు ఇవన్నీ పాత విషయాలే.. ఇప్పుడు కొత్త సంగతేంటంటే.. ఆ రోజు కార్యకర్త చనిపోయింది ప్రైవేట్ వెహికిల్ కింద పడి కాదు.. జగన్ కారు కిందనే అని..!

వీడియో–1: . జగన్ పర్యటనలో చనిపోయిన ఇద్దరిలో ఒకరు కాన్వాయ్‌లో వాహనం తగిలి చనిపోయారని పోలీసులు చెప్పారు. కానీ ఇప్పుడు జగన్ మోహనరెడ్డి ప్రయాణిస్తున్న వాహనం కిందనే ఆ వ్యక్తి పడిపోయినట్లుగా ఓ వీడియో బయటకు వచ్చింది. దీని ఆధారంగానే ఈ కేసులో జగన్ వాహనాన్ని నడిపిన డ్రైవర్ ను ం1, జగన్ ను ం2, వాహనం కొన్న ఆయన ూూఅ,జగన్ ఖం, పల్నాడు పర్యటనకు ఇన్ చార్జులుగా ఉన్న పేర్నినాని, విడుదల రజినీపై కేసులు నమోదయ్యాయి.

జగన్ ఓవైపు జనాలకు అభివాదం చేసుకుంటూ.. వెళ్తున్నారు. వాహనం నెమ్మదిగా మూవ్ అవుతోంది. బ్యానెట్‌పై మరో వ్యక్తి ఉన్నారు. జనాలు విపరీతంగా ఉండటంతో వాహనం కింద ఎవరైన పడే విషయం గుర్తించే పరిస్థితి లేదు.

సంఘటన జరిగిన 5 రోజుల తర్వాత ఈ వీడియో ఇప్పుడు ఎందుకు వచ్చింది. జగన్ వాహనం కింద మనిషి పడితే.. కాన్వాయ్‌లో ఇతర వాహనం అని ఎందుకు చెప్పారు.

జగన్ పర్యటనలో రక్షణగా ఉండాల్సిన పోలీసులు ఎందుకు లేరు. వాహనం కింద మనిషి పడితే దానిని ఎ?ందుకు సరిగ్గా రిపోర్టు చేయలేదు.

వాహనం కింద మనిషి పడితే అందులో ప్రయాణించే వ్యక్తులపై కేసు పెడతారా.. డ్రైవర్ పైన పెడతారా..

ఆ వీడియో కేవలం కొన్ని సెకన్లు మాత్రమే ఎందుకుంది.. దానికి ముందూ వెనుకా ఎందుకు లేదు.. ఇది ంఎ జనరేటేడ్ వీడియో ఎందుకు కాదు.. ?

వైఎస్సార్సీపీ సంధిస్తున్న ప్రశ్నలు... ఈ వీడియోలో జగన్ మోహనరెడ్డి వాహనం కింద మనిషి పడటానికి ముందు.. కొంతమంది వ్యక్తులు గట్టిగా అరుస్తూ.. డ్రైవర్‌ను హెచ్చరిస్తున్న విజువల్స్ ఉన్నాయి. అప్పటికే వాహనం సింగయ్య పైకి ఎక్కి ఉండొచ్చు.. దానిని వెనక్కు వెళ్లమని చెబుతున్న విజువల్స్ ఉన్నాయి.

యాక్సిడెంట్ జరిగే సమయంలో వారికి తెలియక పోయినా.. జరిగిన తర్వాత కచ్చితంగా తెలిసే అవకాశం ఉంటుంది,.

అలా ఓ వ్యక్తి వాహనం కింద పడిపోతే.. నిర్లక్ష్యంగా వదిలి ఎలా వెళ్లారు. కాన్వాయ్‌లోని వాహనం ద్వారా ఎందుకు ఆసుపత్రికి తీసుకెళ్ల లేదు.

తమ వాహనం కింద పడి వ్యక్తి చనిపోతే బాధ్యతాయుతమైన వ్యక్తులుగా అది తమ వెహికిల్ అన్న విషయాన్ని పోలీసులకు ఎందుకు చెప్పలేదు

జగన్ ర్యాలీకి అనుమతి లేదు.. అలాంటప్పుడు.. ఆయన వాహనానికి రక్షణగా పోలీసులను ఎందుకు ఏర్పాటు చేస్తారు.. పైగా గుంటూరు దగ్గర నుంచి సత్తెనపల్లి వరకూ 50 కిలోమీటర్లు రోప్ పార్టీ ఏర్పాటు ఎందుకు చేస్తారు.. ? అది ప్రాక్టికల్‌గా సాధ్యం కాదు.. ఆయనకు ఆ ప్రోటోకాల్ కూడా లేదు

ఇదీ టీడీపీ అనుకూలంగా ఉండేవారు.. జగన్ చేసింది తప్పు అని వాదించే వాళ్లు చేస్తున్న వాదనలు.మొత్తం మీద చూస్తే.. ఈ పర్యటనలో ప్రమాదం అన్నది అనుకోకుండానే జరిగింది. బహుశా ఆ విషయాన్ని ఆ సమాయనికి జగన్ గుర్తించేందుకు అవకాశం లేదు. కానీ.. వాహనం కింద నుంచి మనిషిని తీసినప్పుడు... కనీసం డ్రైవర్‌కు .. అతని ద్వారా ఆయనకు తెలిసే అవకాశం ఉంది. అప్పటికప్పుడు కాకపోయినా.. ఆ రోజు సాయంత్రానికైనా తెలిసే అవకాశం ఉంది. ఇది తెలిసి కూడా పోలీసులకు తమ వాహన ప్రమాదంలో వ్యక్తి చనిపోయాడని ఎందుకు చెప్పలేదు అన్నది అసలైన ప్రశ్న.ఈ ప్రమాదం జరిగిన రోజు.. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ కాన్వాయ్‌లోని ఓ ప్రైవేట్ వెహికిల్ తగిలి వ్యక్తి చనిపోయాడని చెప్పారు. ఈ విషయాన్ని సరిగ్గా నిర్థారించుకోవడంలో వారు పూర్తిగా ఫెయిల్. అలాగే పబ్లిక్ గా జరిగిన ఓ ప్రమాదంలో అసలు నిజం ఏంటన్నది 5రోజుల వరకూ చెప్పలేకపోవడం ప్రభుత్వం ఫెయిల్యూర్.. ఇంటెలెజెన్స్ ఈ విషయంపై అదే రోజు నివేదిక ఇచ్చిందో లెదో తెలీదు.. ఇవ్వకపోతే వాళ్లకూడా ఫెయిల్యూర్ అనాలి. విషయాన్ని సరిగ్గా ముందే గుర్తించకపోవడంలో పోలీసుల తప్పు ఉందన్నది నిజమే.. కానీ దానిని తమకు అనుకూలంగా వైఎస్సార్సీపీ వాడుకోలేదా అన్న విమర్శలు వస్తున్నాయి. అందుకే వారిపై కేసులు నమోదయ్యాయి. ఉద్దేశ్య పూర్వకంగా ఓ యాక్సిడెంట్ కేసును దాచిపెట్టారన్న దానిపైనే కేసులు నమోదు చేశారు.అన్ని వీడియోలు పరిశీలించిన తర్వాత ముందుగా నమోదు చేసిన కేసులో సెక్షన్లు మార్చారు. మొదట భారత న్యాయ సంహిత ఃఔ 106 (1) కింద నమోదు చేసిన కేసును ఃఔ 105 గా మార్చారు. ఃఔ 105, 49కింద కేసు నమోదు చేశారు. దీనిని కల్బబుల్ హోమిసైడ్ అబీశ్రీజూజీఎశ్రీవ ఉనీఎతిఇతిటవ అంటే ఓ వ్యక్తి మరణానికి కారణం అవ్వడం.. మర్డర్ చేయాలన్న తలంపుతో కాదు కానీ.. ఓ వ్యక్తి మరణానికి తెలిసి కూడా కారణమవ్వడం కింద పరిగణిస్తారు. సెక్షన్ 49 అనేది ఓ వ్యక్తి నేరపూరిత చర్య చేయడానికి తెలిసీ సహకరించడం కింద పరిగణిస్తారు. నేరంతో నేరుగా సంబంధం లేకున్నా.. నేరం చేయడానికి సహకరించారని.. నేరం చేసిన వ్యక్తికి అర్హమైన శిక్షనే వీళ్లకూ వర్తింపచేయాలని ఈ సెక్షన్ చెబుతుంది.ఇక రాజకీయంగా టీడీపీ అయితే తన వాహనం కింద పడి మనిషి చనిపోయిన విషయం బయట వాళ్లకు అర్థం కాలేదు. కానీ ఆ వాహనాన్ని నడిపిన డ్రైవర్‌కు తెలుస్తుంది కదా.. తెలిసీ అదే రీతిలో యాత్ర ఎలా సాగించారు. కనీసం ఆ కుటుంబాలను ఎందుకు పరామర్శించలేదు... ? అని ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే జగన్ వాహనం డ్రైవర్ ఎందుకు తన వాహనాన్ని పోలీసులకు సరెండర్ చేసి లొంగిపోలేదు.. ? పోలీసులు పొరపాటున మరో వాహనం పేరు చెప్పినా సరే.. బాధ్యతాయుతంగా వ్యవహరించి లొంగిపోవాలి కదా.. అని ప్రశ్నిస్తున్నారు. మొదటి రోజు జగన్ కు కూడా ఈ విషయం తెలిసి ఉండకపోవచ్చు.. కానీ ఈ ఐదు రోజుల్లో కచ్చితంగా ప్రమాదం జరిగింది తన వాహనం ద్వారానే అని తెలిస్తుంది. తెలిసీ ఎందుకు దాచారు అన్నది ప్రధానమైన ప్రశ్న. ఇప్పుడు దానికి వైసీపీ సమాధానం ఇవ్వలేకపోతోంది

## రౌడీ షీటర్ దారుణ హత్య

తిరుపతిచిల్లకూరు పోలీస్ స్టేషన్ కి కూత వేటు దూరంలో అచ్చి ప్రవీణ్(27)అనే రౌడీషీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. నిందితుడు బండారు మణి ప్రవీణ్ ను హత్య చేసి చిల్లకూరు పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు. పాత కక్షలే కారణం అని గ్రామస్తులు చెబుతున్నారు. పరారిలో మరో ఇద్దరు నిందితులు వున్నారు. చిల్లకూరు పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని విచారణ చేపట్టారు.

# లడ్డూ కష్టాలకు ఫుల్ స్టాప్...

తిరుమల, జూన్ 24,

తిరుమల శ్రీవారి భక్తులకు టీటీడీ గుడ్ న్యూస్ చెప్పింది. భక్తులకు లడ్డూ కష్టాలు తొలగించేందుకు కియోస్క్ మిషన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. దర్శన టికెట్ లేదా ఆధార్ నెంబర్ ను కియోస్క్ మిషన్ లో ఎంటర్ చేసి అక్కడ కనిపించే క్యూఆర్ కోడ్ పై పేమెంట్ చేస్తే రసీదు వస్తుంది. అది తీసుకెళ్లి కౌంటర్ లో అందిస్తే లడ్డూలు పంపిణీ చేస్తారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుని భక్తుల సేవలు మరింత సులభతరం చేసే విధంగా టీటీడీ వినూత్న ఏర్పాట్లు చేసింది. తిరుమలలో లడ్డూ కౌంటర్ల వద్ద కియోస్క్ మెషిన్లు ఏర్పాటు చేసింది. సాధారణంగా లడ్డూ ప్రసాదం కావాలంటే నేరుగా కౌంటర్ వద్దకు వెళ్లి ఆధార్ కార్డ్ లేదా దర్శన టికెట్లు చూపించి భక్తులు లడ్డూలు తీసుకునే వారు. అయితే, టీటీడీ నూతన విధానం తీసుకొచ్చింది. ప్రయోగాత్మకంగా 5 కియోస్క్ మెషీన్లను లడ్డూ కౌంటర్ల దగ్గర ఏర్పాటు చేసింది.ఈ మెషిన్ లో భక్తులు తమ దర్శన టికెట్ టోకెన్ నెంబర్ లేదా ఆధార్ నెంబర్ ఎంటర్ చేయాలి. ఆ తర్వాత వారికి క్యూఆర్ కోడ్ వస్తుంది. దాన్ని ఫోన్ లో స్కాన్ చేయడం ద్వారా పేమెంట్ చేయాలి. ఆ తర్వాత ఒక స్లిప్ వస్తుంది. దాన్ని కౌంటర్ లో చూపిస్తే లడ్డూలు ఇస్తారు. దర్శన టికెట్ లేని భక్తులు సైతం లడ్డూలను పొందొచ్చు. అలాంటి భక్తులు తమ ఆధార్ నెంబర్ ను కియోస్క్ మెషిన్ లో నమోదు చేసి రెండు లడ్డూలను పొందొచ్చు. ఈ కొత్త సిస్టమ్ ని టీటీడీ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటికే ఈ విధానం అన్నప్రసాదంలో ఉంది. డోనర్లు 99వేల రూపాయల వరకు నేరుగా డొనేషన్ చేసుకునే విధంగా ఇలాంటి కియోస్క్ మిషన్లు పెట్టింది.తాజాగా తిరుమల లడ్డూ కౌంటర్లలో కూడా కియోస్క్ మిషన్లను టీటీడీ ఏర్పాటు చేసింది. భక్తులు మరింత సులభతరంగా లడ్డూలు పొందే అవకాశం ఉందని టీటీడీ అంటోంది. యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రస్తుతం 5 కియోస్క్ మిషన్లు ఏర్పాటు చేశారు. భక్తులు వీటి ద్వారా లడ్డూలు పొందుతున్నారు. కొన్ని రోజుల పాటు దీన్ని పరిశీలన చేసి ఇందులో ఏవైనా లోటుపాట్లు ఉంటే సరి చేసే విధంగా టీటీడీ దృష్టి పెట్టింది. అన్నప్రసాదం కేంద్రంలో డొనేషన్లు సమర్పించడానికి, లడ్డూలు పొందడానికి కియోస్క్ మెషిన్లు ఏర్పాటు చేసిన టీటీడీ త్వరలో గదులు పొందడానికి కూడా కియోస్క్ మెషిన్లు ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం.

## డ్రగ్స్ సరఫరా చేసిన యువకుడు అరెస్టు

రంగారెడ్డి ఈజీ మనీకి అలవాటుపడిన కొంతమంది యువకులు అనేక అడ్డదారులు తొక్కుతున్నారు. నిషేధిత ఎండిఎంయే డ్రగ్స్ సరఫరా చేస్తూ తాజాగా ఓ యువకుడు ఎక్సయిజ్ పోలీసులకు చిక్కాడు. వివరాల్లోకి వెళ్తే....రంగారెడ్డి జిల్లా మైలార్ దేవుపల్లిలో ఓ యువకుడు అనుమానాస్పదంగా తచ్చాడుతుండగా... అనుమానం వచ్చిన ఎక్సయిజ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది అతన్ని తనిఖీ చేయగా 23 గ్రాముల ఎండిఎంయే డ్రగ్స్ ప్యాకెట్లు లభ్యమయ్యాయి. బెంగళూరు లో షరీఫ్ అనే వ్యక్తి ద్వారా కొనుగోలు చేసి ఒక్కో గ్రాము 3 నుంచి 5 వేల రూపాయల చొప్పున నగరంలో విక్రయిస్తున్నట్లు ఎక్సయిజ్ పోలీసులు గుర్తించారు.అతని వద్ద నుంచి ఎండిఎంయే డ్రగ్స్ తో పాటు ఓ పల్సర్ బైక్ , సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు జిల్లా అసిస్టెంట్ ఎక్సయిజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# అమరగానం... ఏమైంది...

విశాఖపట్టణం, జూన్ 24, (న

వైసీపీలో మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు విపక్షాలపై ఒంటికాలు మీద లేచే గుడివాడ అమర్ నాథ్, ఇప్పుడు నోటికి అచితూచి పని చెబుతున్నారట. అసలు మీడియా ముందుకు రావడానికి కూడా ఇష్టపడట్లేదట. వైసీపీ ఘోర పరాజయం తర్వాత పార్టీ తరఫున మీడియా ముందుకు వచ్చి వాయిస్ వినిపించే అతి కొద్దిమంది నేతల్లో గుడివాడ ఒకరిగా ఉంటూ వచ్చారు.ఉమ్మడి విశాఖ జిల్లా రాజకీయాలు, సమస్యలు, రాష్ట్రస్థాయి అంశాలపై కూడా గుడివాడ అమర్ విశాఖ నుంచే గళం వినిపించేవారు. అయితే కొద్ది రోజులుగా ఆయన పూర్తిగా సైలెంట్ అయ్యారు. అసలు పార్టీలో ఉన్నారా.? లేరా అన్నట్లుగా మారిపోయింది ఆయన తీరు. పార్టీతో అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్న గుడివాడ తీరును చూసి ఆయన వెంట తిరిగే కొద్దిమంది నేతలే ఆశ్చర్యపోతున్నారట. సొంత పార్టీ నేతలే ఆయన సినిమా అయిపోయిందని చర్చించుకుంటున్నారట.పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత ఆప్తుడుగా చెప్పుకునే గుడివాడ అమర్నాథ్ ఇప్పుడు పార్టీకి టచ్ మీ నాట్ అన్నట్లుగా ఉండటానికి కారణాలేంటనే దానిపై రాజకీయవర్గాలలో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. దీని వెనుక అత్యంత బలమైన కారణాలే ఉన్నాయట. రెండున్నరేళ్ల పాటు మంత్రి పదవి అనుభవించిన గుడివాడ అమర్‌నాథ్ పార్టీ అధినేత జగన్ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన వర్గీయులే చెబుతున్నారు.తాను కోరుకున్న నియోజకవర్గానికి తనను ఇంచార్జ్‌గా నియమించలేదన్న అసంతృప్తి ఆయనలో బాగా పెరిగిపోయిందంటున్నారు. అందుకే అధినేత జగన్‌పై గుడివాడ అమర్ తీవ్ర అసహనంతో ఉన్నారని విశాఖ వైసీపీలో చర్చ జరుగుతోంది. అందుకే పార్టీ ఆఫీస్ ముఖం కూడా చూడటం లేదట గుడివాడ అమర్. ఇందుకు కారణం ఆయన కోరుకున్న విశాఖ నగర నియోజకవర్గ ఇంచార్జ్ పదవి దక్కకపోవడమేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.గత ఎన్నికల్లో గుడివాడ అమర్నాథ్ గాజువాక నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గాజువాక నుంచి టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాస్ గుడివాడ అమర్‌పై విజయం సాధించారు. దీంతో ఆయన ఏకంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడయ్యారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే గుడివాడ అమర్ విశాఖలో వాలిపోయారు. విశాఖ నగర పరిధిలో ఏదో ఒక నియోజకవర్గాన్ని తనకు అప్పగిస్తారని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.కానీ జగన్ మాత్రం గుడివాడకు విశాఖ నగరం, రూరల్ కూడా కాకుండా చోడవరం నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. దీంతో గుడివాడ తీవ్ర అసంతృప్తికి గురయ్యారట. అక్కడితో ఆగకుండా విశాఖ జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి కూడా గుడివాడను పీకేశారు జగన్. ఇది తనకు పొమ్మనలేక పొగపెట్టినట్లేనని భావిస్తున్నారట అమర్. 2019 ఎన్నికల్లో అనకాపల్లి నుంచి పోటీ చేసి గెలిచి మంత్రిగా ఉన్న ఆయనను ఆ నియోజకవర్గ నుంచి తప్పించి చివరి నిమిషంలో గాజువాక టికెట్ ఇవ్వడమే అవమానంగా ఫీల్ అవుతుంటే..ఎన్నికల తర్వాత గాజువాక ఇంచార్జ్ గానైనా కొనసాగించకుండా, జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు కూడా లేకుండా చేయడంతో..తీవ్ర నిరాశలో ఉన్నారట గుడివాడ.అందుకే పార్టీకీ, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ సైలెంటైపోయారని టాక్ వినిపిస్తోంది. మంత్రిగా ఉన్నప్పుడు సీనియర్లను కూడా లెక్కచేయకపోవడం, తనంతటి వాడే పార్టీలో లేడు అన్నట్లుగా బిహేవ్ చేయడంతోనే..గుడివాడకు గ్రౌండ్ పాలిటిక్స్ తెలుసొచ్చేలా చేయడానికే పార్టీ స్కెచ్ వేసిందని అంటున్నారు. అసంతృప్తిలో ఉన్నప్పటికీ మళ్లీ పాత రోజులు వస్తాయని గంపెడు ఆశలతో ఎదురు చేస్తున్నారట గుడివాడ. ఆయన ఆశలు నెరవేరుతాయో లేదో చూడాలి మరి.

## చెంగల్ పట్టు ఎక్స్ ప్రెస్ లో దోపిడి దొంగల హల్ చల్

అనంతపురంఅనంతపురం జిల్లా తాడిపత్రి మండలం కోమలి వద్ద రైలులో దోపిడీ జరిగింది. ముంబయి నుంచి చెన్నై వెళ్తున్న చెంగల్ పట్టు ఎక్స్ప్రెస్ లో దోపిడీ దొంగలు హల్ చల్ చేసారు. ఎస్1, ఎస్2 బోగీల్లో ప్రయాణికుల నుంచి దోచుకున్నారు. కోమలి వద్ద సిగ్నల్ వైర్లు కత్తిరించడంతో ఎక్స్ ప్రెస్ రైలు నిలిచింది. సిగ్నల్ చూపకపోవడంతో నిలిచిన రైలు బోగీల్లోకి దొంగలు చొరబడిన ప్రయాణికులను భయబ్రాంతులకు గురిచేసిరు. అందినకాడికి దోచుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

అనకాపల్లి

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకెలపాలెం జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.వైజాగ్ నుండి అనకాపల్లి వెళ్తున్న లారీ ఒక కారును బలంగా ఢీ కొట్టింది. కారులో నలుగు రు వ్యక్తులు ఉండగా అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందారు.లారీ బ్రేకులు ఫెయి ల్ కారణంగా ప్రమాదం జరిగినట్లు తెలు స్తోంది. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు.

## కుటుంబపెద్ద పెడుతున్నహింసలు కుటుంబసభ్యుల ఆత్మహత్యాయత్నం

హుస్నాబాద్

తండ్రి పెడుతున్న మానసిక క్షోభతో ఓ కుటుం బం ఆత్మాహుతికి యత్నించింది. ఈ సంఘటన హుస్నాబాద్ మండలం కిషన్ నగర్ లో సోమవారం చోటు చేసుకుంది. జాగిరి సాయి దంపతు లు కిషన్ నగర్ లో హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. అతని తల్లి, సోదరుడు కూడా సాయి దగ్గరే ఉ ంటున్నారు. అయితే తండ్రి రెండో పెళ్లి చేసుకొని హనుమకొండలో నివాసం ఉంటున్నాడు. అప్పటి నుంచి కుటుంబంలో తగాదాలు ఎక్కువయ్యాయి. తమ తండ్రి తమకు తెలియకుండానే ఇంటి స్థలం మరొకరికి విక్ర యించారని, దీంతో తమకు దారి లేకుండా పోయిందని సాయి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తండ్రి మానసిక క్షోభకు గురి చేస్తుండటంతో జీవితంపై విరక్తి చెందారు. హోటల్లో పెట్రోల్ పోసి నలుగురు కుటుంబ సభ్యులు అందులోనే ఉండి నిప్పు పెట్టుకున్నారు. చుట్టు పక్కలవారు మంటలను గమనించి వారిని కాపాడారు. అయి తే ఎవరికి ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు. సమాచారం అందుకున్న అగ్నిమా పక సిబ్బంది మంటలు ఆర్పి ప్రమాదాన్ని నివారించారు.

## కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి.

వనపర్తి

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల నాయకులు ఈరోజు దత్తాయిపల్లె,చందాపూర్, సవాయిగూడెం గ్రామాలలో పర్యటించి నాయకులను,ప్రజలను స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఇచ్చిన హామీలకు తిలోదకాలు ఇచ్చిందని ఆరోపించారు.సన్నాలకు ఇచ్చే బోనస్ బంద్,ఇందిరమ్మ జాతీయ భరోసా బంద్,రాజీవ్ యువవికాసం అమలుకాక ముందే బంద్,ఇలా కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాల బంద్ జరుగుతుందని అన్నారు.

యాదవులు గొర్రెలను తోలుకొచ్చి గాంధీ భవన్ ముట్టడి చేశారంటే ప్రజల వ్యతిరేకత అర్థమౌతుంది.ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీకి బై బై చెప్పి సంక్షేమ పథకాలు అమలు చేసే బి.ఆర్.ఎస్ పార్టీనీ గెలిపించి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కే మాణిక్యం, రైతు సమితి అధ్యక్షులు నరసింహ,డేగ మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు

## సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహించాలి

సిద్దిపేటగ్రామాలలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహించి ఎస్సి, ఎస్టీల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి కొరకు రూపొందించిన

చట్టాలు, సంక్షేమ పథకాలు గురించి సంపూర్ణ అవగాహనను అధికారులు కల్పించాలని

రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారుమంగళవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఎస్సి, ఎస్టీ ల్యాండ్ మరియు అట్రాసిటీస్ కేసులపై తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల మరియు తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులలు, అధికారులు, ఎస్సి, ఎస్టీ సంఘాల సభ్యులతో కలిసి సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు మొదటగా జిల్లాలో నమోదైన కేసులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు అవసరమైన కేసుల వివరాల నివేధికను అందించాలని పోలీస్ అధికారులను కోరారు. జూలై నెలాఖరులోగా పెండింగ్ లో ఎస్సి, ఎస్టీ లకు సంబంధించిన కేసులను పరిష్కరించాలని, ప్రతినెల చివరి వారంలో సివిల్ రైట్స్ డెను మరియు ప్రతి మూడు నెలలకు ఒకసారి డివిఎంసి సమావేశాన్ని నిర్వహించి ఎస్సి, ఎస్టీ ల సమస్యలను పరిష్కరించడంతో పాటు, విదేశీవద్య, రాజీవ్ యువశక్తి వంటి పథకాలను గురించి తెలియజేయడంతో పాటు చట్టాలు మరియు సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ ఎస్సి, ఎస్టీలను చైతన్య పరచాలన్నారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను గ్రామంలోని చావడి, గ్రామపంచాయితి లేదా ప్రధాన కేంద్రంలో అన్ని కులాలను బాగస్వాములను చేసి శాఖపరమైన అధికారులు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జిల్లాలో కొత్త డివిఎంసి కొత్త సభ్యుల ఎన్నికను గురించి జిల్లా ఇంచార్జి మంత్రి వర్యుల గడ్డం వివేక్ గారి దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనె సభ్యుల ఎన్నికకు సంబంధించి జిల్లా కలెక్టర్ ద్వారా ఆదేశాలు జారీ చేయించడం జరుగుతుందని హామిఇచ్చారు. నెలలో ఒకసారి నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమానికి క్రిందిస్థాయి సిబ్బంది కాకుండా నేరుగా తహసీల్దార్, ఎస్ఐ లు మరియు సంబంధిత శాఖల అధికారులు తప్పక హజరుకావాలని, ఈ దిశగా అధికారులకు కలెక్టర్, సిపీ లు తగు ఆదేశాలను జారీ చేయాలని ఆదేశించారు.

# జగన్ ఎమెర్జెన్సీ మీటింగ్...

కడప, జూన్ 24,

ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తోంది కూటమి. కేసులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు ఆ పార్టీ నేతలు. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డి సైతం కూటమిని టార్గెట్ చేస్తున్నారు. తాజాగా జగన్మోహన్ రెడ్డి పల్నాడు పర్యటనలో సింగయ్య అనే వైసిపి కార్యకర్త మృతి రాజకీయ రంగు పులుముకుంది. జగన్ ప్రయాణిస్తున్న వాహనం ఢీ కొట్టి సింగయ్య మృతి చెందాడని పోలీసులు నిర్ధారించారు. అందుకు సంబంధించి వీడియో ఒకటి బయటకు రావడంతో జగన్మోహన్ రెడ్డి పై కేసు నమోదు అయింది. ఆయనపై మోపిన సెక్షన్లు కూడా ఆందోళనకరంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ ముఖ్య నేతలతో జగన్మోహన్ రెడ్డి సమావేశం అయ్యారు. చాలా విషయాలపై చర్చించారు. ప్రస్తుతానికి అందుబాటులో ఉన్న నేతలతో చర్చలు జరిపారు. ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్య నేతలతో సమావేశం జరపాలని నిర్ణయించారు.పల్నాడు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత విగ్రహ ఆవిష్కరణకు జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు. అయితే గతంలో జగన్మోహన్ రెడ్డి జిల్లాల పర్యటనల సందర్భంగా ఎదురైన పరిణామాల దృష్ట్యా కొన్ని ఆంక్షలు విధించారు ఏపీ పోలీసులు. కేవలం 11 వాహనాలతో కాన్వాయ్ గా వెళ్లాలని.. 100 మందితో విగ్రహ ఆవిష్కరణ జరుపుకోవాలని సూచించారు. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం తాడేపల్లి నుంచి 50 వాహనాలతో కాన్వాయ్ గా వెళ్లారు. స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు భారీగా జన సమీకరణ చేశారు. ఈ తరుణంలోనే సింగయ్య మృతి చెందడం సంచలనంగా మారింది. అందుకు సంబంధించి వీడియోలు సైతం బయటకు వచ్చాయి. అయితే ఆ వీడియోలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో సృష్టించినవని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు అనుమానిస్తున్నారు. పోలీసులు మాత్రం కఠిన సెక్షన్లు నమోదు చేశారు. నాన్ బెయిలబుల్ కింద అరెస్టులు చేసేందుకు సిద్ధపడుతున్నారు. ఇది జీవిత ఖైదుకు సంబంధించిన సెక్షన్లు అని అనుమానాలు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఈ నెల 25న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యులు తాడేపల్లి కార్యాలయానికి హాజరుకావాలని సమాచారం ఇచ్చారు.జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేసుకొని కూటమి ప్రభుత్వం పాలు కదుపుతోందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ కేసులో జగన్మోహన్ రెడ్డి అరెస్టు



తప్పదని ప్రచారం సాగుతోంది. అందుకే జగన్ పునరాలోచనలో పడ్డారు. పార్టీ ముఖ్య నేతల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టనున్నారు. ఉద్దేశపూర్వకంగానే జగన్మోహన్ రెడ్డి చుట్టూ కుట్ర జరుగుతోందన్న అనుమానాలు ఉన్నాయి. జగన్ బయటకు వస్తుండడంతో జనాదరణ పెరిగిందని.. దానిని నియంత్రించేందుకే ఇలా చేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయి. మరోవైపు జూలై 8న వైయస్సార్ జన్మదినం. ఆరోజు ఇడుపాలపాయలో నివాళులు అర్పించేందుకు జగన్ వెళ్ళనున్నారు. అదే రోజు నుంచి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుడతారని తెలుస్తోంది. అందుకే పార్టీ ముఖ్యులతో ముందుగా సమావేశం కానున్నట్లు తెలుస్తోంది.వాస్తవానికి జగన్మోహన్ రెడ్డి జిల్లాల పర్యటనకు ఏనాడో వెళ్లాల్సి ఉంది. సంక్రాంతి కంటే ముందే జిల్లాల పర్యటనకు సంబంధించి కీలక ప్రకటన చేశారు జగన్ మోహన్ రెడ్డి. కానీ జిల్లాల పర్యటనకు వెళ్లలేదు. ఆ విషయంలో కాలయాపన జరుగుతోంది. ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి బయటకు వస్తుంటే జనాల ఆదరణ కనిపిస్తోంది. ఇటువంటి సమయంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడితే మంచి ప్రయోజనం ఉంటుందని ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు జగన్మోహన్ రెడ్డిని నియంత్రించేందుకు అనేక రకాల కేసులను కూటమి తెరపైకి తెస్తోందన్న అనుమానాలు ఉన్నాయి. సరిగ్గా ఇదే సమయంలో ప్రజల మధ్యకు వెళితే వారి ఆదరణ తప్పకుండా లభిస్తుందని ఒక అంచనాకు వచ్చినట్లు సమాచారం. మొత్తానికైతే ఈనెల 25న జరగనున్న కీలక సమావేశంలో జగన్మోహన్ రెడ్డి చాలా అంశాలపై క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది.

# నీరసపడిన అధికార పార్టీ సోషల్ మీడియా

హైదరాబాద్, జూన్ 24,

2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలకు ముందు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికలు అత్యంత చురుకుగా, ఉ త్సాహభరితంగా కనిపించాయి.ఎన్నికల్లో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోంది. డిజిటల్ యుగంలో పార్టీల గెలుపు ఓటములు, పథకాల అమలు, ఇతర అంశాలన్నీ సోషల్ మీడియా ద్వారానే ప్రజలకు చేరుతున్నాయి. దీంతో నేతల పనితీరుకు సోషల్ మీడియా కొలమానంగా మారింది. 2023 ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలుపు, బీఆర్ఎస్ ఓటమికి సోషల్ మీడియా కీలక పాత్ర పోసించింది. అయితే ఇప్పుడు అధికార కాంగ్రెస్ సోషల్ మీడియా బలహీనపడింది.2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలకు ముందు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికలు అత్యంత చురుకుగా, ఉ త్సాహభరితంగా కనిపించాయి. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో, కాంగ్రెస్ సోషల్ మీడియా బృందాలు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు, ప్రజల సమస్యలను హైలైట్ చేయడం, పార్టీ హామీలను ప్రచారం చేయడంలో నిరంతరం కృషి చేశాయి. రేవంత్ రెడ్డి నాయకత్వంలో, సోషల్ మీడియా వారియర్స్ నిమిషం నిమిషం కొత్త వ్యూహాలతో ప్రత్యర్థి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పై దాడి చేశారు. ట్విట్టర్ (ఇప్పుడు ఎక్స్), ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో వీడియోలు, మీమ్స్, గ్రాఫిక్స్, లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ప్రజలతో నేరుగా సంబంధం ఏర్పరచుకున్నారు. ఈ కాలంలో, సోషల్ మీడియా యాక్టివిస్టులు పార్టీ కోసం అహర్నిశలు పనిచేసి, ఎన్నికల విజయంలో కీలక పాత్ర పోషించారు.2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే, సోషల్ మీడియా వేదికల ఉత్సాహంలో మార్పు కనిపిస్తోంది. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత, సోషల్ మీడియా ద్వారా ప్రజలతో సంబంధం కొనసాగించడంలో కొంత నీరసం కనిపిస్తోంది. ఎన్నికల ముందు ప్రతిపక్షంలో ఉండగా చూపిన చొరవ, ప్రభుత్వంలోకి వచ్చాక కొంత తగ్గినట్లు ఎక్స్‌లో కొన్ని పోస్టులు సూచిస్తున్నాయి. ప్రభుత్వ విజయాలు, సంక్షేమ పథకాలను ప్రచారం చేయడంలో సోషల్ మీడియా బృందాలు కొంత వెనుకబడినట్లు విమర్శలు వస్తున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ వంటి ప్రత్యర్థులు సోషల్ మీడియాలో చురుగ్గా ఉండగా, కాంగ్రెస్ ఈ విషయంలో వ్యూహాత్మకంగా స్పందించడంలో వెనుకబడినట్లు కనిపిస్తోంది.ఎన్నికల విజయంలో సోషల్ మీడియా వారియర్స్ శ్రమ అపారమైనది. వీరు గ్రామీణ స్థాయి నుంచి నగరాల వరకు పార్టీ సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. అయితే, ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటుతున్నా, ఈ కార్యకర్తలకు తగిన గుర్తింపు, పదవులు లభించకపోవడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ కార్యకర్తలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిద్రాహారాలు మాని పనిచేశారని, కానీ అధికారంలోకి వచ్చాక వారి కృషిని పార్టీ నాయకత్వం గుర్తించడం లేదనే ఆవేదన స్పష్టంగా కనిపిస్తోంది. ఇది పార్టీలో అంతర్గత అసంతృప్తిని పెంచే అవకాశం ఉంది.ప్రభుత్వంలో ఉన్నప్పుడు సోషల్ మీడియా వ్యూహం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కంటే భిన్నంగా ఉ ండాలి. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంలో సోషల్ మీడియా కీలకం. ఉదాహరణకు, ఆరు గ్యారంటీల అమలు, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయవచ్చు. అయితే, ప్రస్తుతం ఈ దిశలో చురుకైన ప్రయత్నాలు కొరవడినట్లు కనిపిస్తోంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ సోషల్ మీడియా చైర్‌పర్సన్ సుప్రియా శ్రీనాటే నాయకత్వంలో ప్లాట్‌ఫారమ్‌లు బలోపేతమైనప్పటికీ, రాష్ట్ర స్థాయిలో ఇదే స్థాయి చురుకుదనం కనిపించడం లేదుసోషల్ మీడియా కార్యకర్తలకు పదవులు, గుర్తింపు ఇవ్వడం కేవలం వ్యక్తిగత ప్రయోజనం కోసం మాత్రమే కాదు, పార్టీని బలోపేతం చేయడానికి కూడా అవసరం. ఈ కార్యకర్తలు గ్రామీణ స్థాయి నుంచి పట్టణాల వరకు పార్టీ సందేశాన్ని అందించగల సామర్థ్యం కలిగి ఉన్నారు. వీరికి తగిన ప్రోత్సాహం, బాధ్యతలు అప్పగించడం ద్వారా సోషల్ మీడియా బందాలు మరింత ఉత్సాహంగా పనిచేస్తాయి. సోషల్ మీడియా కమిటీలలో బాధ్యతలు ఇస్తే, ఇది ఇతర కార్యకర్తలకు స్ఫూర్తిగా ఉంటుంది. గుర్తింపు లేని కార్యకర్తలలో నిరాశ పెరిగితే, భవిష్యత్ ఎన్నికలలో సోషల్ మీడియా శక్తి బలహీనపడే ప్రమాదం ఉంది.

భవిష్యత్ వ్యూహం..

తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా బృందాలు భవిష్యత్తులో మరింత చురుకుగా మారాలంటే, కొన్ని కీలక చర్యలు తీసుకోవాలి.

ప్రభుత్వ విజయాల ప్రచారం: సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఆకర్షణీయమైన వీడియోలు, గ్రాఫిక్స్ ద్వారా ప్రజలకు చేరవేయాలి.

కార్యకర్తల ప్రోత్సాహం: సోషల్ మీడియా కార్యకర్తలకు రాష్ట్ర స్థాయిలో కమిటీలలో బాధ్యతలు, గుర్తింపు ఇవ్వడం ద్వారా వారి ఉత్సాహాన్ని పెంచాలి.

ప్రత్యర్థులకు సమాధానం: బీఆర్ఎస్, బీజేపీ సోషల్ మీడియా దాడులకు వాస్తవాలతో, వ్యూహాత్మకంగా స్పందించాలి.

స్థానిక సమస్యలపై దృష్టి: గ్రామీణ స్థాయిలో ప్రజల సమస్యలను సోషల్ మీడియా ద్వారా హైలైట్ చేసి, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రచారం చేయాలి.

ఎన్నికల ముందు ఎట్ల ఉండే కాంగ్రెస్ సోషల్ మీడియా ఎన్నికల తరువాత ఎట్లా ఉంది కాంగ్రెస్ సోషల్ మీడియా

## సమ్మె నోటీసు ఇచ్చిన మున్సిపల్ యూనియన్ ప్రతినిధులు.

బద్వేలు

కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ -ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్ల సాధనకై కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు 2025 జూలై 09వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనుటకై మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డికి బద్వేలు మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసును మంగళవారం అందించారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశంలో స్వతంత్రం రాక పూర్వమే బ్రిటీష్ కాలం లోనే ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం-1926, వర్క్ మెన్ కంపెన్సేషన్ యాక్ట్-1923, వేతనాల చెల్లింపు చట్టం-1935 తో సహా కనీస వేతనాల చట్టం-1948, బోనస్, గ్రాట్యూటీ, ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి 29 చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చివేసిందని,ఈ లేబర్ కోడ్స్ వలన సంఘము పెట్టుకునే హక్కును, సమ్మె హక్కును నిర్వీర్యం చేస్తున్నాయని,ఉద్యోగ విధానంలో ఫిక్స్ డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానం ద్వారా ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులను బానిసలుగా మార్చి వేస్తాయని,వేతనాల కోసం బేరసారాలాడే హక్కులను కార్మికులు కోల్పోతారని, ఇంతటి ప్రమాదకరమైన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని,మన రాష్ట్రంలో ఆప్కాస్ సంస్థను రద్దుచేసి ప్రైవేట్ ఏజెన్సీలకు కార్మికులను అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, మునిసిపల్ పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్ ,ఎన్.ఎం.ఆర్, డైలీ వేజ్, కోవిడ్, క్లాప్ డ్రైవర్లకు జీవో ఎంఎస్ నెంబర్ 36 తేదీ:-01-03-2024 ప్రకారం జీతాలు పెంచి చెల్లించాలని, వయో పరిమితిని ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే 62 సంవత్సరాల కు పెంచాలని, గత రాష్ట్రవ్యాప్త 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలైన రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఎక్స్ గ్రేషియా పెంపు, దహన సంస్కారాలకు 15 వేల నుండి 20వేలకు పెంపు, సంక్షేమ పథకాల అమలు, మున్సిపల్ స్కూల్ స్వీపర్స్ కు కనీస వేతనాల అమలు, పర్మినెంట్ ఉద్యోగులకు డిఏ, సరెండర్ లీవ్ ల బకాయిల చెల్లింపు, సిక్కు డెత్ మరియు రిటైర్మెంట్ పోస్టుల భర్తీలో కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మరియు తదితర డిమాండ్ల పరిష్కారానికై 2025 జూలై 09వ తేదీ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని ఇప్పటికైనా కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంఘ నాయకుల్ని చర్చలకి ఆహ్వానించి సమ్మె నివారణ చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో సమ్మె మూలంగా ప్రజానీకానికి ఎదురయ్యే ఇబ్బందులకు అసౌకర్యానికి కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శాంప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాల హరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు,దియ్యాల దేవమ్మ, కార్యదర్శులు బద్వేల్ ప్రవీణ్ కుమార్, నేలటూరి పాలయ్య కోశాధికారి కాలువ శివకుమార్, కమిటీ సభ్యులు, ఇండ్ల చంద్రశేఖర్, కార్మికులు చంద్ర,రామయ్య,రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల ధర్నా

ఖమ్మంఖమ్మం నగరంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడంలేదని సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తమకు జీతాలు ఇవ్వకుండా పని చేయించుకుంటున్నారని, జీతాలు ఇవ్వాలని అడిగితే విధుల నుంచి తొలగిస్తామని హెచ్చరిస్తున్నారని అన్నారు. ఇదే విషయాన్ని ఖమ్మం పర్యటనకు వచ్చిన ఆరోగ్యశాఖా మంత్రి దామోదర్ రాజనరసింహను దృష్టికి తీసుకెళ్ళగా మంత్రి స్పందిస్తు విరి జీతభత్యలు వెంటనే ఇవ్వాలని అధికారులను అదేశించారు. అయిన కూడా తమకు జీతాలు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.

# 13నెల తర్వాతే నోటిఫికేషన్

హైదరాబాద్, జూన్ 24,

: తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే జరిగే అవకాశాలు కనిపించడం లేదు. ఈ అంశంపై కోర్టులో జరిగిన వాదనల్లో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు మరో అరవై రోజుల సమయం కావాలని కోరింది. వాదనల్లో ప్రభుత్వం ఎన్ని రోజుల్లో ఎన్నికలు నిర్వహిస్తారో చెప్పాలని ధర్మాసనం ప్రశ్నించింది. దానికి అరవై రోజుల గడువు కోరింది. గతంలో జరిగిన విచారణల్లో గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెప్పింది. కానీ ఎందుకు నిర్వహించలేదని హైకోర్టు ప్రశ్నించింది. వాదనలు పూర్తి కావడంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. తెలంగాణలో జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీల ఎన్నికల్లో జాప్యంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. గతంలోనే విచారణ జరిగింది. జనవరి 30, 2025న జరిగిన విచారణలో, హైకోర్టు బెంచ్ పంచాయతీ రాజ్ శాఖను మూడు వారాలలో సమాధానం దాఖలు చేయాలని ఆదేశించింది. కొంత జాప్యం తర్వాత ఇప్పుడు మళ్లీ విచారణకు వచ్చింది. గత విచారణలో ప్రభుత్వం ఫిబ్రవరిలోపు ఎన్నికుల నిర్వహిస్తామని చెప్పింది.కానీ ఫిబ్రవరి ముగిసిపోయి మరో నాలుగు నెలలు గడిచిపోయినా ఎన్నికలు నిరవహించలేదు. ఇప్పుడు మరో అరవై రోజుల సమయం కావాలని ఎన్నికల కమిషన్ హైకోర్టుకు తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇది గ్రామీణ ప్రాంతాలలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను దెబ్బతీస్తోందని పిటిషనర్ విచారణలో వాదించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సంవత్సరాలుగా నిర్వహించకపోవడం వల్ల సంబంధిత గ్రామాలకు సంక్షేమ కార్యకలాపాలు అందకుండా పోయాయని పిల్‌లో వాదించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర దాటి పోవడంతో పాటు అన్ని స్థానిక సంస్థలకు సంబందించిన పాలక వర్గాల గడువు ముగిసింది. అన్ని పాలక వర్గాలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి. పంచాయతీల పదవీ కాలం 2024 జనవరి 31వ తేదీన, జిల్లా, మండల పరిషత్‌ల గడువు 2024 జులైలో ముగిసింది. స్థానిక సంస్థలకు పాలక మండళ్లు లేకపోవడం వల్ల కేంద్రం నుంచి వచ్చే నిధుల విడుదలలో జాప్యం జరుగుతోంది. ఎన్నికలు ఇంకా ఆలస్యం అయితే ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ. 1,500 కోట్లు నష్టం జరుగుతుందన్న అంచనాలు ఉ న్నాయి.మరో వైపు కాంగ్రెస్ పార్టీ క్యాడర్ నుంచి కూడా ఎన్నికలు నిర్వహించాలన్న ఒత్తిడి వస్తోంది. స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్న ఉద్దేశంతోనే.. వెంటనే ప్రభుత్వం రైతు భరోసాని అమలు చేసిందని చెబుతున్నారు. ఈసారి తైరు భరోసాని రైతులందరి ఖాతాల్లో జమ చేశారు. ఇప్పుడు మరో రెండు నెలల గడువు కావాలని హైకోర్టును కోరడంతో.. స్థానిక ఎన్నికలు ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. కొంత మంది మంత్రులు.. వచ్చే పది రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తుందన్నట్లుగా మాట్లాడటం కూడా వివాదాస్పదం అయింది.

# నామినేటెడ్ పదవుల్లో జేఎన్టీయూ వారికి అవకాశం ఇవ్వాలి

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవుల్లో ఈసారి జేఎన్టీయూ యూనివర్సిటీ విద్యార్థులకు సంబంధించి అవకాశం కల్పించాలని జేఎన్టీయూ యూనివర్సిటీ వివిధ సంఘాల సభ్యులు విజ్ఞప్తి చేశారు. ప్రతి ప్రభుత్వంలో ఉస్మానియా కాకతీయ యూనివర్సిటీతో పాటు వివిధ యూనివర్సిటీల వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఈసారి ఇవ్వబోయే నామినేటెడ్ పదవుల్లో జేఎన్టీయూ వారికి అవకాశం కల్పించాలని సూచించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంతగానో కృషిచేసిన యూనివర్సిటీని పట్టించుకోవడంలేదని ఈసారి జెఎన్టియు యూనివర్సిటీ నుండి విద్యార్థి నాయకుడైన డాక్టర్ కరుణాకర్ రెడ్డికి అవకాశం కల్పించాలని యూనివర్సిటీలోని వివిధ విద్యార్థి సంఘాలు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నాయి. తెలంగాణ 33 జిల్లాలలో జెఎన్టియు యూనివర్సిటీ కళాశాలలు ఉన్నాయని అదేవిధంగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఘనత యూనివర్సిటీకి ఉందని తెలిపారు. మరింత మెరుగైన సేవలు అందించేందుకు యూనివర్సిటీలో ఉన్న విద్యార్థి నాయకులకు నామినేటెడ్ పదవి ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# రాహుల్ ప్రజాప్రతినిధుల ప్రచారానికి ప్రజా నిధులు?

## కాంగ్రెస్ ప్రభుత్వం పై విరుచుక పడ్డ బీజేపీ ముఖ్య ప్రతినిధి ఎన్వి సుభాష్

హైదరాబాద్, జూన్ 24

ఇటీవల జరిగిన భారత్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా నిధులను దుర్వినియోగం చేసిందని భారతీయ జనతా పార్టీ (బిజెపి) తెలంగాణ యూనిట్ మంగళవారం తీవ్రంగా విమర్శించింది. తెలంగాణ అభివృద్ధి అవసరాలను తీర్చకుండా, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రపంచ ప్రతిష్టను పెంచే లక్ష్యంతో రెండు రోజుల హైప్రొఫైల్ సమ్మిట్‌ను నిర్వహించడానికి ప్రభుత్వం రాష్ట్ర సంస్థల నుండి కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేసిందని బిజెపి ఆరోపించింది. బిజెపి తెలంగాణ ముఖ్య ప్రతినిధి మరియు మీడియా ఇన్‌చార్జ్ సుభాష్ ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యతలను తీవ్రంగా విమర్శించారు. "రాష్ట్రం పెన్షన్లు చెల్లించడానికి మరియు ప్రాథమిక సంక్షేమ బాధ్యతలను తీర్చడానికి ఇబ్బంది పడుతున్న సమయంలో, ముఖ్యమంత్రి తన పార్టీ వంశపారంపర్య అహాన్ని దెబ్బతీసేందుకు పూర్తిగా రూపొందించిన ఆడంబరమైన కార్యక్రమానికి దాదాపు రూ.30 కోట్లు ఖర్చు చేసే ధైర్యం కలిగి ఉన్నారు. ఇది ప్రజా ధనాన్ని తీవ్రంగా దుర్వినియోగం చేయడం కాకపోతే, ఏమిటి?" అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా, ఈ సమ్మిట్ యొక్క ఇతివృత్తం తెలంగాణ ప్రధాన అభివృద్ధి అవసరాలు లేదా పారిశ్రామిక లక్ష్యాలతో సమలేఖనం కాలేదు, కానీ "గ్లోబల్ జస్టిస్ అందించడం" పై దృష్టి పెట్టింది – ఇది రాష్ట్ర నిధులతో జరిగే కార్యక్రమం కంటే అంతర్జాతీయ సమావేశాలకు బాగా సరిపోయే అస్పష్టమైన మరియు గంభీరమైన నినాదం. ఈ సమ్మిట్ ప్రైవేట్ స్పాన్సర్లు లేదా కేంద్ర సహాయం ద్వారా నిధులు సమకూర్చబడలేదని, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ద్వారా నేరుగా నిధులు సమకూర్చబడిందని బిజెపి వెల్లడించింది. కార్యకర్త కరీం అన్సారీ అలియాస్ యుగంతార్ పొందిన సమాచార హక్కు (ఖీఎ) సమాధానం నుండి ఉటంకిస్తూ, తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ (ఎఉఖఅ) సమ్మిట్ కోసం రూ. 29.45 కోట్లను విడుదల చేసిందని బిజెపి ప్రతినిధి ఎత్తి చూపారు. ఈ చెల్లింపు 24.03.2025 నాటి ఓబ. నం. 65 మరియు 08.04.2025 నాటి ఓబ. నం. 69 ప్రకారం జరిగింది, ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిషనర్‌గా కూడా పనిచేస్తున్న ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్థాయి అధికారి సూచనల ఆధారంగా జరిగింది. "వాణిజ్యం లేదా పరిశ్రమతో సంబంధం లేని సైద్ధాంతిక కార్యక్రమానికి నిధులు సమకూర్చడంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్‌కు ఏ వ్యాపారం ఉంది?" అని సుభాష్ ప్రశ్నించారు. "ఇది రాజకీయ అహంకారం కోసం పన్ను చెల్లింపుదారుల డబ్బును నిస్సిగ్గుగా మళ్లించడం." ఎఉఖఅ యొక్క ఆదేశం వాణిజ్య ఉత్సవాలను సులభతరం చేయడం, ఎగుమతులను ప్రోత్సహించడం మరియు ఓాఓఇ లకు మద్దతు ఇవ్వడం అని బిజెపి పేర్కొంది – వీటిలో ఏవీ శిఖరాగ్ర సమావేశంలో చేర్చబడలేదు. "బదులుగా, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ నిధులను పిగ్గీ బ్యాంకుగా ఉపయోగించి రాహుల్ గాంధీ 'న్యాయమైన ప్రపంచ క్రమం' అనే ఫాంటసీని ప్రచారం చేయడానికి ఒక సైద్ధాంతిక జాంబోరీని నిర్వహించింది" అని సుభాష్ అన్నారు. ప్రజా విశ్వాసానికి ద్రోహం చేసినట్లుగా అభివర్ణించినందుకు ముఖ్యమంత్రి బహిరంగ క్షమాపణ చెప్పాలని బిజెపి డిమాండ్ చేసింది. "సీనియర్ సిటిజన్లు, పెన్షనర్లు మరియు వేలాది మంది పథకాల లబ్ధిదారులు నాలుగు నెలలుగా బకాయిల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ, ఈ ప్రభుత్వం రాజకీయ స్వీయ-ప్రమోషన్ తప్ప మరే ప్రయోజనం లేని వేదిక-నిర్వహణ శిఖరాగ్ర సమావేశానికి ప్రాధాన్యత ఇవ్వడం సిగ్గుచేటు" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి చేసిన ఖర్చును పూర్తిగా ఆడిట్ చేయాలని, నిధుల మళ్లింపుకు కారణమైన అధికారులను గుర్తించాలని మరియు ఎఉఖఅ మరియు ఇతర ప్రభావిత ప్రభుత్వ సంస్థలకు వెంటనే తిరిగి చెల్లించాలని కూడా పార్టీ డిమాండ్ చేసింది. "కాంగ్రెస్ ప్రభుత్వం ఖాళీ ఖజానాతో సర్కస్ నిర్వహిస్తోంది. ఈ భారత్ సమ్మిట్ 'ప్రపంచ న్యాయం' గురించి కాదు మరియు తెలంగాణ ప్రజలకు రాజకీయ అన్యాయం గురించి ఎక్కువ" అని సుభాష్ ముగించారు.

# హౌజింగ్ బోర్డు స్థలాలకు రికార్డ్ వేలం

హైదరాబాద్, జూన్ 24,

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని హౌజింగ్ బోర్డుకు చెందిన భూముల బహిరంగ వేలంలో మరోసారి రికార్డు స్థాయి ధరలు పలికాయి. గచ్చిబౌలి ప్రాంతంలోని ఒక కమర్షియల్ ప్లాట్‌ను ఏకంగా రూ.33 కోట్లకు కొనుగోలు చేయడానికి ముందుకు రాగా, మరో చోట రూ. 13.51 కోట్లు పలికింది. రెండు ఎంఐజి ప్లాట్లను కూడా సుమారు 4.50 కోట్లకు పైగా వెచ్చించి బహిరంగ వేలంలో దక్కించుకోడానికి పోటీపడ్డారు. అలాగే చింతల్ ప్రాంతంలోని ప్లాట్లను కూడా కోట్లాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేశారు. మొత్తం 11 ప్లాట్లను వేలం వేయగా రూ.65.02 కోట్ల మేర ఆదాయం వచ్చిందని హౌజింగ్ బోర్డు వైస్ ఛైర్మన్, హౌజింగ్ కమిషనర్ శ్రీ వి.పి.గౌతం తెలిపారు.నగరంలోని చింతల్, గచ్చిబౌలి, నిజాంపేట తదితర ప్రాంతాల్లో వివిధ రకాలైన ప్లాట్లకు సోమవారం నాడు హౌజింగ్ బోర్డు అధికారులు బహిరంగ వేలం నిర్వహించారు. చింతల్ ప్రాంతంలో 266 చదరపు గజాల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ప్లాట్లు, గచ్చిబౌలి ప్రాంతంలో కమర్షియల్ ప్లాట్లు, నిజాంపేటలో 413 చదరపు గజాల ప్లాట్లు వీటిలో ఉన్నాయి. కూకట్‌పల్లి కెపీహెచ్‌బీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వించిన ఈ స్థలాల వేలం పాటలో 55 మంది పాల్గొన్నారని హౌజింగ్ కమిషనర్ పేర్కొన్నారు.గచ్చిబౌలి ప్రాంతంలో 3271 చదరపు గజాల భూములు, చింతల్ ప్రాంతంలో 799.98 చదరపు గజాలు, నిజాంపేటలో 1653 చదరపు అడుగుల విస్తీర్ణంలోని ప్లాట్లను వేలం వేయగా రూ.65.02 కోట్లు బోర్డుకు ఆదాయంగా వచ్చింది.గచ్చిబౌలి హౌజింగ్ బోర్డు కాలనీలో ఉన్న 1487 గజాల కమర్షియల్ ల్యాండ్ ను గజానికి రూ.2.22 లక్షలు చొప్పున సుమారు రూ. 33 కోట్లకు కొనుగోలు చేశారు. ఈ భూములకు చదరపు గజానికి 1.20 లక్షలను ఆఫ్ సెట్ ధరగా నిర్ధారించగా వేలం పాటలో అది 2.22 లక్షలు పలికింది. అట్లాగే ఇదే ప్రాంతంలోని 1200 గజాల పాఠశాల భూములకు ఆఫ్ సెట్ ధర చదరపు గజానికి 80 వేలుగా నిర్ధారించగా, వేలంలో ఆ భూములకు రూ 1.12 లక్షలకు కొనుగోలు చేశారు. ఇక్కడి రెండు ఎంఐజి ప్లాట్లు చదరపు గజం రూ.1.86 లక్షలు, రూ. 1.32 లక్షల ధరలు పలికాయి. ఒక్క గచ్చిబౌలి ప్రాంతానికి సంబంధించిన భూముల ద్వారానే 55 కోట్ల 56 లక్షల 84 వేల మేర ఆదాయం హౌజింగ్ బోర్డుకు సమకూరింది.కుత్బుల్లాపూర్ మండలంలోని చింతల్ ప్రాంతంలోని హౌజింగ్ బోర్డు ఎంఐజీ ప్లాట్లు కూడా అత్యధిక ధరలతో బహిరంగ వేలంలో అమ్ముడు పోయాయి. ఈ ప్రాంతంలో మొత్తం పది ప్లాట్లను వేలం వేయగా వీటిలో ప్లాట్ నెం.113,114,115ల ద్వారానే సుమారు 8.11 కోట్ల మేర ఆదాయం వచ్చింది. నిజాంపేట- బాచుపల్లిలోని నాలుగు ప్లాట్లను సుమారు రూ.70 లక్షలకు వేలం పాటలో కొనుగోలు చేశారు.

# హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ లో రిటర్న్స్ తగ్గుతున్నాయా

హైదరాబాద్, జూన్ 24,

హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ లో రిటర్న్లు తగ్గుతున్నాయా అంటే ఔననే సమాధానమే వస్తోంది. ఎన్‌ఆర్ఐలు రియల్ ఎస్టేట్ని ఇన్వెస్ట్మెంట్గా చూస్తుంటారు. కాగా, ఒక ఎన్ఆర్ఐ దంపతులు 15ఏళ్ల క్రితం హైదరాబాద్లో అపార్ట్మెంట్ కొనుగోలు చేయగా, ఇప్పుడు వారికి 0.5శాతమే రిటర్నులు వచ్చినట్టు చెబుతున్నారుఎన్ఆర్ఐ దంపతులకు హైదరాబాద్‌లో చేదు అనుభవం! 2010లో హైదరాబాద్‌లో ఒక ఎన్ఆర్ఐ దంపతులు చేసిన రియల్ ఎస్టేట్ పెట్టుబడి నిరాశపరిచే లాభాలతో ముగిసింది. ఆస్తిని అధిక ధరకు విక్రయించినప్పటికీ, అమెరికన్ డాలర్ల పరంగా వారి వార్షిక రాబడి 15 సంవత్సరాల్లో కేవలం 0.5% మాత్రమే ఉందని లెక్కించారు. ఇది వారి అంచనాల కంటే చాలా తక్కువ.రియల్ ఎస్టేట్పై ఫోకస్ చేసిన ఈ ఎన్ఆర్ఐ దంపతులు హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలోని మంత్రీ సెలెస్టియా ప్రాజెక్ట్‌లో 1,198 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న 3బీహెచ్కే అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేశారు. వారు 2010లో ఆస్తిలో పెట్టుబడి పెట్టడం ప్రారంభించారు. తొమ్మిది సంవత్సరాలు ఈఎంఐల ద్వారా బిల్డర్‌కు వాయిదాలలో డబ్బులు చెల్లించారు. 2019 నాటికి, వారు డెవలపర్‌కు రూ.59.34 లక్షలు చెల్లించారు. అదనంగా, వుడ్ వర్క్, మరమ్మతుల కోసం మరో రూ. 5 లక్షలు ఖర్చు చేశారు. దీంతో వారి మొత్తం పెట్టుబడి రూ. 64.34 లక్షలకు చేరుకుంది. కొనుగోలు సమయంలో, ఇది అప్పటి ఎక్స్ఛేంజ్ రేటు ప్రకారం 111,740 డాలర్లు.హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ద్వారా అపార్ట్‌మెంట్ వారికి 2019లో, అంటే వారి ప్రారంభ పెట్టుబడి పెట్టిన తొమ్మిది సంవత్సరాల తర్వాత లభించింది. దానిని 2024లో రూ. 90 లక్షలకు విక్రయించారు. అయితే, రూ. 90,000 నుంచి బ్రోకర్ ఫీజులు, రూ. 4.2 లక్షల దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను మినహాయించిన తర్వాత, వారికి రూ. 84.9 లక్షలు (సుమారు 109,090 డాలర్లు) చేతికి అందాయి.అపార్ట్‌మెంట్‌ను స్వాధీనం చేసుకున్న తర్వాత ఐదేళ్ల పాటు దానిని అద్దెకు ఇవ్వడం ద్వారా వారికి రూ. 12 లక్షలు రెంటల్ ఇన్కమ్ వచ్చింది. 30% ఆదాయపు పన్ను- సుమారు రూ. 1.2 లక్షల నిర్వహణ, మరమ్మతు ఖర్చులను మినహాయించిన తర్వాత, వారికి రూ. 7.2 లక్షలు నికర అద్దె ఆదాయం (సుమారు 11,200 డాలర్లు) మిగిలింది.మొత్తంగా, విక్రయం- అద్దె ఆదాయం రెండింటినీ కలిపి, వారికి సుమారు 120,000 డాలర్లు వచ్చాయి. ఇది వారు డాలర్ల పరంగా మొదట పెట్టుబడి పెట్టిన దానికంటే 8,260 డాలర్లు మాత్రమే ఎక్కువ. ఇది డాలర్లలో 0.5% వార్షిక రాబడికి సమానం!నేను లెక్కలు వేసినప్పుడు, అదే డబ్బును ఎస్ అండ్ పీ 500 ఇండెక్స్ ఫండ్‌లో పెట్టి ఉంటే, ఈ రోజు దాని విలువ 210కే డాలర్ల కంటే ఎక్కువగా ఉండేది. ఇది రియల్ ఎస్టేట్‌ను



తక్కువ చేసి మాట్లాడటం కాదు, అవకాశ వ్యయం, రూపాయి విలువ తరుగుదలు, భారతదేశంలో ఆస్తి కొనుగోలు చేసేటప్పుడు ఎన్‌ఆర్ఐలు ఎదుర్కొనే రాజీలను ప్రతిబింబిస్తుంది," అని కొనుగోలుదారు పేర్కొన్నారు.చాలా మంది గృహ కొనుగోలుదారులు హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ నిర్ణయాలను ఫోమో ప్రభావంతో తీసుకోవద్దని హెచ్చరించారు. ఒక రెడ్డిట్ యూజర్.. తొందరపడి కొనుగోలు చేయడానికి బదులుగా, ఎన్‌ఆర్ఐలు తిరిగి వచ్చిన తర్వాత ఆరు నెలల పాటు అద్దెకు ఉండాలని, వారు కోరుకునే ప్రాంతానికి 5 కి.మీ. పరిధిలో ఉండాలని, తద్వారా ఇతర ఎంపికలను పరిశీలించి, మరింత సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవచ్చని సలహా ఇచ్చారు."నా సోదరుడు, హైదరాబాద్‌లో నివసిస్తున్నాడు, గాంధీపేట్‌లో ప్రధాన రహదారికి చాలా దగ్గరగా ఫోమో కారణంగా అధిక ధరకు ఒక ఆస్తిని కొనుగోలు చేశాడు. అతను ఇప్పుడు 1.5 సంవత్సరాలుగా దానిని విక్రయించడానికి ప్రయత్నిస్తున్నాడు, కానీ అతనికి అసలు ధర కూడా రావట్లేదు" అని ఆ యూజర్ రాశారు.లాడర్7 వెల్త్ ప్లానర్స్ ఆర్థిక సలహాదారు సురేష్ సదాగోపన్, ఈ విశ్లేషణపై స్పందించారు. ఈ విశ్లేషణ ఒకేసారి పెట్టుబడి పెట్టినట్లుగా భావిస్తుందని, అయితే వాస్తవానికి, 2010 నుంచి 2019 వరకు ఒక కాల వ్యవధిలో చెల్లింపులు జరిగి ఉండవచ్చని సూచిస్తున్నారు. అటువంటి సందర్భాలలో, వార్షికంగా 0.5% చొప్పున చక్రవడ్డీ రేటును ఉపయోగించి రాబడులను లెక్కించడం మరింత ఖచ్చితమైనదని అభిప్రాయపడ్డారు.గృహ రుణం ఉందా? లేదా? వంటి కీలక వివరాలు లేవని కూడా ఆయన పేర్కొన్నారు. కొనుగోలుదారు రుణం తీసుకున్నట్లయితే, అదనపు వడ్డీ ఖర్చు వాస్తవ పెట్టుబడిని గణనీయంగా పెంచుతుందని, చివరికి ఆస్తిపై ప్రభావవంతమైన రాబడిని లేదా లాభ మార్జిన్‌ను తగ్గిస్తుందని వివరించారు.

# మరో కొత్తరెండు మున్సిపాల్టీలు

హైదరాబాద్, జూన్ 24

ష్ట్రంలో కొత్తగా రెండు మున్సిపాలిటీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సంగారెడ్డి జిల్లాలోని ఇంద్రేశం, జిన్నారం గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జిన్నారం, ఇంద్రేశం ప్రాంతాలను మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. ఈ ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు, జనాభా పెరుగుదల, పారిశ్రామిక అభివృద్ధి వంటి అంశాల నేపథ్యంలో ఈ డిమాండ్ తెరపైకి వచ్చిందిఈ రెండు గ్రామాలు పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోకి వస్తాయి. పటాన్ చెరు పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ప్రాంతం. ఇక్కడ అనేక పరిశ్రమలు ఉండటం వల్ల జనాభా పెరుగుదల అధికంగా ఉంది. దీంతో ప్రాథమిక సదుపాయాలు, పట్టణీకరణ అవసరాలు పెరిగాయి. ఈ ప్రాంతాలు హైదరాబాద్ నగరానికి ఆనుకుని ఉండటం, ఇక్కడ పెద్ద ఎత్తున పారిశ్రామిక కార్యకలాపాలు సాగడం, రియల్ ఎస్టేట్ రంగంలో గణనీయమైన వృద్ధి కనిపించడంతో, పట్టణ అవసరాలు గ్రామ పంచాయతీల పరిధిలో తీర్చడం కష్టతరంగా మారింది. రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను మెరుగుపరచడానికి మున్సిపల్ హోదా అవశ్యకతను స్థానిక ప్రజలు, నాయకులు తెరపైకి తీసుకొచ్చారు.మున్సిపాలిటీలుగా మారితే నిధుల కేటాయింపులు పెరుగుతాయని.. తద్వారా అభివృద్ధి వేగవంతం అవుతుందని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో అమీన్‌పూర్, బొల్లారం, తెల్లాపూర్ వంటి సమీప గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలుగా మారినందున జిన్నారం, ఇంద్రేశం కూడా మున్సిపాలిటీలుగా మారాలని డిమాండ్ బలంగా వినిపించింది. ఈ నేపథ్యంలోనే జిన్నారం, ఇంద్రేశం గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో పాటుగా ఇస్నాపూర్ మున్సిపాలిటీని కూడా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు. కొత్తగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీల్లో కమిషనర్లతో పాటు వివిధ విభాగాల్లో 316 పోస్టుల భర్తీకి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.ప్రభుత్వ నిర్ణయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న డిమాండ్ నెరవేరిందని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు గ్రామాలు మున్సిపాలిటీలుగా ఏర్పడటం వల్ల ఈ ప్రాంతాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని, మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని భావిస్తున్నారు.

# తెలంగాణలో భారీగా తగ్గబోతున్న ఎంపీటీసీ స్థానాలు.. కారణమిదే

హైదరాబాద్

తెలంగాణలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తుంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడమే ఆలస్యం అని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. జులై చివరి నాటికి లేదంటే ఆగస్టు మొదటి వారానికి, స్థానిక సంస్థల్లో కొత్త పాలకమండలి కొలవు దీరనుందని అధికారులు చెబుతున్నారు. ఇక గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి అప్పుడే మొదలయ్యింది. ఇదిలా ఉంటే తాజాగా ఒక ఆసక్తికర వార్త ప్రచారం అవుతుంది. ఇంతకు అది ఏంటంటే.. తెలంగాణలో ఎంపీటీసీ స్థానాలు తగ్గబోతున్నాయట. ఆ వివరాలు:

తెలంగాణ రాష్ట్రంలోని 566 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎలక్షన్ నిర్వహించేందుకు పంచాయత్ రాజ్ శాఖ రెడీ అవుతోంది. దీనికి సంబంధించి తుది జాబితా ఖరారు చేసింది. ప్రస్తుతం ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్ల అమలు వంటి అంశాలను ఓ కొలిక్కి తెచ్చే పనిలో బిజీగా ఉంది. దీనితో పాటుగా.. తెలంగాణలో ఎంపీటీసీల స్థానాల సంఖ్యను కూడా ఫైనల్ చేయనున్నారు అధికారులు. ఇప్పటి వరకు తెలంగాణలో 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఇప్పుడు ఆ సంఖ్య తగ్గనుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.తెలంగాణలో ఎంపీటీసీ స్థానాలు తగ్గనున్నాయిని అధికారులు తెలుపుతున్నారు. ఇటీవల రాష్ట్రంలో కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడమే ఇందుకు కారణం అంటున్నారు. అంతేకాక కార్పొరేషన్ సమీపంలోని గ్రామాలను వాటిల్లోనే విలీనం చేశారు. దీంతో పాటుగా మేడ్చల్ జిల్లా మొత్తాన్ని అర్బన్ ప్రాంతంగా మార్చడమే కాక, ఔటర్ రింగ్ రోడ్డు లోపలి మండలాలన్నింటిని మున్సిపాలిటీలుగా మార్చారు. దీంతో ఎంపీటీసీ సభ్యుల సంఖ్య తగ్గనుందని అధికారులు తెలుపుతున్నారు.ఇదిలా ఉంటే 2019లో 32 జిల్లా పరిషత్ ఛైర్మన్లు, 539 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. కానీ ఈ సారి మాత్రం 31 జిల్లా పరిషత్, 566 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోతున్నారు. ఇక తాజా జాబితా ప్రకారం చూసుకుంటే రాష్ట్రంలో అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 33 జెడ్పీటీసీ స్థానాలు ఉండగా, ఆ తర్వాత స్థానంలో నిజామాబాద్ ఉంది. ఇక్కడ 31 జెడ్పీటీసీ స్థానాలున్నాయి.

ఆ తర్వాత సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో 26, కామారెడ్డిలో 25 జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. అతి తక్కువ జెడ్పీటీసీ స్థానాలు ఉన్నది. మంత్రి సీతక్క సారధ్యం వహిస్తోన్న ములుగు జిల్లాలో. ఇక్కడ కేవలం 10 జెడ్పీటీసీ స్థానాలే ఉన్నాయి. ఇక త్వరలోనే వీటికి ఎన్నికలు నిర్వహించేందుకు రెడీ అవుతున్నారు. అలానే స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా త్వరలోనే నోటిఫికేషన్ విడుదల కానుంది.

# అమెరికా దాడులకు నిరసిస్తూ సీపీఎం నిరసన

హైదరాబాద్

ఇరాన్పై అమెరికా దాడులకు వ్యతిరేకంగా సిపిఎం నేతలు పాతబస్తీ సంతోష్ నగర్ ఐ ఎస్ సదన్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సౌత్ జిల్లా సెక్రెటరీ విఠల్ మాట్లాడుతూ ఆర్థిక సంక్షేమంలో అమెరికా కొట్టు మిట్టు లాడుతుందని ఆర్థిక సంక్షోభానికి బయటపడేందుకు ఇరాన్ పై అమెరికా దాడికి దిగటం హేయమని పేర్కొన్నారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడిని ప్రోత్సహించటం దారుణమన్నారు. ప్రపంచశాంతికి అన్ని దేశాలు కట్టుబడి ఉండాలన్నారు. ఇప్పటి వరకూ భారత్ అవలంబిస్తున్న సంప్రదాయ విదేశాంగ విధానానికి ఇది విరుద్ధమని పేర్కొన్నాయి. అంతేకాకుండా ఇరాన్పై దాడితో ఆయిల్ సంక్షోభం వస్తుందని, దీనివలన దేశ ప్రజలపై భారాలు పడతాయని తెలిపాయి. అందువలన భారత ప్రభుత్వం వెంటనే అమెరికా దాడులను ఖండించాలని కోరాయి.

ఈ కార్యక్రమంలో నేతలు మీనా.అబ్దుల్ లతీఫ్.. మహమ్మద్ జోహెబ్. బాలు నాయక్. సత్తార్ భాయ్ తదితరులు పాల్గొన్నారు

# తల్లిని హతమార్చిన కుమార్తె, ప్రియుడు

మేడ్చల్హైదరాబాద్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి హత్య జరిగింది. ప్రేమకు అడ్డు చెప్పిందనే కారణంతో కన్నతల్లిని పదో తరగతి చదివే కుమార్తె ప్రియుడితో కలిసి హతమార్చింది.విద్యార్థినికి కొన్ని రోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ యువకుడు పరిచయమయ్యాడు. అతడితో ప్రేమాయణం సాగించిన బాలిక ఇంటి నుంచి వెళ్లి పోయింది. తన కుమార్తె కనిపించడం లేదని తల్లి జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.పోలీసులు దర్యాప్తు చేస్తున్న క్రమంలో గత రాత్రి ప్రియుడితో కలిసి బాలిక ఇంటికి వచ్చింది. నిద్రిస్తున్న తల్లి అంజమ్మ గొంతు నులిమి, కర్రతో తలపై కొట్టి చంపినట్టు సమాచారం. ప్రియుడు, అతడి తమ్ముడితో కలిసి బాలిక ఈ దారుణానికి పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. ఘటన అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలికను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు సమాచారం.

# ఆ వ్యాఖ్యలు బీజేపీలో చేరికకు సంకేతాలు కావు : శశిథరూర్

న్యూ ఢిల్లీ జూన్ 24

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శశిథరూర్ మోదీ ప్రభుత్వ అనుకూల వ్యాఖ్యలు చేస్తూ సొంత పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు. తాజాగా మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానాలపై ప్రశంసలు కురిపిస్తూ ఆయన ఓ ఆంగ్ల పత్రికలో రాసిన వ్యాసం చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో ఆయన బీజేపీలో లో చేరడం ఖాయమనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఈ ఊహాగానాలపై తాజాగా థరూర్ స్పందించారు.అది ఆపరేషన్ సింధూర్ విజయాన్ని వివరించిన వ్యాసమని, అన్ని పార్టీల ఐక్యతను అది చెబుతోందని శశిథరూర్ అన్నారు. ఇతర దేశాలతో సంబంధాలు బలపరుచుకోవడంలో ప్రధాని మోదీ శక్తి, చైతన్యం ప్రదర్శించారని తాను చెప్పానని తెలిపారు. ఇది బీజేపీ లేక కాంగ్రెస్ విదేశాంగ విధానాలకు సంబంధించినది కాదు, ఇది భారత విదేశాంగ విధానం గురించి మాత్రమేనని అన్నారు. తాను 11 ఏళ్ల క్రితం పార్లమెంటు విదేశాంగ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు కూడా ఇదే విషయం చెప్పానని గుర్తుచేశారు. తాను ఇలా మాట్లాడటం బీజేపీలో చేరడానికి సంకేతం కాదని, ఇది జాతీయ ఐక్యతకు సంబంధించిందని ఆయన పేర్కొన్నారు.శశిథరూర్ రాసిన వ్యాసాన్ని ప్రధాని కార్యాలయం సోమవారం ఎక్స్‌లో పోస్టు చేసింది. ప్రపంచవ్యాప్తంగా దేశం ఒంటరిగా ఉందంటూ మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానంపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలకు విరుద్ధంగా ఆ వ్యాసంలో థరూర్ అభిప్రాయాలు ఉండటం గమనార్హం.

# భారత్ భూభాగాలను తప్పు చూపించిన కాంగ్రెస్

న్యూఢిల్లీ,జూన్ 24,

ఇటీవల సోషల్ మీడియాలో, ముఖ్యంగా యూట్యూబ్ షార్ట్స్ వీడియోల ద్వారా, భారత రాజకీయ పార్టీలపై భౌగోళిక తప్పిదాలకు సంబంధించిన ఆరోపణలు వైరల్ అవుతున్నాయి. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ భారతదేశ భౌగోళిక సరిహద్దులను తప్పుగా చూపించిందనే విమర్శలను లేవనెత్తుతుంది.సోషల్ మీడియా పోస్టుల ప్రకారం, కాంగ్రెస్ పార్టీ బెలగావి, తెలంగాణలో నిర్వహించిన కార్యక్రమాలలో భారతదేశ భౌగోళిక మ్యాప్‌ను తప్పుగా చిత్రీకరించిందని ఆరోపణలు వచ్చాయి. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ , అక్సాయ్ చిన్ లాంటి ప్రాంతాలను పాకిస్తాన్ లేదా చైనా భాగంగా చూపించినట్లు విమర్శలు ఉన్నాయి. ఈ ఆరోపణలు రాజకీయ ప్రత్యర్థులు, సోషల్ మీడియా వినియోగదారులచే విస్తృతంగా ప్రచారం చేయబడ్డాయి. అయితే, ఈ ఆరోపణలు పూర్తిగా వాస్తవమా లేక రాజకీయ కోణంలో వక్రీకరించబడినవా అనేది తెలియాల్సిన అవసరం ఉంది.భారతదేశ భౌగోళిక సరిహద్దులు రాజకీయంగా సున్నితమైన అంశం. ఈ సమస్యను రాజకీయ పార్టీలు తమ ప్రత్యర్థులపై దాడి చేయడానికి ఉపయోగించడం కొత్తేమీ కాదు. కాంగ్రెస్‌పై వచ్చిన ఈ ఆరోపణలు ఆ పార్టీ జాతీయవాద ఇమేజ్‌ను దెబ్బతీసే ప్రయత్నంగా కనిపిస్తాయి. అటువంటి విమర్శలు సోషల్ మీడియా ద్వారా వేగంగా వ్యాప్తి చెందుతాయి, ముఖ్యంగా యూట్యూబ్ షార్ట్స్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో, ఇవి యువతను త్వరగా ఆకర్షిస్తాయి. ఈ ఆరోపణలు కాంగ్రెస్‌కు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే అవకాశాన్ని కల్పిస్తాయి, ముఖ్యంగా జాతీయ భద్రత, సమగ్రత వంటి .సోషల్ మీడియా, ముఖ్యంగా యూట్యూబ్ షార్ట్స్, రాజకీయ సందేశాలను వేగంగా వ్యాప్తి చేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ వీడియోలు తరచుగా సంక్షిప్తంగా, ఆకర్షణీయంగా ఉంటాయి, కానీ వాటిలోని సమాచారం ఎంతవరకు వాస్తవమో పరిశీలించడం కష్టం. ఎక్స్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో చర్చలు ఈ ఆరోపణలను మరింత ఊతం ఇస్తున్నాయి, కానీ అవి తరచుగా ధృవీకరించని సమాచారంపై ఆధారపడతాయి. ఇటువంటి వివాదాలు రాజకీయ ధ్రువీకరణను పెంచుతాయి. ప్రజలలో తప్పుడు అవగాహనలను సృష్టించే అవకాశం ఉంది.ఈ ఆరోపణలు ఎంతవరకు నిజమో తెలుసుకోవడానికి, కాంగ్రెస్ ఉపయోగించిన మ్యాప్‌ల యొక్క అధికారిక ఆధారాలు, సందర్భాన్ని పరిశీలించాలి. ఒకవేళ తప్పు జరిగి ఉంటే, అది ఉద్దేశపూర్వకమా లేక పొరపాటా అనేది స్పష్టం కావాలి. ఒక ప్రముఖ రాజకీయ పార్టీ భౌగోళిక సరిహద్దుల విషయంలో తప్పు చేసిందనే ఆరోపణ గంభీరమైనది, కానీ దానిని రాజకీయ లాభం కోసం ఉపయోగించడం కూడా సాధారణం. వాస్తవాలు లేకుండా విమర్శలు చేయడం లేదా రక్షణ చేయడం రెండూ సమస్యాత్మకం.

# స్వదేశానికి పెద్ద ఎత్తున ఇండియన్స్

న్యూఢిల్లీ, జైన్ 24, (

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య టెన్షన్లు తగ్గలేదు. 11 రోజులుగా జరుగుతున్న యుద్ధంతో అక్కడి జనజీవనం భయానకంగా మారింది. జెరూసలెం లాంటి కొన్ని నగరాలైతే ఏ క్షణం ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు . ఇటు.. యుద్ధభూమి నుంచి భారత పౌరులను స్వదేశానికి తరలించే ఆపరేషన్ సింధు కొనసాగుతోంది. ఐదు రోజుల్లో ఇరాన్ నుంచి ఎనిమిది విమానాల్లో 1700 మందికి పైగా భారతీయులు స్వదేశానికి చేరుకున్నారు. 162 మంది భారతీయులు ఇజ్రాయెల్ నుంచి జోర్డాన్ సరిహద్దు దాటి వచ్చారు. టెల్‌అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయంనుంచి బస్సుల్లో భారతీయులను జోర్డాన్‌కి తరలిస్తున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానాల్లో స్వదేశానికి తీసుకొస్తున్నారు.అటు.. ఇరాన్ నుంచి ఇజ్రాయిల్ నుంచి సొంత రాష్ట్రాలకు వస్తున్నారు తెలుగువారు. ఇప్పటి వరకు ఇరాన్ నుంచి నలుగురు, ఇజ్రాయెల్ నుంచి ఇద్దరు విద్యార్థులు తిరిగివచ్చారు. ఢిల్లీ నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న విద్యార్దులకు తోడుగా నిలబడి అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నారు తెలంగాణ భవన్ అధికారులు. సోమవారం సాయంత్రం నాలుగున్నరకు 291 మందితో ఒక విమానం, రాత్రి పదకొండున్నరకు 165 మందితో ఒక విమానం ఢిల్లీకి చేరుకున్నాయి. ఇందులో వచ్చే మొత్తం 18 మంది తెలుగు విద్యార్థులను స్వస్థలాలకు పంపేందుకు ఢిల్లీలోని ఏపీ భవన్ ఏర్పాట్లు చేసింది. ఇదిలా ఉంటే బిహార్ శివాన్ జిల్లాకు ఓ కుర్రాడు ఇరాన్‌లో మిస్సయ్యాడు. ఇంజనీరింగ్ చదువుకున్న పాతికేళ్ల సిరాజ్ అలీ అన్సారీ ఒక పెట్రోలియం కంపెనీలో క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్‌గా చేరాడు. జూన్ 9న సౌదీ అరేబియా నుంచి ఇరాన్ చేరుకున్నాడు. జూన్ 17న మధ్యాహ్నం తర్వాత అతడితో కమ్యూనికేషన్ తెగిపోయింది. తమవాడి ఆచూకీ చెప్పాలంటూ భారత ప్రభుత్వానికి వేడుకుంటోంది అతడి కుటుంబం.

# రూ.53 లక్షల ప్రజా ధనం దుర్వినియోగం...

## పని చేయకున్నా చేసినట్లు రికార్డులు ?

సైదాబాద్ఐ ఎస్ సదన్ డివిజన్ లో ఇంజనీరింగ్ అధికారుల అవినీతి మరో సారి వెలుగులోకి వచ్చింది. నెల రోజుల క్రితం డివిజన్ పరిధిలోని సింగరేణి వాంబే కాలనీలో వేయని రోడ్డుకు రూ.10 లక్షలు కాజేసిన వైనం కార్పొరేటర్ జంగం శ్వేతా రెడ్డి వెలుగులోకి తేవడంతో పాటు .కౌన్సిల్ లో ప్రస్తావించడంతో గ్రేటర్ కమిషనర్ విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. కానీ విచారణ సాగుతుండగా తాజాగా మరో అవినీతినిగుర్థించి కార్పొరేటర్ వెలుగులోకి తెచ్చారుడీఎస్ నగర్ లో వరద నీటి కాలువ పనులు నిర్మాణానికి 2021 జూన్లో రూ 90 లక్షల నిధులు మంజూరై టెండర్ పక్రియ పూర్తి చేశారు. కానీ జిహెచ్ ఎంసీ అధికారుల అండతో పనులు ప్రారంభించకుండానే చేసినట్లు అధికారుల తప్పుడు రికార్డులు నమోదు చేశారు.దింతో రూ.53 లక్షలు కాజేసేందుకు పథకం యత్నించారు.కార్పొరేటర్ అధికారుల దృష్టికి తీసుకురావడంతో కాంట్రాక్టర్ కు బిల్లుల చెల్లింపుల నిలిపివేశారు.

# ఆర్ ఆర్ ఆర్ కు గ్రీన్ సిగ్నల్

హైదారాబాద్, జూన్ 24,

హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ) ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ సూపర్ గేమ్ ఛేంజర్‌గా ఈ ప్రాజెక్టును భావిస్తున్నారు. మె?త్తం 350 కి.మీ రహదారిని రెండు భాగాలుగా నిరిస్తున్నారు. ఇప్పటికే ఉత్తర భాగం పనులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. టెండర్లు ఆహ్వానించారు. తాజాగా దక్షిణ భాగపై కీలక అప్డేట్ వచ్చింది. రీజనల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం ఎలైన్‌మెంట్ ప్రతిపాదనలకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రోడ్లు, భవనాల విభాగం రూపొందించిన మూడు ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత, చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201 కిలోమీటర్ల పొడవైన ఎలైన్‌మెంట్‌కు తుది ఆమోదం లభించింది.మంత్రివర్గం ఆమోదించిన దక్షిణ భాగం ఎలైన్‌మెంట్ చౌటుప్పల్ ( ఉమ్మడి నల్గొండ జిల్లా) వద్ద ప్రారంభమై, వివిధ ప్రాంతాల గుండా ప్రయాణించి సంగారెడ్డి జిల్లాలో ముగుస్తుంది. ఈ మార్గం అనేక మండలాలను, గ్రామాలను కలుపుతూ వెళు ్ంది. ఇది భవిష్యత్తులో ఈ ప్రాంతాల్లో అభివృద్ధికి దోహదపడుతుంది. ఉత్తర భాగం ఎలైన్‌మెంట్‌కు ఇప్పటికే ఆమోదం లభించింది. ఇప్పుడు దక్షిణ భాగానికి కూడా గ్రీన్ సిగ్నల్ రావడంతో ఆర్‌ఆర్‌ఆర్ ప్రాజెక్ట్ మరింత వేగవంతం కానుంది. తదుపరి చర్యలుగా భూసేకరణ ప్రక్రియ, ఆఖఖీ తయారీ, నిధుల సమీకరణ వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న ప్రాంతాలు సమగ్రాభివృద్ధి చెందడంతో పాటు, రాష్ట్రంలో రవాణా వ్యవస్థ మరింత పటిష్టమవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. హైదరాబాద్ నగరం చుట్టూ రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి, ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించడానికి రీజనల్ రింగ్ రోడ్డు ఒక కీలక ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్ట్ నగరానికి దూరంగా ఉన్న ప్రాంతాలను కలుపుతూ, వివిధ జాతీయ రహదారులను అనుసంధానిస్తుంది. రీజినల్ రింగు రోడ్డు నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ గుండా వెళ్లకుండానే వివిధ ప్రాంతాల మధ్య ప్రయాణించడం సాధ్యమవుతుంది. ఇది ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. నగరంలోకి వచ్చే భారీ వాహనాల సంఖ్య తగ్గుతుంది, తద్వారా నగరం లోపల ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. రింగ్ రోడ్డు వెంట కొత్త పారిశ్రామిక, వాణిజ్య కేంద్రాల ఏర్పాటుకు అవకాశం లభిస్తుంది

# సింగిల్ నెంబర్ ఫర్ ఆల్ సొల్యూషన్స్...

హైదరాబాద్, జూన్ 24,

తెలంగాణ రాష్ట్రంలో అత్యవసర సేవలను సమగ్రంగా, వేగవంతంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏకీకృత అత్యవసర నంబర్ 112 అమల్లోకి వచ్చింది. ఈ నంబర్ ద్వారా పోలీసు, అగ్నిమాపక, అంబులెన్స్, మహిళలు, పిల్లల భద్రత, విపత్తు నిర్వహణ వంటి అన్ని రకాల అత్యవసర సేవలను ఒకే చోట పొందవచ్చు అత్యవసర సేవల కోసం 100, 101, 108 లాంటి టోల్ ఫ్రీ నంబర్లు అందుబాటులో ఉన్నాయి. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ప్రభుత్వ సేవలు ఇంటి నుంచే పొందే అవకాశం కల్పిస్తున్నాయి. ప్రభుత్వాలు. ఈ క్రమంలో ఏపీ ఫ్రభుత్వం వాట్సాప్ సేవలు అందుబాటులోకి తెచ్చింది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం కొత్త టోల్‌ఫ్రీ నంబర్ అందుబాటులోకి తెచ్చింది.తెలంగాణ రాష్ట్రంలో అత్యవసర సేవలను సమగ్రంగా, వేగవంతంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏకీకృత అత్యవసర నంబర్ 112 అమల్లోకి వచ్చింది. ఈ నంబర్ ద్వారా పోలీసు, అగ్నిమాపక, అంబులెన్స్, మహిళలు, పిల్లల భద్రత, విపత్తు నిర్వహణ వంటి అన్ని రకాల అత్యవసర సేవలను ఒకే చోట పొందవచ్చు.గతంలో పోలీసు (100), అగ్నిమాపక సేవలు (101), అంబులెన్స్ (108), మహిళల భద్రత (181), చైల్డ్ హెల్ప్‌లైన్ (1098), విపత్తు నిర్వహణ (1077) వంటి విభిన్న నంబర్ల ద్వారా అత్యవసర సేవలు అందేవి. ఈ విభిన్న నంబర్లు ప్రజల్లో అయోమయాన్ని సృష్టించేవి. ఈ సమస్యను పరిష్కరించేందుకు, కేంద్ర ప్రభుత్వం ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ (ఇఖీూ) కింద 112 నంబర్‌ను ప్రవేశపెట్టింది. ఈ నంబర్ ద్వారా అన్ని అత్యవసర సేవలను 24చీ7 అందుబాటులో ఉంచారు. హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ుూఎఅఅఅ) నుంచి ఈ సేవలను సమన్వయం చేస్తారు.112 నంబర్‌కు కాల్ చేయగానే, ఉఖూ ఆధారిత ట్రాకింగ్ వ్యవస్థ ద్వారా కాలర్ లొకేషన్‌ను తక్షణమే గుర్తిస్తారు. దీని ద్వారా సమీపంలోని పోలీసు, అగ్నిమాపక, అంబులెన్స్ లేదా ఇతర సేవలను వేగంగా పంపిస్తారు. స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు పవర్ బటన్‌ను మూడు సార్లు వేగంగా నొక్కితే లేదా సాధారణ ఫోన్‌లలో 5 లేదా 9 కీని ఎక్కువసేపు నొక్కితే పానిక్ కాల్ యాక్టివేట్ అవుతుంది. అదనంగా, 112 ఇండియా మొబైల్ యాప్ ద్వారా కూడా అత్యవసర సేవలను పొందవచ్చు, ఇందులో మహిళలు మరియు పిల్లల కోసం 'ాఉఊాజు× ఫీచర్ అందుబాటులో ఉంది, ఇది సమీపంలోని రిజిస్టర్డ్ వాలంటీర్లకు అలర్ట్ పంపుతుంది.

112 నంబర్ ప్రయోజనాలు..

సమన్వయం: బహుళ శాఖల (పోలీసు, అగ్నిమాపక, అంబులెన్స్) మధ్య సమన్వయంతో వేగవంతమైన స్పందన.

సౌలభ్యం: ఒకే నంబర్ ద్వారా అన్ని సేవలు, అయోమయాన్ని తగ్గిస్తుంది.

సాంకేతికత: ఉఖూ ట్రాకింగ్, పానిక్ బటన్, మరియు 112 ఇండియా యాప్ వంటి ఆధునిక సాంకేతికతలు సేవలను సులభతరం చేస్తాయి.

మహిళలు, పిల్లల భద్రత: ాఉఊఇ టీమ్స్, భరోసా సెంటర్లతో ఏకీకరణ ద్వారా మహిళలు, పిల్లలకు ప్రాధాన్య సేవలు.

సవాళ్లు, భద్రతా ఆందోళనలు

ఫోన్ ట్యాపింగ్ కేసు నేపథ్యంలో, 112 వంటి వ్యవస్థలలో సమాచార గోప్యత భద్రత కీలకం. ఉఖూ ట్రాకింగ్, కాల్ డేటా రికార్డింగ్ వంటివి అధికార దుర్వినియోగానికి దారితీయవచ్చు, ముఖ్యంగా సరైన నిఘా, నియంత్రణ లేకపోతే. ఈ వ్యవస్థను పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలి. అదనంగా, ప్రజల్లో 112 నంబర్ గురించి అవగాహన కల్పించేందుకు స్కూళ్లు, కాలేజీలు, సోషల్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు అవసరం.

# ప్రియుడి కోసం తల్లిని చంపిన మైనర్ బాలిక

హైదరాబాద్, జూన్ 24, (

హైదరాబాద్ నగరంలోని జీడిమెట్లలో దారుణం జరిగింది. 10వ తరగతి చదువుతున్న బాలిక ప్రియుడితో కలిసి కన్నతల్లిని చంపేసింది.. మానవ సంబంధాలను ప్రశ్నార్థకం చేసిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్రేమ వ్యవహారం తెలిసి తల్లి మందలించిందన్న కోపంతో తన ప్రియుడు, అతని తమ్ముడుతో కలిసి కూతురు కన్నతల్లినే చంపేసింది.. జీడిమెట్లలోని ఎన్ఎల్‌బీ నగర్‌లో ఈ దారుణ ఘటన జరిగింది. 10వ తరగతి చదువుతున్న తేజశ్రీకి.. నల్లగొండకు చెందిన పగిల్ల శివ (19) అనే యువకుడితో 8 నెలల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమకు దారి తీసుకుంది. డీజే ప్లేయర్ అయిన శివ ? తేజశ్రీ ఫోన్లు, మెసేజ్‌లతో ప్రేమలో మునిగిపోయారు. అయితే.. వీరిద్దరి ప్రేమ వ్యవహారం తల్లికి తెలిసింది. ఈ వయసులో ఇది సరైన పద్ధతి కాదని? బాగా చదువుకోవాలని కూతురిని మందలించింది. తమ ప్రేమకు అడ్డుగా ఉన్న తల్లిని చంపేయాలని డిసైడ్ అయింది. ఈ విషయాన్ని ప్రియుడు శివకు చెప్పింది. ఇద్దరూ కలిసి హత్యకు స్కెచ్ వేశారు. అందుకు శివ తన తమ్ముడు పగిల్లా యశ్వంత్(18) సహాయం తీసుకున్నాడు. ఈ క్రమంలో శివ, యశ్వంత్ ఇంటికి రాగా.. తేజశ్రీ కలిసి ముగ్గురూ కలిసి ఒంటరిగా ఉన్న తల్లిని కిరాతకంగా చంపేసారు. స్థానికుల ఫిర్యాదుతో జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ముగ్గురు నిందితులు పోలీసుల అదుపులో ఉన్నారు.. ఐదు రోజుల క్రితం తేజశ్రీ ప్రియుడితో కలిసి ఇంట్లో నుంచి వెళ్ళిపోయింది.. ఈ క్రమంలోనే.. మైనర్ బాలికతో పాటు ఇద్దరు అబ్బాయిలు నిన్న సాయంత్రం ఇంటికి వచ్చి చున్నీతో ఉరివేసి తలపై బాది అంజలిని హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. చంపిన చున్నీని నిందితుడు నడుముకి కట్టుకొని పోలీస్ స్టేషన్ కు వచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.తేజశ్రీ తల్లి అంజలి తెలంగాణ సాంస్కృతిక సారథిలో ఫోక్ సింగర్‌గా ఉన్నారు. తొర్రూరు దగ్గర ఇనుగుర్తి స్వగ్రామం. కూతురే తల్లిని ఇలా దారుణంగా చంపేయడంతో ఆ కళాబృందంలో సభ్యులంతా ఇప్పుడు షాక్‌లో ఉన్నారు.అంజలి మృతితో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఐదు రోజుల క్రితం తేజశ్రీ ప్రియుడితో కలిసి ఇంట్లో నుంచి వెళ్ళిపోయిందని.. ఈ విషయం గురించి పోలీసులకి ఫిర్యాదు కూడా చేసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. నిన్న సాయంత్రం ఐదు గంటల సమయంలో చిన్న కూతురు లేని సమయంలో పెద్ద కూతురు ప్రియుడుతో కలిసి హత్య చేసినట్లు తెలిపారు. చిన్న కూతురు సమాచారం ఇవ్వడంతో ఈ విషయం తమకు తెలిసినట్లు తెలిపారు.

# బీసీ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్.. విద్యార్దులకు అస్వస్థత

చిత్తూరు

శ్రీకాళహస్తి బిసి బాలుర వసతిగృహంలో ఫుడ్ పాయిజన్ కావడంతో 16 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనారు. చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్కు విద్యార్థులను తరలించారు.

# బండి సంజయ్‌కు సిట్ నోటీసులు - కాంగ్రెస్ రాజకీయ వ్యూహమా?

హైదరాబాద్,జూన్ 24,

ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసుల విచారణ బీఆర్ఎస్ ముఖ్య నేతలనే లక్ష్యంగా చేసుకుని సాగుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే, బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రికి, ఈ కేసును విచారిస్తున్న సిట్ నోటీసులు జారీ చేయడం ఇప్పుడు సంచలనంగా మారింది. గతంలో బండి సంజయ్ స్వయంగా తన ఫోన్‌ను నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ట్యాప్ చేస్తోందని ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో, ఫోన్ ట్యాపింగ్ కేసును



విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం ఈ కేసులో ఆయన్ను బాధితుడిగానూ, ఓ సాక్షిగానూ విచారించాలని సిట్ నిర్ణయించింది. అయితే, ఈ నోటీసులు జారీ వెనుక బలమైన రాజకీయ వ్యూహం కూడా దాగి ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇది పక్కా కాంగ్రెస్ మార్క్ రాజకీయంగా చెబుతున్నారు.కేంద్రమంత్రి బండి సంజయ్‌కు నోటీసులు ఇవ్వడం ద్వారా రెండు రాజకీయ లక్ష్యాలను కాంగ్రెన్ ప్రభుత్వం సాధించేందుకు ఉపయోగపడుతుందని అర్థం అవుతోంది..బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతల ఫోన్లను పెద్ద ఎత్తున ట్యాప్ చేశారన్న ఆరోపణలు బలంగా వచ్చాయి. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సహా, కీలక ప్రతిపక్ష నేతలంతా కేసీఆర్ ప్రభుత్వం తమ ఫోన్లను ట్యాప్ చేస్తోందని ఆరోపించారు. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ విషయంపై సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ విషయంలో విచారణ ప్రారంభించింది. ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది.ఈ కేసులో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావు, ఎస్.ఐ.బీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు, రిటైర్డ్ డీసీపీ రాధా కిషన్ రావు, అదనపు ఎస్పీ భుజంగరావు, అదనపు ఎస్పీ తిరుపతన్నను సిట్ విచారణ చేసింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి జైపాల్ రెడ్డి, వికారాబాద్‌కు చెందిన కాంగ్రెస్ నేత పటోళ్ల మహిపాల్ రెడ్డి సిట్ ఎదుట తమ వాంగ్మూలం ఇచ్చారు. వై.ఎస్ షర్మిళ ఫోన్ కూడా ట్యాప్ అయినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బీజేపీ సీనియర్ నేత, కేంద్రమంత్రి బండి సంజయ్‌కు కూడా సిట్ నోటీసులు జారీ చేసింది. దీని ద్వారా తెలంగాణలో ఉన్న ప్రతిపక్ష నేతలందరి ఫోన్లను అక్రమంగా అధికారంలో ఉన్నప్పుడు ట్యాప్ చేసిందని ప్రజల ముందు చెప్పే ప్రయత్నం ఇది.బండి సంజయ్ పలు మార్లు తన ఫోన్‌ను కేసీఆర్ ప్రభుత్వం ట్యాప్ చేసిందని ప్రతిపక్ష నేతగా చెప్పారు. ఈ విషయంలో బీజేపీని భాగస్వామిగా చేయడం ద్వారా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఈ విషయాన్ని బలంగా ఉపయోగించుకోవడం కాంగ్రెస్ ప్రధాన వ్యూహంగా చెప్పవచ్చు. దీంతోపాటు, బండి సంజయ్ వంటి కీలక నేతల ఫోన్లు ట్యాప్ చేస్తూ ప్రజాస్వామ్య విలువలకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు తిలోదకాలిచ్చారని, నేతల గోప్యతను హరించిన ప్రభుత్వంగా బీఆర్ఎస్‌ను ప్రజల ముందు దోషిగా నిలబెట్టే వ్యూహం ఇందులో దాగి ఉంది. కీలక ప్రతిపక్ష నేతలందరి ఫోన్లు ట్యాప్ చేయడం వెనుక ముఖ్య సూత్రధారులు కేసీఆర్, కేటీఆర్ వంటి ముఖ్య నాయకులే అని చెప్పే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోంది. బండి సంజయ్ లాంటి ముఖ్య నేతలకు నోటీసులు ఇచ్చి ఈ కేసులో సాక్షిగా పిలవడం అంటే బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, కేటీఆర్ వంటి వారిపై చర్యలకు మార్గం సుగమం చేసే వ్యూహంగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లు, ఈ కేసులో కేంద్రమంత్రి బండి సంజయ్‌కు నోటీసులు ఇవ్వడం కేవలం బీఆర్ఎస్‌ను దెబ్బ తీయడం మాత్రమే కాకుండా, బీజేపీని కూడా ఇందులోకి లాగే వ్యూహం కనిపిస్తోంది. గత కొంత కాలంగా బీజేపీ – బీఆర్ఎస్ మధ్య రహస్య స్నేహం దాగి ఉందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ క్రమంలో ఫోన్ ట్యాపింగ్ విషయంలో బండి సంజయ్‌కు నోటీసులు ఇవ్వడం ద్వారా ఈ కేసు ద్వారా బీజేపీ పైన ఒత్తిడి పెంచే వ్యూహం కనిపిస్తోంది.ఫోన్ ట్యాపింగ్ విషయంలో బీజేపీ గట్టిగా మాట్లాడకపోతే, బీజేపీ – బీఆర్ఎస్‌ల మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయని ప్రజల ముందు ఆ పార్టీని ఎండగట్టే అవకాశం కలుగుతుంది. ఒకవేళ బీజేపీ నేతలు గట్టిగా మాట్లాడితే, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, కేటీఆర్ వంటి వారిపై చర్యలు తీసుకునేందుకు కాంగ్రెస్‌కు నైతిక మద్దతు దొరికినట్లు అవుతుంది. కేవలం బీఆర్ఎస్ పై కోపంతో తాము ఈ చర్యలకు దిగలేదని, అటు కాంగ్రెస్–బీజేపీ వంటి ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ చేయడం అతి పెద్ద కుట్రగా అన్ని పార్టీలు భావిస్తున్నాయని చెప్పుకునే అవకాశం కాంగ్రెస్‌కు లభిస్తోంది. ప్రజల్లో ఇది ప్రతీకార కేసుగా కాకుండా, తాము పారదర్శకంగానే ఈ కేసు విచారణ చేపడుతున్నట్లు కాంగ్రెస్ సర్కార్ చెప్పుకునే అవకాశం ఉంది. బీజేపీ నేతలు ఈ కేసులో తీవ్రంగా స్పందించకపోతే మాత్రం, బీఆర్ఎస్ – బీజేపీలు కుమ్మక్కయ్యాయని ప్రజల ముందు చెప్పే అవకాశం కలుగుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, బీజేపీ భుజం మీద తుపాకి పెట్టి బీఆర్ఎస్‌ను కాల్చడం అని చెప్పాలి. రాజకీయంగా బీజేపీ–బీఆర్ఎస్‌లను ఈ వ్యూహంతో డిఫెన్స్‌లోకి నెట్టే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని చెప్పాలి.బీఆర్ఎస్, బీజేపీలను ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు ద్వారా ఇరుకున పెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ లక్ష్యమని తెలుస్తోంది.

# యోగాడే స్ఫూర్తితో ముందుకుసాగుదాం

## -'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

## - ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు ను అందుకున్న వై ఎస్ ఆర్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్.

వై ఎస్ ఆర్ కడప, జూన్ 24(భారత శక్తి) :పొలిటికల్ గవర్నెన్స్ తోనే రాష్ట్రంలో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇందుకోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా అమరావతి సచివాలయం సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'సుపరిపాలన తొలిఅడుగు' కార్యక్రమంలో అంతర్జాతీయ యోగా డే ను విజయవంతం చేసిన సందర్భంగా వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు జిల్లాలో విజయవంతం గా యోగా డే నిర్వహణ లో కనబరిచిన ప్రతిభ కు



అభినందించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

# బుగ్గమఠం భూ వివాదం.. పెద్దిరెడ్డికి సుప్రీంకోర్టులో నిరాశ.

## -హైకోర్టు సింగిల్ జడ్జి ఉత్తర్వులపై స్టేకు సుప్రీంకోర్టు నో




తిరుపతి జిల్లా ప్రతినిధి/ఢిల్లీ, జూన్ 24(భారత శక్తి):- తిరుపతి బుగ్గమఠం భూములకు సంబంధించిన వివాదంలో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సుప్రీంకోర్టులో ఆశించిన ఊరట లభించలేదు. ఈ కేసుకు సంబంధించి ఏపీ హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించాలన్న ఆయన అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ మేరకు జస్టిస్ కేవీ విశ్వనాథన్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే... బుగ్గమఠం భూముల కేసుకు సంబంధించి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం, పిటిషన్‌పై విచారణను ముగిస్తున్నట్లు ప్రకటించింది. ఏపీ హైకోర్టులో ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న రిట్ పిటిషన్‌పై అక్కడి డివిజన్ బెంచ్ తగిన నిర్ణయం తీసుకుంటుందని సుప్రీంకోర్టు సూచించింది. తాము ఈ కేసు యొక్క మెరిట్స్ (విషయాంశాల యోగ్యత) లోకి ప్రవేశించడం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. కేసు పూర్వాపరాలను, చట్టపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని హైకోర్టు మెరిట్స్ ఆధారంగా నిర్ణయం వెలువరిస్తుందని సుప్రీంకోర్టు తెలియజేసింది. అయితే, ఈ రోజు నుంచి రెండు వారాల పాటు ప్రస్తుత యథాతథస్థితిని (స్టేటస్ కో) కొనసాగించాలని ధర్మాసనం ఆదేశించింది. ఆ తర్వాత ఈ వ్యవహారంపై ఎలాంటి నిర్ణయమైనా తీసుకునే పూర్తి స్వేచ్ఛ హైకోర్టుకు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ వివాదంలో తదుపరి చర్యలు ఏపీ హైకోర్టు తీసుకోబోయే నిర్ణయంపై ఆధారపడి ఉంటాయి.

# జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నశా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 24: జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నశా ముక్త్ భారత్ అభియాన్ వారం రోజుల కార్యక్రమాలలో భాగంగా మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ హాజరు అయి మొక్కలు నాటడం జరిగినది, అదనపు కలెక్టర్ వి.విక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చంధర్ నాయక్ కూడా కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగినది.

అదే విధంగా ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో భాగంగా జిల్లా సంక్షేమ ఆధికారి మాట్లాడుతూ, విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లా సంక్షేమ శాఖ పనిచేస్తుందని అన్నారు.

తదంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగినది. తరువాత కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఏ. ప్రమీల,సూపరింటెండెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంధి పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులకు నాణ్యమైన పరిష్కారం అందించండి: డిఆర్వో విశ్వేశ్వర నాయుడు

వైయస్సార్ కడప జిల్లా,జూన్ 24(భారత శక్తి) : పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం అందించాలని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని సభా భవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఆర్వో విశ్వేశ్వర నాయుడు తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్వో విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని పిర్యాదులు..వేంపల్లి మండలానికి చెందిన గంగాదేవి మాకు 0.44 సెంట్లు భూమి ఉండగా ఆన్లైన్లో నాలుగు ఎకరాల భూమిగా చూపించడంతో తన కూతురుకి తల్లికి వందనం పథకం రాలేదని ఆన్లైన్లో భూమి వివరాలు సరిగ్గా నమోదు చేసి తల్లికి వందనం పథకం మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు. ఎర్రగుంట్ల మండలం కలమల్ల గ్రామానికి చెందిన పావని అనే



మహిళ నాకు రెండు కళ్ళు కనపడవని ఆధార్ లింక్ లో సదరం సర్టిఫికెట్ ఉన్నట్లు చూపిస్తోందని తప్పుగా నమోదైన ఆధార్ లింకు వివరాలను తొలగించి సదరం సర్టిఫికెట్ జారీ చేయగలరని అర్జీ సమర్పించారు.మైదుకూరు మండలానికి చెందిన సిద్ధారెడ్డి తన భూమి చుక్కల భూమిగా నమోదు చేశారని, ఆన్లైన్లో ఆ భూమిని తన పేరు పైకి ఎక్కించి భూ సమస్యను పరిష్కరించాలని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీ సమర్పించారుఈ కార్యక్రమంలో ఎస్డీసీ వెంకటపతి, జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రహిత సమాజ నిర్మాణమే మనందరి లక్ష్యం: మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్

## - యాంటీ-డ్రగ్ అవేర్నెస్ వారోత్సవాలలో భాగంగా మందమర్రిలో విద్యార్థులకు దిశానిర్దేశం

మందమర్రి, జూన్ 24 (భారత శక్తి ): యాంటీ-డ్రగ్ అవేర్నెస్ వారోత్సవాలలో భాగంగా మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన పలు కార్యక్రమాలకు మంచిర్యాల జిల్లా డెప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) ఏ. భాస్కర్, ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్లో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో డీసీపీ మాట్లాడుతూ, "విద్యార్థి దశ మీ జీవితానికి అత్యంత కీలకమైన పునాది. ఈ సమయంలో తెలియని ఆకర్షణలకు లోనై గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకారమయమవుతుంది .ఇది కేవలం మీ ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, మీ కుటుంబాన్ని, మీ కలలను కూడా నాశనం చేస్తుంది. పోలీసులు మీ శ్రేయోభిలాషులు. ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ చాలా కఠినమైనది, ఒకసారి ఈ కేసులో చిక్కుకుంటే జీవితాంతం దాని పర్యవసానాలు అనుభవించాల్సి వస్తుంది. కాబట్టి, మీరంతా చైతన్యవంతులై, మీ స్నేహితులను కూడా ఈ వ్యసనం వైపు వెళ్లకుండా కాపాడాలి" అనితెలిపారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా, గంజాయి దుష్ప్రభావాలను కళ్ళకు కట్టినట్లు చూపే దృశ్యరూపక వీడియోలను ప్రదర్శించి, వారిలో బలమైన అవగాహన కల్పించారు.పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక చైతన్యం పెంపొందించుకోవాలి అని తెలిపారు మంచిర్యాల జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు పోలీస్ శాఖ అహర్నిశలు శ్రమిస్తోందని, ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన



కల్పించేందుకు ప్రతిరోజూ వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని డీసీపీ తెలిపారు. ప్రజల చైతన్యం, సహకారంతోనే గంజాయిని పూర్తిగా నిర్మూలించగలమని, తద్వారా నేరరహిత సమాజాన్ని స్థాపించగలమని ఆయన గట్టిగా విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ శశిధర్ రెడ్డి, మందమర్రి తహసిల్దార్ శ్రీ సతీష్ కుమార్, మందమర్రి ఎంపీడీవో, కస్తూర్బా స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్, కస్తూర్బా, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్, మందమర్రి ఎస్సై శ్రీ రాజశేఖర్, అదనపు ఎస్ఐ శ్రీ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా సామ్రాజ్యవాద దాడిని ఖండించండి : సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 24: ఇరాన్ దేశంపై అమెరికా సామ్రాజ్యవాదులు చేసిన దాడిని ప్రపంచ ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులకు నిరసనగా ఈరోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఎదురుగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో అమెరికన్ సామ్రాజ్యవాద దేశ అధ్యక్షుడి దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతూ, ప్రపంచ మార్కెట్ ను జయించటం కోసం అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ తొత్తు ప్రభుత్వాలను ఆసరా చేసుకుని మిగతా ప్రపంచ దేశాలపై దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఆసియా ఖండంలో పట్టు సాధించడం కోసం ఇజ్రాయిల్ పాకిస్తాన్ దక్షిణ కొరియాలను స్థావరాలుగా ఏర్పరచుకొని తనను ఎదిరించిన దేశాలపై యుద్ధాలు చేస్తుంది అని అన్నారు. ఒక కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చుకగా చేసి ప్రచారం చేయాలనే సామెత అన్నట్టు ఈ సామెత ఆధారంగా అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ వద్ద అనుబాంబులు ఉన్నాయంటూ గత కొంతకాలంగా గోబెల్ ప్రచారం చేస్తూ ఇప్పుడు దాడులకు దిగారని ఆరోపించారు. అమెరికాను సామ్రాజ్యవాదులకు ఇది వెన్నుతో పెట్టిన విద్య అని గతంలో సద్దాం హుస్సేన్ తదితరులు అందర్నీ కూడా ఈ విధంగా ప్రచారం చేసి చంపాలని కుట్రలు చేసింది. అనుభవములు ఉంటే యుద్ధాలు చేయాలనుకుంటే మరి ప్రస్తుతం పాకిస్తాన్ దగ్గర 100ల కొద్దీ అనుబాంబులు ఉన్నాయని అమెరికానే చెప్పింది కదా మరి వారి మీద ఎందుకు యుద్ధం చేయటం లేదని ప్రశ్నించారు. అమెరికా అగ్రారాజ్యమైన దేశం అమెరికా చిన్న చిన్న దేశాలను విచ్ఛిన్నకరులుగా చేసి తన చెప్పు చేతుల్లో రాని దేశాలపై బాంబులతో యుద్ధం చేసి బెదిరింపులకు దిగుతా ఉంది, చిన్న దేశాలకు ఈ విధంగా బెదిరిస్తుంది. మరి ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏది అనుకుంటాడో ఆ దేశం మీద దండయాత్ర చేయాలంటే ఆ దేశాన్ని నాశనం చేసేదాకా తన పంతం దక్కించుకుంటాడు. ఈ రకమైన దాడులను ప్రజాస్వామికవాదులు ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఏ. ప్రకాష్, జి. పరమేష్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు జి. సురేష్ టి యు సి ఐ జిల్లా కార్యదర్శి అనీష్ నాయకులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి పట్టణంలో నూతనంగా నిర్మించిన టిజీఎస్ఆర్టీసి బస్ స్టాండ్ ను ప్రారంభించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 24: 4 కోట్ల 50 లక్షల రూపాయల ఎస్ డి ఎఫ్ నిధులతో ఎల్లారెడ్డి పట్టణంలో నూతనంగా నిర్మించిన టిజీఎస్ఆర్టీసి బస్ స్టాండ్ ను ప్రారంభించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్, జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మి కాంతారావు, జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, ఎస్పీ రజేష్ చంద్ర, ఇడి టిజిఎస్ఆర్టిసి కరీంనగర్ సాల్మన్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుని కూతురు రిసెప్షన్


## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి,ఆశీర్వదించిన ప్రముఖులు.

వేములవాడ,జూన్ 24, (భారత శక్తి) : కరీంనగర్ పట్టణానికి చెందిన న్యాయవాది అఫ్రోజ్ యస్దాని రిసెప్షన్ (వలీమా) ప్రముఖ వ్యాపారవేత్త,సీనియర్ పాత్రికేయులు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్ పాషా చిన్న కుమార్తెతో ఘనంగా జరిగింది. కరీంనగర్ పట్టణంలోని ఐబీఏ గార్డెన్స్ లో జరిగిన రిసెప్షన్ వేడుకలకు మాజీ శాసనసభ్యులు సుంక రవి శంకర్ , జిల్లా వైద్యాధికారి మహేష్ రావు, ప్రముఖ వ్యాపారవేత్తలు సయ్యద్ కౌసర్, సయ్యద్ ఆబీద్ లతోపాటు పెద్ద సంఖ్యలో న్యాయవాదులు, జర్నలిస్టులు, వైద్యులు,పోలీసు



అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ డిక్షనరీలను పంపిణీ.



వేములవాడ,జూన్ 24 (భారత శక్తి ) : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ప్రాథమిక పాఠశాల చీరలవంచ, లలో ఐదవ తరగతి,ఆరవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్, గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు మానవాడ శంకర్ ఇంగ్లీష్ గ్రామర్ డిక్షనరీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ అర్బన్ ఎంఈఓ బన్నాజ్ విచ్చేశారు. ఈ సందర్భంగాఎంఈఓ బన్నాజ్ మాట్లాడుతూ గ్రామర్ బుక్కులు డిక్షనరీలను ఉపయోగించుకొని బాగా చదువుకొని ఉన్నత స్థాయిలోకి రావాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచమ లో మనం ముందుకు వెళ్లాలంటే ఇంగ్లీష్ భాష అవసరం కాబట్టి విద్యార్థిని విద్యార్థులు అందరూ ఇంగ్లీష్ ను సక్రమంగా నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రంగు రాములు, మాజీ ఎంపీటీసీ వనపర్తి దేవరాజ్, ఆర్ అండ్ ఆర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అవధూత మహేందర్, ఉపాధ్యాయులు పి.టి శ్రీనివాస్, వినయ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు , విద్యార్థిని, విద్యార్థులు విద్యార్థులు తో పాటు తదితరులు ఉన్నారు.

# మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## -భూ నిర్వాసితులతో చర్చలు జరపాలి



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి), జూన్ 24:మున్నేరు నది కిరువైపులా చేపట్టిన రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతి, భూ నిర్వాసితులకు పోలేపల్లి వద్ద కేటాయించనున్న ప్రభుత్వ స్థలాన్ని మంగళ వారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ కరుణగిరి, రాజీవ్ గృహకల్ప, పోలేపల్లి వద్ద క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రిటైనింగ్ వాల్, డ్రెయిన్, రోడ్డు నిర్మాణాలు, పరిహార భూమి అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎర్త్ వర్క్ 41 శాతానికి పైగా, సిమెంట్ కాంక్రీట్ పనులు 32 శాతం మేర పూర్తయినట్లు, నగరం నుండి వివిధ డ్రెయిన్ల నుండి వచ్చే వరద నీరు నిర్వహణ గురించి, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి చర్యల గురించి అధికారులు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నదికి ఇరువైపులా ఎనిమిదిన్నర కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలో మీటర్లు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని, దీని కోసం 138 ఎకరాల పట్టా భూమి సేకరించాల్సి ఉందని తెలిపారు. ప్రభుత్వ భూమి, అభ్యంతరం లేని చోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో అందుబాటులో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు 300 ఎకరాల ప్రభుత్వ భూమిని అన్ని విధాల అభివృద్ధి చేసి, భూ నిర్వాసితులకు పరిహారంగా అందించేలా ఒప్పించాలని కలెక్టర్ అన్నారు. పరిహారంగా ఇవ్వనున్న భూమిని చదును చేసి, ప్లాట్లుగా విభజించి, రోడ్లు, ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాల కల్పన చేసి, భూ విలువ గురించి భూ నిర్వాసితులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటి వరకు 70 ఎకరాల వరకు భూములు ఇవ్వడానికి పట్టాదారులు ఒప్పుకున్నట్లు, మిగతా వారితో చర్చలు జరిపి ఒప్పించాలని కలెక్టర్ తెలిపారు.మున్నేరు వరదలతో నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మున్నేరు వరదలకు పై నుండి వచ్చే ఆకేరు తదితర నీటి మట్టాలను, ప్రవాహ ఉధృతులను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో జలాశయాలు, నదుల నీటి మట్టాలపై ప్రతిరోజు నివేదిక ఇవ్వాలని, ప్రమాద స్థాయినీ ముందస్తుగానే సమాచారం ఇచ్చినచో, ప్రభావిత ప్రాంతాల ప్రజల తరలింపు ప్రక్రియతో నష్టం జరగకుండా చర్యలు చేపట్టవచ్చని కలెక్టర్ అన్నారు. ఇరిగేషన్ అధికారులు ఈ దిశగా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ అనన్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహశీల్దార్లు సైదులు, రాంప్రసాద్, ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పంచాయతీ ల కోసం పారిశుధ్ధ్య పనులు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.



ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 24 (భారత శక్తి) : ఎస్ ఎస్ జి సర్వేకు సంబంధించిన ఉత్తమ గ్రామపంచాయతీలుగా గుర్తింపు పొందడానికి గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టడమే కాకుండా వంద శాతం మరుగుదొడ్లనుప్రజలు వినియోగించుకునేలా గ్రామపంచాయతీ సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ సంపత్ రావుతో కలిసి స్వచ్ సర్వేక్షన్ 2025 వాల్ పోస్టర్లనుఆవిష్కరించి, గ్రామ పంచాయతీ సెక్రటరీలకు అవగాహన సదస్సు నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. ఎస్ ఎస్ జి 2025 గాను వెయ్యి మార్కులకు 5 వందల40 మార్కులు సాధించడానికి ఎంపీడీవోలు, ఎంఈఓ లు, గ్రామ కార్యదర్శులు ప్రతి గ్రామంలో వంద శాతం మరుగుదొడ్లు ఉండేటట్లు చూడాలని, ప్రతి గ్రామాన్ని, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రజలు సంచరించే ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రతి చోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలను చైతన్యం చేయడానికి గోడలపై వాల్ పెయింట్ వేయించాలని ఆదేశించారు. ఎస్ఎస్ జి 2025 సర్వే పురస్కరించుకొని జిల్లాలకు ర్యాంకింగ్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి గ్రామాన్ని మంచి పరిశుభ్రతను పాటించే విధంగా కృషి చేస్తూ అవార్డు పొందేలా చొరవ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ దేవరాజు, డిప్యూటీ సి ఈ ఓ రాజు, ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండి,ఉజ్వల భవిష్యత్ వైపు నడవాలి: ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి




వేములవాడ,జూన్ 24 (భారత శక్తి) : విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని వేములవాడ ఏ.ఎస్పి శేషాద్రిని రెడ్డి సూచించారు. "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో వారు నిర్వహిస్తున్న డ్రగ్ అవర్నెస్ వీక్ ను పురస్కరించుకొని మంగళవారం వేములవాడ పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపులే గురుకుల విద్యా సంస్థ(బాలురు),మైనార్టీ గురుకుల విద్యా సంస్థ(బాలురు)లో వేములవాడ సబ్ డివిజన్ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జిల్లా బాలల సంక్షేమ శాఖ అధికారులతో కలిసి మాదకద్రవ్యాల నివారణపై, వాటి వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరి ఆరోగ్యకర జీవితానికి స్మోకింగ్ వద్దు, మద్యపానం వద్దు,మాదక ద్రవ్యాలు వద్దు అనే నినాదంతో మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని అధ్యాపకులకు సూచించారు. పాఠశాలలో ఏమైనా డ్రగ్స్, గంజాయి వంటి ఆనవాళ్ళు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు.సమాజ వినాశనానికి దారి తీసే మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలనీ పిలుపునిచ్చారు.

# మాదక ద్రవ్యాలకు యువత బానిస కాకూడదు: అదనపు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి, జూన్ 24 (భారత శక్తి): అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం వారోత్సవాలలో భాగంగా మిషన్ పరివర్తన నష ముక్త్ భారత్ మరియు మహిళా శిశు దివ్యాంగులు మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు అదనపు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కళాశాల విద్యార్థులతో కలిసి వెలుగు కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. భారతదేశాన్ని నశా ముక్త భారత్ గా నిర్మించాలని, యువత చెడు అలవాట్లకు బానిస కాకూడదని డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరినారు మత్తు పదార్థాలకు బానిసై చదువులు పాడు చేసుకోవద్దని ఉన్నత చదువులు చదువుతూ యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను కోరారు అనంతరం విద్యార్థులతో నష ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి మున్సిపల్ కమిషనర్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, జిల్లా పోలీసు అధికారులు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, జిల్లా మహిళా సాధికారత సమన్వయకర్త పల్లవి, జెండర్ స్పెషలిస్ట్ విశాల, నష ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా సహిష్ట, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 54పాతబస్తీ ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారిన స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం

హైదరాబాద్

మలక్పేట్ నియోజకవర్గం సైదాబాద్ ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులు స్థానిక ప్రజలకు శాపంగా మారింది. రెండేళ్ల కాల వ్యవధిలో పూర్తి కావలసిన సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులు ఐదేళ్లు కావస్తున్న ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రజల టాపిక్ సమస్యల పరిష్కారం కోసం నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు ఏళ్ల పాటు సాగుతూ ప్రజలకు మరిన్ని ట్రాఫిక్ కష్టాలను మిగులుస్తుంది.దాంతో అధికారుల తీరు కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడిన చందంగా తయారయింది. 2020 జూలైలో అప్పటి రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఇక్కడ నిర్మాణ పనులు ప్రారంభించారు. రెండేళ్లలో నిర్మాణం పూర్తవుతుందని ఆయన అప్పుడే బహిరంగంగానే ప్రకటించారు.

# వన మహోత్సవం సందర్భంగా బ్లాక్ ప్లాంటేషన్ క్రింద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




ఖమ్మం ప్రతినిది (భారత శక్తి), జూన్ 24:వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బ్లాక్ ప్లాంటేషన్ క్రింద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్లు, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, టీబీ ముక్త్ భారత్, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ లతో సీ.ఎస్., అటవీ పర్యావరణ శాఖ మంత్రి చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సి.ఎస్. మాట్లాడుతూ పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు పూర్తి అయ్యేటట్లు చూడాలని అన్నారు. జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై సమీక్షించాలని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి నియంత్రించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జూన్ 21 నాటికి రెవెన్యూ సదస్సులను పూర్తి చేసుకున్నామని, ఖమ్మం జిల్లాలో 73 వేల 463 దరఖాస్తులను స్వీకరించామని అన్నారు. దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసి నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.గత 3 సంవత్సరాల పాటు సీజనల్ వ్యాధులు వచ్చిన ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా ఖమ్మం జిల్లాలో అమలు అవుతుందని అన్నారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా మొబైల్ టీం పెంచి త్వరితగతిన అవసరమైన వారికి పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. వైద్య కళాశాలకు సంబంధించి మెడికల్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టి ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటే ప్రతి మొక్క జియో టాగింగ్ చేసి ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రఘునాథ పాలెం, తిరుమలాయపాలెం మండలాలలో 15 ఎకరాల ఖాళీ స్థలంలో బ్లాక్ ప్లాంటేషన్ క్రింద మియావాకి విధానంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ లో అవసరమైన మొక్కలు నాటేందుకు గుంతల తవ్వకం ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని, మధ్యలో వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేయాలని, అర్బన్ పార్క్ లాగా తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం సంబంధించిన రిపోర్ట్ పకడ్బందిగా అందించాలని అన్నారు. వైరల్ ఫీవర్ ఉన్న ప్రతి ఒక్కరికీ తప్పని సరిగా డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రతి రోజు ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయో ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి కూడా పక్కా సమాచారం అందేలా ఆదేశాలు జారీ చేయాలని, ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా జరగాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ లో నిర్దేశిత లక్ష్యం ప్రకారం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డీపీఓ ఆశాలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఈ.డి. హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ లు నరసింహా రావు, రాజేందర్ గౌడ్, హార్టికల్చర్ అధికారిణి అనిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబి బ్యాంకు పురోభివృద్ధికి, సహకారం అందిస్తా:టీజీ క్యాబ్ ఛైర్మన్ రవీందర్ రావు.



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)జూన్24:వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మహా జన సభలో తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ రవీందర్ రావు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగామాట్లాడుతూ..బ్యాంకు పరిపాలన నివేదిక, ఆర్థిక సంవత్సరము 2025-26 నకు జారీ చేయబడిన ఆడిట్ సర్టిఫికెట్, బ్యాంకు యొక్క జమ, ఖర్చు, లాభనష్టాలు మరియు ఆస్తులు అప్పుల మహాజన సభ ముందు ప్రవేశపెట్టడం జరిగిందిఈ బ్యాంకు తన 32 శాఖల ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల,చేనేత సహకార సంఘల మరియు ఇతర సహకార సంఘాలలోని సభ్యులకు బ్యాంకు ఖాతాదారులకు ఉచితమైన బ్యాంకులు సేవలు అందిస్తున్నాం.కేవలం వ్యవసాయ రుణములె కాక ఇతర వాణిజ్య బ్యాంకులకు దీటుగా అన్ని రకంగా రుణ సేవలు అందిస్తున్నామనీ, డిపాజిట్ల మీద ఇతర బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీలు చెల్లిస్తున్నాం.మీ అందరి సహకారంతో ఆర్థిక సంవత్సరంలో మన బ్యాంకు 2230.56 వ్యాపార టర్నోవర్,డిపాజిట్లపై 595.77 కోట్లు, లోన్లపై 1634.79 కోట్ల టర్నోవర్ దాటిన సందర్భంగా మీ అందరికీ మన బ్యాంకు తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

ఎన్ పి ఏ కూడా 2.21% నకు తగ్గించబడింది.నాబార్డ్ వారి ర్యాంకింగ్ లో " ఎం" క్యాటగిరిగా ఏకైక డిసిసిబి గా మన బ్యాంకు నిలిచింది. దేశ వ్యాప్తంగా 30 సంఘాలకు పాక్స్ యాక్సిలేటర్ పథకం ద్వారా ఎంపికైన సంఘాలలో మన జిల్లా నుండి నందనం,నల్లబెల్లి,మహబూబాబాద్, దనసరి సంఘాలు ఎల్పిజి డిస్ట్రిబ్యూషన్ కొరకు ఎంపిక అవడం గర్వకారణం.వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు రైతులకు, వ్యవసాయ అనుబంధ రంగాలకు అందించిన ఆర్థిక సేవలు,క్వాలిటీ మేనేజ్మెంట్ సిస్టమ్ ను గుర్తించి ఐఎస్ఓ 9001సర్టిఫికెట్ ఈ సంవత్సరం మన బ్యాంకుకి అందించడం జరిగింది.2230 కోట్లకు ఉన్న టర్నోవర్ నీ ఈ ఆర్థిక సంవత్సరం లో 2600 కోట్లకు లక్ష్యంగా పెట్టుకోవడంజరిగింది.అంతర్జాతీయ సహకార సంవత్సరం లో భాగంగా ఈ బ్యాంకు ద్వారా రైతులకు అన్ని విధాల సర్వీసులు అందించడంలో ఎల్లపుడు అందుబాటులో ఉంటామని తెలిపారు.ఈ సమావేశంలో సీఐఓ వజీర్ సుల్తాన్,బ్యాంక్ వైస్ ఛైర్మన్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి, డైరెక్టర్లు సంపెల్లి నర్సింగరావు, కంది శ్రీనివాస్ రెడ్డి,కక్కిరాల హరిప్రసాద్,చెట్టుపల్లి మురళీధర్,గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి,దొంగల రమేష్ ,మాడుగుల రమేష్ ,ఎర్రబెల్లిగోపాలరావు,

పోలిపాకశ్రీనివాస్,జగన్మోహన్,ఎలుగం రవి రాజా ప్రొఫెషనల్ డైరెక్టర్ లు కేసరేందర్,ప్రదీప్కుమార్,నాబార్డ్ డీడీ ఏం చంద్ర శేఖర్, మార్క్ ఫెడ్ ఛైర్మన్ రంగా రావు,డిసిఓలు సంజీవ రెడ్డి,నీరజ,వెంకటేశ్వర రావు,రాజేందర్ రెడ్డి, వాల్య నాయక్ , సర్దార్ సింగ్, నాగేశ్వర రావు,డీజీఎం అశోక్,నాబార్డ్ చంద్ర శేఖర్,టీజీ క్యాబ్ జిఎం సుజాత,జిఎంలు ఉషాశ్రీ, పద్మావతి డిజీఎంఅశోక్,ఏజిఏంలు,మధు,గొట్టం స్రవంతి,గంప స్రవంతి,రాజు,కృష్ణ మోహన్,ఉమ్మడి జిల్లా పాక్స్ ఛైర్మన్లు,వివిధ శాఖల అధికారులు,ఉద్యోగస్తుల పాల్గొన్నారు.

# వేములవాడలో రైతు భరోసా సంబరాలు

## పాలకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



వేములవాడ, జూన్ 24 (భారత శక్తి) : తెలంగాణ రాష్ట్రంలోని పండించే రైతులందరికీ రైతు భరోసా నిధులు జమ కావడంతో రాష్ట్ర పీసీసీ పిలుపు మేరకు వేములవాడ పట్టణ, అర్బన్,రూరల్ మండలాల కాంగ్రెస్ పార్టీ నేతలు పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్,రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వకుళభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రొండి రాజు, వైస్ ఛైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ రూరల్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన అందరూ బాధ్యతగా తీసుకోవాలి: అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు






ఖమ్మం ప్రతినిది (భారత శక్తి), జూన్ 24:అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్, ఇందిరా నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో స్లోగన్ రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. నినాద రచన పోటీలలో ప్రతిభ చూపిన విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ మత్తు పదార్థాలు అలవాటుపడి యువత తమ మేధాశక్తిని వృథా చేసుకోకూడదన్నారు. డ్రగ్స్ ఒకసారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజా యి, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్గా ఎంచుకుంటోందని, దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారని ఆయన అన్నారు. సహనం కోల్పోయి ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాలాంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. స్కూళ్లు, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో టీ జి ఏ ఎన్ బి డి ఎస్పీ శ్రీధర్,సి ఐ విజయ్, ఖమ్మం అర్బన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, జూన్ 24: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య అన్నారు.మంగళవారం కలెక్టరేట్లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనంహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ఎరువుల లభ్యత, ఆయిల్ ఫామ్ పంటల సాగు పెంపు, సీజనల్ వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై కలెక్టర్ జిల్లా అధికారులకు సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన నిర్దిష్ట లక్ష్యాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. మన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటడం కాదు నాటిన మొక్కలు సంరక్షణ కోసం నిర్దిష్ట ప్రణాళికతో ఆయా శాఖల అధికారులు సిబ్బంది ముందుకు వెళ్లాలన్నారు. మన మహోత్సవం కార్యక్రమంలో దాటిన ప్రతి మొక్కకు జియో టాకింగ్ కార్యక్రమం చేపట్టాలని అధికారులకు సూచించారు.జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని అధికారుల కోసం సూచించారు.ఇండ్ల నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారులకు వారి ఇంటి నిర్మాణం స్థాయిని అనుసరించి పెట్టవెంటనే బిల్లులు మంజూర ఎలా గృహ నిర్మాణ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి మున్సిపాలిటీలో నూతనంగా మరో 500 మంది నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే లబ్ధిదారుల సహకారంతో పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత వానకాలం సీజన్లో జిల్లాలో రైతులకు ఎక్కడ ఎరువుల కొరత రాకుండా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు రైతులకు అవసరాలకు అనుగుణంగా ఎరువులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని డీలర్ల వద్ద ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల వద్ద డీసీఎంఎస్ ఎరువుల విక్రయ కేంద్రాలలో ఎరువుల నిల్వలు ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులు నిరంతరం ఎరువుల సరఫరా పై నిగ ఉంచడంతోపాటు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఎరువులు పక్కదారి పట్టకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఆయిల్ ఫాం పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించడంతోపాటు ఆయిల్ ఫామ్ సాగు పెంపు కోసం చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం సీజన్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలని ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే ను సమర్థవంతంగా అమలు చేయాలని క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఏరియా ఆసుపత్రులలో జిల్లా ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో భూభారతి కార్యక్రమంలో భాగంగా గ్రామాలలోని నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో ౹13,888౹ దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ దరఖాస్తులను ఆన్లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నూతన రెవెన్యూ చట్టం భూభారతి ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి న్యాయమైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు ప్రతి దరఖాస్తు పూర్తి వివరాలతో ఫైళ్లను సిద్ధం చేయాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీధర్, పిడి డిఆర్డిఏ జ్యోతి, పిడి హౌసింగ్ చలపతిరావు, శాఖల అధికారులు, ఇబ్బంది ఉన్నారు.

# మందమర్రి టిడిపి పార్టీ ఆధ్వర్యం లో పోస్ట్ కార్డ్ ఉద్యమం

మందమర్రి, జూన్ 24 (బారత శక్తి): మందమర్రి మనుగడ కోసం శ్రావణ పెల్లీ ప్రాంతంలో రెండు భూగర్భగనులను వెంటనే ప్రారంభించాలని. తెలంగాణ రాష్ట్ర బొగ్గు గనుల. డైరెక్టర్.సీ అండ్ ఎండి బలరాం నాయక్ కి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు చేయడం జరిగింది మందమరి ప్రెస్ క్లబ్ లో టీడీపీ పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్ మాట్లాడుతూ గతంలో 8 బొగ్గు గనులు నడిచే సమయంలో 6000 మంది సింగరేణి కార్మికులు ఈ ప్రాంతంలో పనిచేస్తే ప్రతి కార్మికుని పై.చేతివృత్తులు దుకాణదారులు ప్రైవేట్ స్కూల్స్ కులవృత్తులు చేసుకునేవారు వీరందరూ సింగరేణి ఉద్యోగులపై ఆధారపడి. కార్మికుల పిల్లలతో పాటు వారి పిల్లలను కూడా చదివించుకుంటూ గౌరవంగా జీవించేవారు కానీ ఇక్కడ సింగరేణి సంస్థ భూగర్భ గనులపై దృష్టి పెట్టకపోవడంతో. కేవలం కేకే 5,కాసిపేట 1. కాసిపేట 2 బొగ్గు గనులు మనగడ ఉండడంతో ఇక్కడ. వివిధ చేతి వృత్తుల వారు వ్యాపారస్తులు ప్రైవేట్ స్కూల్స్ భవన కార్మికులు.

చాకలి మంగలి దర్జీ.వివిధ కులవృత్తుల వారు ఇక్కడ పనులు దొరకకపోవడంతో హైదరాబాద్.కు వలస వెళ్లే పరిస్థితి ఉత్పన్నమైనది కావున తెలంగాణ రాష్ట్ర బొగ్గు గనుల సి అండ్ ఎం డి డైరెక్టర్ బలరాం నాయక్ కి పోస్ట్ కార్డు తో పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా సింగరేణి కార్యాలయానికి పంపిస్తూ ఉద్యమాన్ని తెలియజేస్తున్నము. ఈ సందర్భంగా మందమర్రి పరిసర ప్రాంత ప్రజలు రాజకీయ నాయకులు కార్మిక సంఘాలు. కుల సంఘాలు



వ్యాపారస్తులు. మేధావులు పాత్రికేయులు.విద్యార్థులు మహిళలు ఈ పోరాటంలో తమ వంతు పాత్ర పోషించి ఒక పోస్ట్ కార్డు ద్వారా ఉద్యమం చేసి మన ప్రాంతంలో రెండు బొగ్గు గనులను ఏర్పాటు చేపించుకునే విధంగా.సింగరేణి పై ఒత్తిడి తేవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు ఆర్ జయ సుకన్య పట్టణ ప్రధాన కార్యదర్శి కారం రాజు, మహిళా ప్రధాన కార్యదర్శి జూపాక సంధ్య,సామ నాగేష్ రెడ్డి, సత్యనారాయణ, రంగనాథ్,చాట్లపల్లి రాజేష్, జ్యోతి,సామ కవిత,ముల్కల భాగ్యలక్ష్మి, భారతి,అరుణ,నన రమాదేవి,మమత దేవి,నరసమ్మ, సమ్మక్క,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# 26% సుంకం భరించాల్సిందేనా?

అమెరికాతో మనదేశం జులై 9లోపు కుదుర్చుకోవాలనుకుంటున్న వాణిజ్య ఒప్పందంపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. మొక్కజొన్న, సోయాబీన్ వంటి తమ వ్యవసాయ ఉత్పత్తులపై తక్కువ సుంకం ఉండాలంటున్న అమెరికా కోరికను భారత్ మన్నించలేకపోతోంది. జన్యు మార్పిడి (జీఎం) ఆహారం వల్ల రైతులపై, ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని మనదేశం ఆందోళన చెందుతుండడమే ఇందుకు కారణం. ఇరుదేశాల చర్చలకు



ఈ అంశాలే అడ్డంకులు అవుతున్నాయని ఒక ఆంగ్ల వార్తా సంస్థ పేర్కొంది.

ఒప్పందం కుదరకపోతే

'జులై 9 లోగా మధ్యంతర ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరు దేశాలూ ప్రయత్నిస్తున్నాయని.. ఇరు వర్గాలకు అనుకూలంగా ఉంటేనే ఇది జరుగుతుంద'ని విశ్వసనీయ వర్గాలు సోమవారం తెలిపాయి. వ్యవసాయ, డెయిరీ రంగాల విషయంలో అడ్డంకులు రావొచ్చని అభిప్రాయపడ్డాయి. ఏప్రిల్ 2న ప్రకటించిన 26% ప్రతీకార సుంకాలను 90 రోజుల పాటు అమెరికా వాయిదా వేసింది. అయితే 10% ప్రాథమిక సుంకాన్ని మాత్రం కొనసాగించింది. జులై 9 గడువును పొడిగించకపోతే అమెరికాకు వెళ్లే దేశీయ ఉత్పత్తులపై 26 శాతం సుంకాన్ని భరించాల్సి వస్తుంది. చర్చలు ప్రారంభమైన తొలినాళ్లలో 26% సుంకం స్థానంలో సున్నా సుంకాన్ని పొందగలమని మనదేశం భావించింది. జౌళి, తోలు వస్తువులు, ఔషధాలతో పాటు కొన్ని ఇంజినీరింగ్ వస్తువులు, వాహన విడిభాగాలపై సుంకం లేకుండా చూసుకోగలమని గట్టిగా నమ్మింది. ఒప్పందాన్ని త్వరగానే కుదుర్చుకోవాలని అమెరికా అధికార వర్గాలు భావించినా.. తక్షణం సుంకాన్ని సున్నాకు చేర్చలేమని భారత్‌కు తేల్చిచెప్పింది. ఈనెల 5-11 తేదీల మధ్య అమెరికా బృందం చర్చల కోసం భారత్‌కు వచ్చిన నేపథ్యంలో, తదుపరి చర్చల కోసం అమెరికాకు మన బృందం వెళ్లే అవకాశం ఉంది.

ఆపరేషన్ సింధూర్‌కూ దీనికి లంకె ఉందా?

భారత్, పాకిస్థాన్ యుద్ధం ఆగేలా తానే సంధి కుదిర్చానన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలను, ప్రధాని నరేంద్ర మోదీ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారు. దీంతో ఆ రెండు దేశాలే చర్చించుకుని యుద్ధాన్ని విరమించాయని ట్రంప్ ప్రకటించాల్సి వచ్చింది. అప్పటి నుంచే వాణిజ్య సంబంధిత అంశాల్లో వాతావరణం మారిందని ఆ వార్తా సంస్థ అంటోంది.

అమెరికా ఏం కోరుకుంటోంది?

భారత్ కూడా తమ ఉత్పత్తులపై సుంకాలను తొలగించాలని అమెరికా కోరుకుంటోంది. ముఖ్యంగా జీఎం సోయాబీన్, మొక్కజొన్న దిగుమతులపై ఆంక్షలు తొలగించాలంటోంది. వైద్య పరికరాలపై ఉన్న ధరల నియంత్రణను సడలించాలనీ అంటోంది. డేటా స్థానికీకరణ విధానంలోని నిబంధనలను సరళీకరించాలని కోరుతోంది.

ఫార్మాపై సెక్షన్ 232 అస్త్రం

అమెరికా అధ్యక్షుడు ఫార్మా రంగంపై వాణిజ్య విస్తరణ చట్టంలోని సెక్షన్ 232ను ప్రయోగించారు. కీలక రంగాల్లో దిగుమతుల వల్ల జాతీయ భద్రతకు ముప్పు కలగకుండా చూసుకోవడానికి ఈ చట్టాన్ని తెచ్చింది. సెక్షన్ 232 ద్వారా ఉక్కు, అల్యూమినియం, వాహనాలు, వాటి విడిభాగాలపై టారిఫ్‌లను విధించాలనీ చూస్తున్నారు.

ఇదీ కారణం..

ఎథనాల్ తయారీకి అమెరికా నుంచి జన్యుమార్పిడి (జీఎం) మొక్కజొన్న దిగుమతి చేసుకోవడానికి మన చక్కెర మిల్లులు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి.

ఆ దేశం నుంచి జీఎం సోయాబీన్ దిగుమతులనూ సోయాబీన్ ప్రాసెసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వద్దంటోంది.

మొక్కజొన్న విషయంలో అమెరికా ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్పత్తిదారు, ఎగుమతిదారు. బ్రెజిల్ తర్వాత సోయాబీన్‌లోనూ అతిపెద్ద తయారీదారు, ఎగుమతిదారు అమెరికానే. ఈ నేపథ్యంలోనే చైనాకు ప్రత్యామ్నాయ పెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్, ఈ దిగుమతులపై ఆంక్షలను తొలగించాలని ఒత్తిడి తెస్తోంది.

# బరువును నియంత్రించే మరో ఔషధం..

# భారత మార్కెట్లోకి 'వెగోవీ' విడుదల

ఊబకాయం.. ఈ మధ్య చాలా మందికి ఎదురవుతున్న ఇబ్బంది. తీవ్ర అనారోగ్యాలకు దారితీస్తున్న ఈ సమస్యకు మన దేశంలో అందుబాటులో ఉన్న ఔషధాలు అంతంతే. ఈ పరిస్థితులను గమనించిన బహుళ జాతి ఫార్మా కంపెనీలు.. ఇక్కడా తమ ఉత్పత్తులను విడుదల చేస్తున్నాయి. తాజాగా డెన్మార్క్‌కు చెందిన ఫార్మా దిగ్గజం నోవో నోర్డిస్క్ అభివృద్ధి చేసిన ఒబెసిటీ ఔషధం ( 'వెగోవీ' భారత మార్కెట్లోకి అడుగుపెట్టింది.

మంగళవారం దీన్ని అధికారికంగా విడుదల చేసినట్లు కంపెనీ భారత మేనేజింగ్ డైరెక్టర్ విక్రాంత్ శ్రోత్రియా వెల్లడించారు. ప్రస్తుతం దీని పంపిణీ మొదలైందని, ఈ నెలాఖరులో ఫార్మా దుకాణాల్లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. అధిక బరువుతో బాధపడుతూ.. ఒబెసిటీ సంబంధిత ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే వారి చికిత్సలో దీన్ని వినియోగించేలా భారత్‌లో ఈ ఔషధం ఆమోదం పొందింది.

ఇంజెక్షన్ రూపంలో ఉండే ఈ మెడిసిన్‌లో ప్రధానంగా సెమాగ్లుటైడ్ అనే ప్రొటీన్ ఉంటుంది. ఇది గ్లూకాగాన్-లైక్-పెప్టైడ్-1 (జీఎల్‌పీ-1) అనే హార్మోన్ తరహాలో ఉంటుంది. ఆహారం తీసుకున్నప్పుడు ప్రతిస్పందనగా ఇది శరీరంలో విడుదలవుతుంది. ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపించడంతోపాటు పొట్ట నిండిన భావనను ఈ హార్మోన్ మన మెదడుకు చేరవేస్తుంది. వారానికి ఒక ఇంజెక్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. 0.25 ఎంజీ, 0.5 ఎంజీ, 1 ఎంజీ డోసుల ధర రూ.4,366గా నిర్ణయించారు. అంటే నెలకు రూ.17,345 ఖర్చవుతుంది. ఇక, 1.7ఎంజీ డోసుకు నెలకు రూ.24,280, 2.4 ఎంజీ డోసుకు రూ.26,015 ఖర్చు కానుంది.

వాస్తవానికి ఈ ఔషధాన్ని 2026లో విడుదల చేయాలని కంపెనీ భావించింది. కానీ, భారత్‌లో ఒబెసిటీ ఔషధాలకు పెరుగుతున్న గిరాకీని దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాదే అందుబాటులోకి తెస్తోంది. ఇప్పటికే ఎలీ లిల్లీ అనే సంస్థ మౌంజారో (%వీశీబఅయిుతీశీ%) బ్రాండ్‌తో బరువును తగ్గించే ఔషధాన్ని మార్కెట్లోకి తీసుకురాగా..



అమ్మకాలు గణనీయంగా ఉన్నట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. అయితే, బరువును నియంత్రించే ఈ ఔషధాలతో కొన్ని దుష్ప్రభావాలూ ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు. అందుకే.. వైద్యుల సూచన మేరకే వీటిని ఉపయోగించాల్సి ఉంటుంది..!

# ఆడి క్యూ7లో ప్రత్యేక ఎడిషన్

పుణె: ఆడి, తన ఎస్‌యూవీ మోడల్ క్యూ7లో ప్రత్యేక ఎడిషన్‌ను తీసుకొచ్చింది. ఆడి క్యూ7 సిగ్నేచర్ ఎడిషన్‌గా వ్యవహరించే దీని ధర రూ.99.81 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. 5 రంగుల్లో ఇది లభ్యమవుతోంది. 3.0 లీటర్ వీ6 టర్బో పెట్రోలు ఇంజిన్‌తో



కూడిన ఈ కారు 5.6 సెకన్లలో గంటకు 100 కి.మీ వేగాన్ని అందుకుంటుంది. గరిష్ఠ వేగం గంటకు 250 కి.మీ.లు. ఆడి రింగ్స్ లోగోతో పడల్ ల్యాంప్స్, 20 అంగుళాల అల్లాయ్ వీల్స్, స్టెయిన్‌లెస్ స్టీల్ పెడల్స్, ఆడి యూనివర్సల్ ట్రాఫిక్ రికార్డర్‌తో కూడిన ఆడి డ్యాష్‌కామ్, ఎస్‌ప్రెస్సో మొబైల్ కాఫీ సిస్టమ్, వర్చువల్ కాక్‌పిట్, 8 ఎయిర్ బ్యాగ్‌లు, 360 డిగ్రీ కెమేరా లాంటి కొత్త ప్రత్యేకతలను ఈ సిగ్నేచర్ ఎడిషన్‌లో ఆడి చేర్చింది.

# లీడ్స్ టెస్ట్‌లో కచ్చితంగా ఫలితం తేలుతుంది: కేఎల్ రాహుల్

లీడ్స్‌లోని హెడింగ్లీ వేదికగా ఇంగ్లాండ్, టీమ్ఇండియా జట్ల మధ్య మొదటి టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఈ పోరు దాదాపు ముగింపునకు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో కచ్చితంగా ఫలితం తేలుతుందని నాలుగో రోజు ఆట ముగిసిన తర్వాత కేఎల్ రాహుల్ ( అన్నాడు. అలాగే జట్టులో తనకు విభిన్న బాధ్యతలు, పాత్రలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నాడు. తనకు సరిపోయే బ్యాటింగ్ ఆర్డర్ ఏంటో తిరిగి తెలుసుకున్నందుకు ఆనందంగా ఉందన్నాడు.



'రెండు సంవత్సరాలుగా, బ్యాటింగ్ ఆర్డర్‌లో నా స్థానం ఏంటి? నాకు ఏది సౌకర్యంగా ఉందో.. నేను మర్చిపోయాను! నాకు విభిన్న బాధ్యతలు, పాత్రలు ఇవ్వడం సంతోషంగా ఉంది. ఇది నాలో చాలా ఉత్తేజం నింపింది. నాకు నేను సవాలు విసురుకోవడానికి సాయపడింది. నన్ను మరింత రాటుదేలేలా చేసింది. నేను ఈ ప్రయాణాన్ని ఆస్వాదించాను' అని నాలుగో రోజు ఆట ముగిసిన అనంతరం కేఎల్ రాహుల్ అన్నాడు. అలాగే మొదటి టెస్ట్ మ్యాచ్ చివరిరోజు కచ్చితంగా ఫలితం తేలుతుందని అతడు ఆశాభావం వ్యక్తంచేశాడు. భారత బౌలర్లు ఇంగ్లాండ్‌ను ఆలౌట్ చేసి, సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధిస్తారని విశ్వాసం వ్యక్తంచేశాడు. 'మొదటి టెస్ట్ మ్యాచ్‌కు బ్లాక్ బస్టర్ ముగింపు రానుంది. కచ్చితంగా ఫలితం తేలుతుంది. ఇంగ్లాండ్ వాళ్లూ ఈ విషయాన్ని చెప్పారు. మా బౌలర్లు 10 వికెట్లు తీసుకొని టీమ్ఇండియాకు విజయాన్ని అందిస్తారు' అని కేఎల్ రాహుల్ విశ్లేషించాడు.

భారత జట్టు రెండో ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్ 137 పరుగులు చేశాడు. రిషభ్ పంత్ (%=అంప్త్రుఎప్త్ర్రాఖుత్%) (115)తో కలిసి నాలుగో వికెట్‌కు 195 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ ఇద్దరు బ్యాటర్లు రాణించడంతో టీమ్ఇండియా.. ఇంగ్లాండ్ ముందు 371 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచగలిగింది. నాలుగో రోజు చివర్లో 6 ఓవర్లు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 21 పరుగులు చేసింది. మరో 350 పరుగులు వెనకబడి ఉంది.

# అటో.. ఇటో



లీడ్స్ రసవత్తర క్లైమాక్స్ దిశగా లీడ్స్ టెస్టు. పంత్, రాహుల్‌లు సూపర్ సెంచరీలు సాధించిన వేళ.. టీమ్ఇండియా గట్టి లక్ష్యాన్నే నిర్దేశించింది. కానీ అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకుని ఉంటే, మరిన్ని పరుగులు చేసే ఛాన్స్‌ను వృథా చేసుకుని ఉండకపోతే.. మ్యాచ్‌పై పట్టుబిగించి, ఇంగ్లాండ్‌ను ఒత్తిడిలోకి నెట్టేదే. ఇప్పటికీ భారత్ పరిస్థితి మెరుగ్గానే ఉంది. ఆఖరి రోజు 350 పరుగులు చేయడం (లక్ష్యం 371) ప్రత్యర్థికి తేలికేమీ కాదు. క్షీణిస్తున్న పిచ్‌పై ఇంగ్లాండ్‌కు అది పెద్ద సవాలే. కానీ బజ్‌బాల్ ఆట ఆడే ఆ జట్టు అవకాశాలను కొట్టిపారేయడం పొరపాటే అవుతుంది. మూడు ఫలితాల్లో ఏదైనా సాధ్యమే.

భారత్, ఇంగ్లాండ్ మధ్య మొదటి టెస్టు ఆసక్తికరంగా సాగుతోంది. టీమ్ఇండియా గట్టి లక్ష్యాన్నే నిర్దేశించినా.. దూకుడుగా ఆడే ఆతిథ్య జట్టును తేలికగా తీసుకోలేని పరిస్థితి. ఓవర్‌నైట్ స్కోరు 90/2తో సోమవారం, రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన టీమ్ఇండియా.. పంత్ (118బీ 140 బంతుల్లో 15ఐ4, 3ఐ6), రాహుల్ (137బీ 247 బంతుల్లో 18ఐ4)ల అదిరే శతకాలతో 364 పరుగులు చేసింది. గిల్ జట్టు ఇంకా పెద్ద స్కోరే చేయాల్సింది. కానీ అనూహ్యంగా తడబడింది. కార్స్, టంగ్ చెరో మూడు వికెట్లు పడగొట్టారు. భారత్‌కు తొలి ఇన్నింగ్స్‌లో ఆరు పరుగుల ఆధిక్యం లభించిన సంగతి తెలిసిందే. 371 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్.. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 21 పరుగులు చేసింది. క్రాలీ (12), డకెట్ (9) క్రీజులో ఉన్నారు.

నిలబెట్టారు: భారత్ బలమైన స్థితిలో నిలిచిందంటే కారణం పంత్, రాహుల్‌ల అద్భుత భాగస్వామ్యమే. వాళ్లే పోరాడకుంటే పరిస్థితి భిన్నంగా ఉండేదే. ఎందుకంటే హెడింగ్లీలో ఉదయం మబ్బులు పట్టిన వాతావరణంలో పేలవంగా మొదలెట్టింది టీమ్ఇండియా. ఓవర్‌నైట్ స్కోరుకు రెండు పరుగులు చేరాయో లేదో గట్టి ఎదురుదెబ్బ తగలింది. తొలి ఓవర్లోనే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వెనుదిరిగాడు. తొలి ఇన్నింగ్స్‌లో సూపర్ సెంచరీ చేసిన అతడు.. కార్స్ బౌలింగ్‌లో ఇన్‌సైడ్ ఎడ్జ్‌తో బౌల్డయ్యాడు. ఇంగ్లాండ్ సంబరాల్లో మునిగిపోయింది. భారత్‌ను ఒత్తిడికి గురి చేసి చుట్టేయొచ్చని భావించి ఉంటుంది. కానీ రాహుల్, పంత్ ఆ జట్టుకు ఎలాంటి అవకాశమూ ఇవ్వలేదు. ఏమాత్రం తడబడలేదు. సాధికారిక బ్యాటింగ్‌తో భారత్‌ను ఆదుకున్నారు. అత్యంత విలువైన భాగస్వామ్యంతో జట్టును పటిష్ట స్థితిలో నిలిపారు. త్వరగా వికెట్ పడడంతో మొదట జాగ్రత్తగానే ఆడినా.. క్రమంగా వేగం పెంచి కళ్లు చెదిరే షాట్లతో జట్టుకు విలువైన పరుగులను అందించారు. పంత్, రాహుల్‌ల 195 పరుగుల భాగస్వామ్యమే నాలుగో రోజు ఆటలో హైలైట్. లంచ్ వరకు 24.1 ఓవర్లలో 63 పరుగులే చేసిన భారత్.. లంచ్ తర్వాతి సెషన్లో బ్యాటర్ల జోరుతో 27 ఓవర్లలో ఏకంగా 145 పరుగులు రాబట్టింది.

పోరాడారు ఇలా..: తొలి ఇన్నింగ్స్‌లో రాణించిన రాహుల్.. శతకకొట్టిన పంత్ రెండో ఇన్నింగ్స్‌లోనూ బాధ్యతాయుత బ్యాటింగ్‌ను కొనసాగించారు. గిల్ నిష్క్రమణతో రాహుల్ (ఓవర్‌నైట్ 47)కు తోడయ్యాడు పంత్. రాహుల్ చాలా ప్రశాంతంగా, జాగ్రత్తగా ఆడాడు. సాధికారికంగా, ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్ చేశాడు. ఇంగ్లాండ్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో రాహుల్ ఏమాత్రం తొందరపాటు లేకుండా ఆడాడు. చిత్రంగా పంత్ కూడా మొదట్లో జాగ్రత్తగా ఆడాడు. తనదైన శైలిలో షాట్లకు ఎక్కువగా పోకుండా సంయమనాన్ని ప్రదర్శించాడు. వోక్స్ స్వింగ్‌తో బ్యాటర్లను ఇబ్బందిపెట్టాడు. పరుగులు అంత తేలికగా రాలేదు. ఓ దశలో రాహుల్ 30 బంతుల్లో 5 పరుగులే చేశాడు. బ్రూక్ క్యాచ్ వదిలేయడంతో అతడు బతికిపోయాడు. మరో వైపు పంత్‌కు కూడా కలిసొచ్చింది. వోక్స్ బౌలింగ్‌లో ఔట్ సైడ్ ఎడ్జ్ బౌండరీతో అతడు పరుగుల ఖాతా తెరిచాడు. కొన్ని షాట్లు సరిగా కనెక్ట్ కాలేదు. కానీ లంచ్ తర్వాత పరిస్థితి మారిపోయింది. గేర్ మార్చిన పంత్ చక్కని షాట్లతో అలరిస్తూ ఇంగ్లిష్ బౌలర్లపై ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు. చకచకా బౌండరీలతో స్కోరు వేగాన్ని పెంచాడు. టంగ్ బౌలింగ్‌లో వరుసగా రెండు ఫోర్లు బాదిన అతడు.. ఆ బౌలర్ వేసిన మరో ఓవర్లో వరుసగా 4, 2తో అర్ధశతకం పూర్తి చేశాడు. ఆ తర్వాత ఇంకా జోరు పెంచాడు. స్పిన్నర్ బషీర్‌ను లక్ష్యంగా ఎంచుకున్నాడు. అతడి ఓవర్లో లాంగాన్‌లో రెండు సిక్స్‌లు బాదేశాడు. వీలైనప్పుడల్లా బంతిని బౌండరీ దాటిస్తూ సాగిన పంత్.. చకచకా సెంచరీకి చేరువయ్యాడు. శతకం ముంగిట ఇంగ్లాండ్ స్పిన్నర్లు దూరంగా బంతులేస్తూ అతణ్ని చికాకు పెట్టడానికి ప్రయత్నించారు. అయినా సంయమనం కోల్పోని అతడు... బషీర్ బౌలింగ్‌లో సింగిల్‌తో శతకాన్ని అందుకున్నాడు. పంత్ 47 బంతుల్లోనే అర్ధశతకం నుంచి సెంచరీకి చేరుకోవడం విశేషం. అతడి కన్నా ముందే రాహుల్ మూడంకెల స్కోరును అందుకున్నాడు. బషీర్ బౌలింగ్‌లో చక్కని కవర్‌డ్రైవ్ బౌండరీతో లంచ్ తర్వాత పరుగుల వేట ఆరంభించిన రాహుల్... అతడి మరో ఓవర్లో ఓ సూపర్ స్వీప్‌తో మరో ఫోర్ కొట్టాడు. జోరుమీదున్న పంత్‌కు సహకరిస్తూ ఇన్నింగ్స్‌ను నడిపించిన రాహుల్.. కార్స్ బంతిని లేట్ కట్‌తో బౌండరీకి పంపిన తీరును చూసి తీరాల్సిందే. ఆ షాట్‌తో 97కు చేరుకున్న రాహుల్, తర్వాతి ఓవర్లో (బషీర్) సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు శతకం తర్వాత పంత్ మరింత జోరు పెంచడంతో టీమ్ఇండియా.. ఇంగ్లాండ్‌కు అవకాశం లేనంత లక్ష్యాన్ని నిర్దేశిస్తుందేమో అనిపించింది. కానీ అనూహ్యంగా తడబడి ఆతిథ్య జట్టుకు పోటీలో నిలబడే అవకాశమిచ్చింది.

మళ్లీ అలాగే..: టీమ్ఇండియా నాలుగో రోజు ఆట ఆఖరుకు మ్యాచ్‌ను శాసించే స్థితిలో ఉండాల్సింది. కనీసం ఓడిపోనంత సురక్షిత స్థితిలో నిలవాల్సింది. రాహుల్, పంత్ అంత గొప్పగా ఆడారు మరి. కానీ భారత్ ఓ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. పాత కథే పునరావృతమైంది. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరుపై కన్నేసిన టీమ్ఇండియా అనూహ్యంగా తడబడ్డ సంగతి తెలిసిందే. 41 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి అనుకున్న దాని కన్నా తక్కువ స్కోరుతో సరిపెట్టుకుంది. రెండో ఇన్నింగ్స్‌లోనూ అలాగే జరిగింది. సెంచరీ పూర్తయ్యాక మరింతగా రెచ్చిపోయిన పంత్.. రూట్ బౌలింగ్‌లో వరుసగా 4, 6, 4 బాదేశాడు. భారత్ 287/3తో తిరుగులేని స్థితిలో నిలిచింది. మరోవైపు రాహుల్ కూడా ఉండడంతో 400పై స్కోరు చేసి, మ్యాచ్‌పై పట్టుబిగించేలా కనిపించింది. ధాటిగా ఆడే ప్రయత్నంలో పంత్ ఔటైనా.. రాహుల్‌కు కరుణ్ నాయర్ (20) తోడు కావడంతో 333/4తో ఆశించిన స్కోరు దిశగా సాగింది. కానీ అనూహ్యంగా తడబడింది. 31 పరుగుల తేడాలో ఆరు వికెట్లు కోల్పోయి నిరాశపరిచింది. కార్స్ బంతిని రాహుల్ వికెట్ల మీదికి ఆడుకోగా.. కరుణ్‌ను రిటర్న్ క్యాచ్‌తో వోక్స్ వెనక్కి పంపాడు. టంగ్ ఒకే ఓవర్లో శార్దూల్, సిరాజ్, బుమ్రాను ఔట్ చేసి భారత్‌ను దెబ్బతీశాడు. ప్రసిద్ధ్‌ను బషీర్ ఔట్ చేయడంతో టీమ్ఇండియా ఇన్నింగ్స్ ముగిసింది. ఇంగ్లాండ్‌కు ఓ దారి దొరికినట్లయింది.

ఇంగ్లాండ్ సాధించాల్సిన లక్ష్యం.. లీడ్స్‌లో ఆ జట్టు గెలిస్తే ఇది రెండో అత్యధిక ఛేదన అవుతుంది. ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉంది. 1948లో ఆసీస్ 404 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి ఇంగ్లాండ్‌ను ఓడించింది. 2019లో ఆస్ట్రేలియాపై 359 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి ఇంగ్లాండ్ విజయాన్ని అందుకుంది.

ఒక టెస్టులో భారత్ తరఫున 5 సెంచరీలు నమోదు కావడం ఇదే తొలిసారి. పంత్ ఒక్కడే రెండు శతకాలు బాదగా.. రాహుల్, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ ఒక్కో సెంచరీ చేశారు.

2ఒకే టెస్టులో రెండు సెంచరీలు చేసిన రెండో వికెట్‌కీపర్ పంత్. 2001లో జింబాబ్వే కీపర్ ఆండీ ఫ్లవర్ (142, 199 నాటౌట్) దక్షిణాఫ్రికాపై ఈ ఘనత సాధించాడు. మొత్తంగా ఒకే టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లో శతకాలు సాధించిన అయిదో భారత బ్యాటర్ పంత్

టెస్టుల్లో రాహుల్ శతకాలు. అందులో 3 ఇంగ్లాండ్‌లోనే చేశాడు.

జో రూట్ పట్టిన క్యాచ్‌లు. టెస్టుల్లో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న రాహుల్ ద్రవిడ్‌ను సమం చేశాడు.

భారత్ రెండో ఇన్నింగ్స్: యశస్వి జైస్వాల్ (సి) స్మిత్ (బి) కార్స్ 4బీ రాహుల్ (బి) కార్స్ 137బీ సాయి సుదర్శన్ (సి) క్రాలీ (బి) స్టోక్స్ 30బీ గిల్ (బి) కార్స్ 8బీ పంత్ (సి) క్రాలీ (బి) బషీర్ 118బీ కరుణ్ నాయర్ (సి) అండ్ (బి) వోక్స్ 20బీ జడేజా నాటౌట్ 25బీ శార్దూల్ (సి) రూట్ (బి) టంగ్ 4బీ సిరాజ్ (సి) స్మిత్ (బి) టంగ్ 0బీ బుమ్రా (బి) టంగ్ 0బీ ప్రసిద్ధ్ కృష్ణ (సి) టంగ్ (బి) బషీర్ 0బీ ఎక్స్‌ట్రాలు 18 మొత్తం: (96 ఓవర్లలో ఆలౌట్) 364బీ వికెట్ల పతనం: 1-16, 2-82, 3-92, 4-287, 5-333, 6-335, 7-349, 8-349, 9-349బీ బౌలింగ్: వోక్స్ 19-4-45-1బీ కార్స్ 19-2-80-3బీ జోష్ టంగ్ 18-2-72-3బీ బషీర్ 22-1-90-2బీ స్టోక్స్ 15-2-47-1బీ రూట్ 3-0-21-0బీ

ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్: క్రాలీ బ్యాటింగ్ 12బీ డకెట్ బ్యాటింగ్ 9బీ ఎక్స్‌ట్రాలు 0 మొత్తం: (6 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా) 21బీ బౌలింగ్: బుమ్రా 3-0-9-0బీ సిరాజ్ 2-1-9-0బీ జడేజా 1-0-3-0




# అంతర్జాతీయ హాకీకి లలిత్ వీడ్కోలు

దిల్లీ: రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత లలిత్ ఉపాధ్యాయ అంతర్జాతీయ హాకీకి వీడ్కోలు పలికాడు. 2014 ప్రపంచకప్‌లో అరంగేట్రం చేసిన ఈ ఫార్వర్డ్.. 2020 టోక్యో, 2024 పారిస్ ఒలింపిక్స్ కాంస్యం గెలిచిన భారత జట్టులో సభ్యుడు. ఐరోపా ప్రో హాకీ లీగ్‌లో ఆదివారం బెల్జియంతో మ్యాచ్ ముగిసిన అనంతరం లలిత్ వీడ్కోలు గురించి వెల్లడించాడు. "చిన్న గ్రామం నుంచి నా ప్రయాణం మొదలైంది. ఒలింపిక్ పోడియంపై నిలవడాన్ని ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటా. భారత్ విజయాల్లో నా వంతు పాత్ర పోషించడం ఎంతో గర్వంగా ఉంది" అని లలిత్ చెప్పాడు. జూన్ 15న ఆస్ట్రేలియాతో ఆడిన మ్యాచే లలిత్ కెరీర్‌లో చివరిది. మొత్తంగా 183 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో అతడు 67 గోల్స్ కొట్టాడు. 2016 ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ, 2017 ఆసియాకప్‌లో నాలుగేసి గోల్స్‌తో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. 2017 హాకీ ప్రపంచ లీగ్ ఫైనల్ టోర్నీలో కాంస్యం, 2018 ఛాంపియన్స్ ట్రోఫీలో రజతం, 2018 ఆసియా క్రీడల్లో కాంస్యం, 2018 ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో స్వర్ణం లలిత్ ఖాతాలో ఉన్నాయి. 2022 ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన భారత జట్టులోనూ లలిత్ సభ్యుడే. హాకీలో సేవలకు గుర్తింపుగా 2021లో అతడికి అర్జున అవార్డు దక్కింది.


# నీరజ్ జోరు కొనసాగిస్తాడా

ఒస్ట్రావా (చెక్ రిపబ్లిక్): ఈ సీజన్లో అదిరే ఫామ్‌లో ఉన్న భారత జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా మరో సమరానికి సిద్ధమయ్యాడు. మంగళవారం గోల్డెన్ స్పైక్ అథ్లెటిక్స్ మీట్‌లో అతడు బరిలో దిగుతున్నాడు. ఇటీవల దోహా డైమండ్ లీగ్‌లో తొలిసారి 90 మీటర్ల మార్కు అందుకున్న చోప్రా.. పారిస్ డైమండ్ లీగ్‌లో అగ్రస్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఇదే జోరుతో గోల్డెన్ స్పైక్ టోర్నీలోనూ సత్తా చాటాలని భావిస్తున్నాడు. ఫిట్‌నెస్ కారణాలతో గత రెండేళ్లుగా ఈ టోర్నీలో ఆడలేకపోయిన నీరజ్.. ఈసారి ఎలాంటి ప్రదర్శన చేస్తాడనేది ఆసక్తికరం. ఈ సీజన్లో నీరజ్‌కు గట్టిపోటీ ఇస్తున్న జర్మనీ స్టార్ జులియన్ వెబర్ ఈ టోర్నీలో ఆడట్లేదు. అండర్సన్ పీటర్స్ (గ్రెనెడా), థామస్ రోలర్ (జర్మనీ) నుంచి మాత్రమే అతడికి సవాల్ ఎదురు కానుంది. నీరజ్ కోచ్ జాన్ జెలెజ్నీ ఈ టోర్నీని ఏకంగా తొమ్మిదిసార్లు గెలవడం విశేషం. "టెక్నిక్‌లో మార్పులు చేసుకుని ఈ ఏడాది ఒకసారి 90 మీటర్ల దూరాన్ని విసిరాను. మళ్లీ అలాంటి త్రో విసరాలనే అనుకుంటున్నా. చెక్ రిపబ్లిక్‌లో ఇప్పటికే కొన్ని రోజులుగా శిక్షణ పొందాను. ఇది కచ్చితంగా ఉపయోగపడనుంది. ఈ సీజన్లో టోక్యోలో జరిగే ప్రపంచ ఛాంపియన్‌షిప్పే నా ప్రధాన లక్ష్యం" అని నీరజ్ తెలిపాడు.



# ఐశ్వర్యను అందరిలో ప్రశంసించలేను..

## కానీ: అమితాబ్ బచ్చన్



ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ పోస్ట్‌లు పెడుతుంటారు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అమితాబ్ బచ్చన్ తన కుమారుడు అభిషేక్ బచ్చన్‌ను సోషల్ మీడియాలో ప్రశంసించడం కొత్తేమీ కాదు.. తరచూ అభిషేక్ సినిమాలపై, అతడి నటనపై పోస్ట్ పెడుతుంటారు. అయితే ఈవిషయంలో అమితాబ్ కొన్ని విమర్శలు ఎదుర్కొంటున్నారు. కుమారుడిని ప్రశంసించినట్లు జయాబచ్చన్, ఐశ్వర్యారాయ్‌లను ఎందుకు ప్రశంసించరని కొందరు ఆయన్ని ట్రోల్ చేశారు. తాజాగా ఇదే ప్రశ్నను ఓ అభిమాని అడగ్గా.. బిగ్‌బీ దానికి సమాధానమిచ్చారు.

"నిజమే.. నేను అభిషేక్‌ను ఎప్పుడూ ప్రశంసిస్తూనే ఉంటాను. అలాగే నా భార్య జయాబచ్చన్, కోడలు ఐశ్వర్యను కూడా ప్రశంసిస్తాను. కాకపోతే వారిని మనసులోనే మెచ్చుకుంటుంటాను. అది నాకు మహిళలపై ఉన్న గౌరవం" అని రిప్లై పెట్టారు. అభిషేక్‌కు అందరిపైనా ప్రేమ, గౌరవం ఎక్కువని బిగ్‌బీ తెలిపారు. ఇక మరో యూజర్ అమితాబ్‌ను జల్సా వద్ద కలవడానికి వచ్చే అభిమానులను అవమానించడానికి ప్రయత్నించగా ఆయన ఆ ట్రోల్‌కు కూడా సమాధానమిచ్చారు. వారంతా నిరుద్యోగులని, అందుకే జల్సా వద్దకు వచ్చి ఎదురుచూస్తుంటారని ఆ నెటిజన్ పోస్ట్ పెట్టగా.. దానిపై అమితాబ్ స్పందిస్తూ.. 'అలాంటప్పుడు మీరు వారికి ఉద్యోగం ఇవ్వండి. అయినా వారు నా ప్రేమలో గొప్ప ఉన్నతోద్యుగులే' అని స్పందించారు.

ఇక అభిషేక్ కనిపించిన చివరి చిత్రం 'హౌస్‌ఫుల్ 5'. అక్షయ్‌కుమార్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ సినిమాలో రితేశ్ దేశ్‌ముఖ్, జాక్వలిన్ ఫెర్నాండేజ్, సంజయ్‌దత్, జాకీ ష్రాఫ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తరుణ్ దర్శకత్వంలో కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందింది. ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా పాజిటివ్ స్పందనను సొంతం చేసుకుంది. దీనిలో అభిషేక్ నటనను ప్రశంసిస్తూ అమితాబ్ పోస్ట్ పెట్టారు.





# అంజనా దేవి ఆరోగ్యంపై రూమర్స్..

## స్పందించిన నాగబాబు

హైదరాబాద్: అంజనాదేవి ( అనారోగ్యానికి గురయ్యారంటూ మంగళవారం ఉదయం రూమర్స్ వచ్చాయి. వీటిపై నాగబాబు స్పందించారు. తన తల్లి ఆరోగ్యం చాలా బాగుందని తెలిపారు. సోషల్ మీడియా వేదికగా ఆ వదంతులను ఖండించారు.

ఆమె అస్వస్థతకు గురికావడంతోనే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ( హైదరాబాద్ వచ్చారని, చిరంజీవి షూటింగ్ క్యాన్సిల్ చేసుకున్నారని కొన్ని వెబ్‌సైట్స్‌లో వార్తలొచ్చాయి. సోషల్ మీడియాలోనూ సంబంధిత పోస్టు కనిపించడంతో పలువురు అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలోనూ అంజనా దేవి ఆరోగ్యంపై ప్రచారం జరగ్గా.. చిరంజీవి ఖండించారు. అసత్య ప్రచారాలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.

# ఒకే సారి.. ఒకే కథతో 'దృశ్యం 3'



కథానాయకుడు వెంకటేశ్ సినిమాల విషయంలో వేగం పెంచుతున్నారు. ఆయన ప్రస్తుతం చిరంజీవి – అనిల్ రావిపూడి చిత్రంలో ఓ కీలక పాత్రలో కనువిందు చేయనున్నారు. ఇది పూర్తయిన వెంటనే త్రివిక్రమ్ ( దర్శకత్వంలో కొత్త చిత్రాన్ని పట్టాలెక్కించనున్నారు. అయితే వెంకీ దీనితో పాటే 'దృశ్యం 3'కి ( 3) కూడా కొబ్బరికాయ కొట్టేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ సీక్వెల్‌కు సంబంధించిన కథను సిద్ధం చేసినట్లు మలయాళ దర్శకుడు జీతూ జోసెఫ్ స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ కథతోనే మలయాళం, హిందీ, తెలుగు భాషల్లో 'దృశ్యం 3'ని రూపొందించి.. ఒకేసారి ఈ మూడు వెర్షన్లను విడుదల చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. అయితే హిందీలో ఈ మూడో భాగాన్ని తెరకెక్కించేదెవరన్నది స్పష్టత రానప్పటికీ.. తెలుగు వెర్షన్‌కు జీతూనే దర్శకత్వం వహించే అవకాశముందని సమాచారం. ఇప్పటికే ఈ విషయమై వెంకీతో చర్చలు మొదలయ్యాయని.. త్రివిక్రమ్ సినిమా చేస్తూనే సమాంతరంగా దీనికీ డేట్స్ సర్దుబాటు చేసేలా ప్రణాళిక రచిస్తున్నారని తెలిసింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జీతూ జోసెఫ్ మాట్లాడుతూ.. "మలయాళంలో నేను రాసిన కథతోనే హిందీ, తెలుగు భాషల్లో 'దృశ్యం 3' వస్తుంది. కానీ అక్కడి పరిస్థితులకు అనుగుణంగా ఆయా భాషల వాళ్లు కొన్ని మార్పులు చేసుకుంటారు. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయి. కథానాయకుల డేట్స్ కారణంగా ఈ సినిమాను ఒకే సమయంలో చిత్రీకరించలేకపోవచ్చు. కానీ అన్ని భాషల్లో ఒకేసారి విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నాం. ఎందుకంటే వేర్వేరు తేదీలలో విడుదల చేస్తే.. ఇతర భాషలలో ఈ సినిమా ఆదరణ తగ్గే అవకాశం ఉంటుంద"ని తెలిపారు.

# మీనా కుమారి పాత్రలో కియారా?



అలనాటి అందాల తార మీనా కుమారి బయోపిక్‌లో కథానాయిక కియారా అద్వాణీ (%ఖఱaతీఖ aఅఙఖుఅఱ%) నటిస్తోందా? అంటే అవుననే అంటున్నాయి బాలీవుడ్ సినీ వర్గాలు. 'బైజుబావ్రా', 'పాకీజా' లాంటి క్లాసిక్ చిత్రాలతో చిత్రపరిశ్రమలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్న మీనా కుమారి జీవిత కథను ఫ్యాషన్ డిజైనర్ మనీశ్ మల్హోత్రా తెరపైకి తీసుకొస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడీ చిత్రంలో (%వీవవఅఖ ఖబఎఖతీఅ దీఅశీజూఅఎ%) కియారా కథానాయికగా ఎంపికైనట్లు సమాచారం. "ఎంతో మంది తారలు మీనా కుమారి పాత్రలో నటించాలని ఆశపడినా.. ఆ అవకాశం మాత్రం కియారాకే దక్కింది. ఎందుకంటే ఆ పాత్ర కోరుకునే భావోద్వేగం, గాంభీర్యాన్ని ఆమె మాత్రమే ప్రదర్శించగలదని గట్టిగా నమ్ముతోంది చిత్రబృందం. స్క్రిప్ట్ పనులు ముగింపు దశలో ఉన్నాయి. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే త్వరలో ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించనున్నార"ని కియారా సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె జాబితాలో 'వార్ 2' (%ఔaతీ% 2) సినిమా ఉంది.

# 'భక్త కన్నప్ప': వారంలో ఆరు రోజులే షూటింగ్..

## అడవిలో 70 రోజులు.. ఆసక్తికర విషయాలివే

'శివ శివ శంకరా.. భక్తవ శంకరా..' అని పాట వినపడుతుంటే థియేటర్‌లు భక్తి పారవశ్యంలో మునిగిపోయాయి..

'స్వామీ.. ఇక నుంచి నా కళ్లతో నువ్వు లోకాన్ని చూసేవు.. నీ ఎలుగుతో నేనిన్ను చూశాను' అని కన్నప్పగా కృష్ణంరాజు తన కళ్లు పెరికి శివలింగానికి పెడుతుంటే, ప్రేక్షకుడు తన్మయత్వంతో కన్నీళ్లు ఆగలేదు..

కృష్ణంరాజు కీలక పాత్రలో బాపు దర్శకత్వంలో రూపొందిన క్లాసిక్ మూవీ 'భక్త కన్నప్ప'. ఈ సినిమా విడుదలై దాదాపు 50 ఏళ్లకు దగ్గర పడుతున్న నేపథ్యంలో మంచు విష్ణు కీలక పాత్రలో 'కన్నప్ప' అంటూ అదే కథతో మళ్లీ ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమయ్యారు. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీ జూన్ 27న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో కృష్ణంరాజు 'భక్త కన్నప్ప' ఎలా తీశారు? తెర వెనుక ఏం జరిగింది..?



### హాలీవుడ్ చిత్రాల స్ఫూర్తితో..

సాంఘిక కథలు వెండితెరపై కళకళలాడుతున్న 70వ దశకంలో అప్పుడప్పుడు మైథాలజీ, భక్తిరస చిత్రాలు ప్రేక్షకులను పలకరించేవి. అయితే, అప్పటి యువతకు వాటిపై అంత ఆసక్తి ఉండేది కాదట. ఇదే కృష్ణంరాజు మదిలో ఒక ప్రశ్నలా నిలిచిపోయింది. ఈ తరహా సినిమాలకు మధ్య వయస్కులు, ముసలివాళ్లు ఎలా వస్తున్నారో అలాగే, యువతను కూడా రప్పించాలనుకున్నారు. కృష్ణంరాజుకు బాగా నచ్చిన హాలీవుడ్ చిత్రాలు 'బెన్‌హర్', 'టెన్ కమాండ్‌మెంట్స్'. 'బెన్‌హర్' అయితే, దాదాపు 30సార్లు పైనే చూశారు. తీస్తే ఈ తరహా సినిమానే చేయాలని భావించారు. అప్పటివరకూ తెలుగులో ఎవరూ టచ్ చేయని సబ్జెక్ట్ చేయాలనుకున్నారు. అదే సమయంలో కన్నడలో రాజ్‌కుమార్ చేసిన 'బెడర కన్నప్ప' స్ఫూర్తితో కన్నప్ప కథను సినిమాగా తీయాలనుకున్నారు.

### అందరూ ఆశ్చర్యపోయారు..

కృష్ణంరాజు అంటే రౌద్ర పాత్రలకు పెట్టింది పేరు. ఆ రసాన్ని అద్భుతంగా పలికిస్తారు. అలాంటి నటుడి నుంచి ఒక భక్తిరస చిత్రం వస్తుందంటే అందరూ ఆశ్చర్యపోయారు. అంతకు ముందు గోపీకృష్ణ మూవీస్ సంస్థను నెలకొల్పి 'కృష్ణవేణి' చిత్రాన్ని నిర్మించారు. మధుసూదనరావు దర్శకత్వంలో వాణిశ్రీ కథానాయికగా రూపొందిన ఆ చిత్రం ఘన విజయం సాధించింది. దీంతో 'భక్తకన్నప్ప' కూడా మధుసూదనరావు దర్శకత్వంలో నిర్మించాలని అనుకున్నారు. అందుకోసం స్క్రిప్ట్ వర్క్‌ను కూడా పూర్తి చేశారు. కొన్ని పాటలను రికార్డు చేశారు. కానీ, మధుసూదనరావు ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడంతో మరో దర్శకుడిని వెతకడం మొదలు పెట్టారు.

అదే సమయంలో 'ముత్యాల ముగ్గు' విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. దీంతో కృష్ణంరాజు దర్శకుడు బాపు దగ్గరకు వెళ్లి 'భక్తకన్నప్ప' గురించి చెప్పారు. అంతకుముందు తయారు చేసిన స్క్రిప్ట్‌ను ఆయనకు ఇచ్చారు. బాపు ఆ స్క్రిప్ట్‌లో కొన్ని మార్పులు అవసరమని సూచించి, ఆ బాధ్యతను రచయిత ముళ్లపూడి వెంకటరమణకు అప్పగించారు. అప్పటికే అనుకున్న కొన్ని సన్నివేశాలకు అదనంగా ఆసక్తికరమైన, ఎమోషనల్ సీన్లతో కొత్త స్క్రిప్ట్ రెడీ చేశారు రమణ. తమ సంస్థ తీసే తొలి పౌరాణిక చిత్రం కావడంతో పూర్తి అవుట్‌డోర్‌లో భారీ ఎత్తున నిర్మించాలని కృష్ణంరాజు అనుకున్నారు.

### మద్రాసు నుంచి పనివాళ్లు..

పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడేనికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న బుట్టాయిగూడెం అటవీ ప్రాంతంలో షూటింగ్ చేయాలని సంకల్పించారు. అక్కడ ఏర్పాట్లు చేయటానికి రెండు నెలల సమయం పట్టింది. తిన్నడు పెరిగిన గూడెం, మల్లన్న మల్లయుద్ధం, అమ్మవారి విగ్రహ ప్రాంగణం, తిన్నడు నివసించే కుటీరం, దేవాలయం నిర్మించటానికి మద్రాసు నుంచి పనిముట్లను, పనివాళ్లను అక్కడకు రప్పించారు. అప్పట్లో ఏం కావాలన్నా బెజవాడ (ఇప్పటి విజయవాడ) పరిగెత్తాల్సి వచ్చేది. రోజూ బెజవాడ నుంచి బుట్టాయగూడేనికి కార్లు తెగ తిరుగుతూనే ఉండేవి. ఏ ఒక్క వస్తువు దొరక్కపోయినా, ఆ రోజు షూటింగ్ ఆగిపోవడమే. దాదాపు 70–80 మంది కాలక్షేపం చేయాల్సి వచ్చేది. దీన్ని నివారించటానికి బుట్టాయగూడేన్ని తాత్కాలిక స్టూడియోగా తీర్చిదిద్దారు. అక్కడే కార్పెంటర్, టైలర్, ఇతర సెట్ డిజైనర్స్ తమకు కావాల్సిన వస్తువులు ముందే తీసుకుని, సిద్ధంగా ఉండేవారు.

### రోజూ 15 మైళ్లు అడవిలోకి..

బుట్టాయగూడెం నుంచి అడవిలో షూటింగ్ జరిగే ప్రాంతం దాదాపు 15 మైళ్ల దూరం ఉండేది. నటీనటులందరూ రోజూ అడవిలోకి వెళ్లి వస్తూ ఉండేవారు. సరిగ్గా రోడ్డు మార్గం కూడా లేని అక్కడకు వెళ్లాలంటే జీపులు తప్ప మరే ఇతర వాహనం వెళ్లినా ఎక్కడో ఓ చోట ఇరుక్కుపోయేది. షూటింగ్ జరిగినన్ని రోజులు అడవిలోకి వెళ్లే 15 మైళ్లలో ఎక్కడో ఓ చోట మరమ్మతు చేస్తూ ఉండేవారు.

ఐదు వందలకు పైగా ఉన్న యూనిట్ సభ్యులతో 70 రోజుల పాటు ఏకధాటిగా అక్కడే షూటింగ్ జరిగింది. వారంలో ఆరు రోజులు మాత్రమే షూటింగ్ చేసి, ఆదివారం అందరికీ సెలవు ఇచ్చేవారు. ఆ రోజంతా విందులు, వినోదాలతో యూనిట్ సభ్యులు సంతోషంగా గడిపి, మర్నాడు మరింత ఉత్సాహంగా షూటింగ్‌కు హాజరయ్యేవారు.

# బీపీ తగ్గాలా... ఈ ఎక్సర్‌సైజ్ చేస్తే సరి

అధిక రక్తపోటు తగ్గటానికి వ్యాయామం తోడ్పడుతుందన్నది తెలిసిన విషయమే. కానీ ఎలాంటి వ్యాయామం మేలు చేస్తుంది? ఇంగ్లాండ్ పరిశోధకులు దాన్నే గుర్తించారు.

వ్యాయామాలు బోలెడు. అధిక రక్తపోటు తగ్గటానికి ఏదో ఒక వ్యాయామాన్ని ఎవరైనా సూచిస్తే బాగుండునని చాలాసార్లు అనిపిస్తుంటుంది. ఇలాంటి వారి కోసమే ఇంగ్లాండు పరిశోధకులు సూక్ష్మంలో మోక్షంలా ఓ వ్యాయామాన్ని గుర్తించారు. అదే ఐసోమెట్రిక్ ఎక్సర్‌సైజ్. కదలకుండా ఒకే స్థితిలో ఉంటూ కండరాలను వంచి చేసే వ్యాయామాన్ని ఐసోమెట్రిక్ ఎక్సర్‌సైజ్ అంటారు. ఉదాహరణకు– గోడ కుర్చీ. దీన్ని వేసినప్పుడు శరీరమేమీ కదలదు. ఆ స్థితిలో అలాగే ఉండటానికి కడుపు, కాళ్లు, శరీర పైభాగం కండరాలు సంకోచిస్తుంటాయి. కానీ కండరాల పొడవేమీ మారదు. స్థిరంగా అలాగే ఉంటాయి. చాలారకాల యోగాసనాలు కూడా ఐసోమెట్రిక్ వ్యాయామం కోవలోకే వస్తాయని చెప్పుకోవచ్చు. ఇలాంటి వ్యాయామంతో సిస్టాలిక్ రక్తపోటు (పై సంఖ్య) 8.24 ఎంఎం హెచ్‌జీ మేరకు, డయాస్టాలిక్ రక్తపోటు 2.5 ఎంఎం హెచ్‌జీ మేరకు తగ్గుతున్నట్టు తేలింది.



గతంలో నిర్వహించిన 270 అధ్యయనాలను సమీక్షించి పరిశోధకులు ఈ విషయాన్ని గుర్తించారు. గుండె, శ్వాస వేగాన్ని పెంచే పరుగు, సైకిల్ తొక్కటం వంటి ఏరోబిక్ వ్యాయమాలు.. బరువులను ఎత్తటం, బ్యాండులను లాగటం వంటి రెసిస్టెన్స్ వ్యాయామాలు.. మధ్యమధ్యలో విశ్రాంతి తీసుకుంటూ కాసేపు అతి వేగంగా చేసే ఇంటర్వెల్ ట్రెయినింగ్ వంటి వాటితో పోలిస్తే ఐసోమెట్రిక్ వ్యాయామంతో రక్తపోటు ఇంకాస్త ఎక్కువగా తగ్గుతుండటం గమనార్హం. అధిక రక్తపోటు ) నార్మల్‌గా ఉన్నవారి దగ్గరి నుంచి ఎక్కువగా ఉన్నవారి వరకూ అందరికీ ఇది మేలు చేస్తోందని పరిశోధకులు చెబుతున్నారు.


ఎలా మేలు చేస్తాయి?

మనలో చాలామంది ఐసోమెట్రిక్ వ్యాయామాలు చేస్తూనే ఉంటాం. కానీ అవి చేస్తున్నామనే సంగతి తెలియదు. ఉదాహరణకు– మోచేతిని వంచి చేత్తో టెన్నిస్ బంతిని 30 సెకండ్ల పాటు నొక్కి పట్టి ఉంచారనుకోండి. కొంతసేపు అలాగే ఉన్నప్పుడు చేయి కండరాలు బిగుసుకుంటాయి. దీంతో వాటి చుట్టుపక్కల రక్తనాళాలు సంకోచిస్తాయి. అప్పుడు పాక్షికంగా రక్త ప్రసరణ బిగుసుకుపోయి, ఆక్సిజన్ సరఫరాను అడ్డుకునే పదార్థాలు (అనరోబిక్ మెటబలైట్లు) పోగవుతాయి. దీన్ని శరీరం ఇష్టపడదు. బంతిని నొక్కటం ఆపగానే రక్త ప్రసరణ మామూలు స్థితికి వస్తుంది. మణికట్టు వద్ద ఏర్పడిన అయోమయ పరిస్థితిని చక్కబడే క్రమంలో ఒక్క ఉదుటున రక్త ప్రసరణ పుంజుకుంటుంది. అప్పుడు ఎర్ర రక్తకణాలు రక్తనాళాల గోడల మీద ఒత్తిడిని కలగజేసి.. నైట్రిక్ ఆక్సైడ్ విడుదలను ప్రేరేపిస్తాయి. రక్తనాళాలు విప్పారటానికి నైట్రిక్ ఆక్సైడ్ తోడ్పడుతుంది. ఫలితంగా రక్తపోటూ తగ్గుముఖం పడుతుంది.

ఐసోమెట్రిక్ వ్యాయామం ఏదో ఒక్క భాగానికే పరిమితమైనదే అయినా అధిక రక్తపోటు విషయంలో శరీరమంతా ప్రభావం చూపుతుండటం విశేషం. ఒక కాలును చాచటం, పిడికిలి బిగించటం, గోడ కుర్చీ.. ఈ మూడు వ్యాయామాలనే అధ్యయనంలో విశ్లేషించారు. అయితే మిగతా ఐసోమెట్రిక్ వ్యాయామాలకూ అధ్యయన ఫలితాలు వర్తిస్తాయని చెబుతున్నారు. వీటిని పదే పదే చేసినప్పుడు ఎక్కువగా నైట్రిక్ ఆక్సైడ్ విడుదలై రక్తపోటు తగ్గుతుంది. అలాగని బరువులు ఎత్తటం, పరుగెత్తటమూ తక్కువేమీ కాదు. ఇవీ కాసేపు రక్తనాళాలను బిగువుగా పట్టి ఉంచి, రక్తపోటు తగ్గటానికి తోడ్పడతాయి.

# మడమ నొప్పికి వ్యాయామ చికిత్స

ఉదయం నిద్రలేచి మంచం మీది నుంచి దిగాలంటే భయం. పాదం కింద పెట్టగానే భరించలేనంత నొప్పి. అడుగు తీసి అడుగు వేయటమే కష్టం. రెండు మూడు గంటల పాటు ఇదే పరిస్థితి. కొందరికైతే రోజంతా మడమ నొప్పే. ప్లాంటార్ ఫేషియైటిస్ సమస్య ఇలాగే వేధిస్తుంది. పరుగెత్తేవారు, రోజులో ఎక్కువసేపు నిలబడే పనులు చేసేవారిలో ఇది ఎక్కువగా కనిపిస్తుంటుంది. దీనికి మూలం పాదం అడుగున ఎముకలకు అతుక్కొని ఉండే బిగుతైన పొర 'ప్లాంటార్ ఫేషియా' వాపు. ఈ పొర పాదం వెనక, ముందు వేళ్ల ఎముకలకు అతుక్కొని ఉంటుంది. కానీ పాదం మధ్యలో ఎక్కడా అతుక్కోదు. ఊబకాయం, కదలకుండా ఉండటం, అతి వాడకం, చదును పాదాలు, పల్చటి చెప్పుల వాడకం వంటి రకరకాల కారణాలతో అక్కడక్కడా చిరుగుతూ, మళ్లీ అతుక్కుంటూ వస్తుంటుంది. క్రమంగా దృఢంగా ఉండాల్సిన తంత్రులు క్షీణిస్తాయి. దీంతో పాదం వెనక ఎముక దగ్గర అతుక్కునే చోట వాపు తలెత్తి, నొప్పి మొదలవుతుంటుంది. దీని బారినపడ్డవారు మందులు వాడుతున్నా కొన్ని వ్యాయామాలు చేయటం మంచిది. ఇవి పిక్క, పాదం కండరాలు సాగేలా, బలోపేతమయ్యేలా చేసి.. నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి.



బంతితో రుద్దటం

కుర్చీలో కూర్చొని లేదా నిల్చొని పాదం కింద చిన్న బంతిని పెట్టుకోవాలి.

నెమ్మదిగా పాదాన్ని ముందుకూ వెనక్కూ 10 సార్లు కదిలించాలి. కాసేపు ఆగి మళ్లీ చేయాలి. దీంతో పాదానికి మంచి మర్దన లభిస్తుంది.

బంతికి బదులు గుండ్రటి బాటిల్‌నూ వాడుకోవచ్చు. చల్లటి నీటిని నింపిన బాటిలైతే ఇంకా మంచిది.

జాగ్రత్త: పాదం నొప్పి పుట్టనప్పుడే దీన్ని చేయాలి. బంతిని లేదా బాటిల్‌ను తగినంత ఒత్తిడితో అదమాలి. కానీ నొప్పి పుట్టేలా నొక్కకూడదు.

మడమ దించటం

వేళ్లు, పాదం మధ్య భాగం మెట్టు మీద ఆనించి.. మడమలు గాల్లో తేలుతూ ఉండేలా నిల్చోవాలి.

నెమ్మదిగా మడమలను మెట్టు అంచు కిందికి వచ్చేలా కిందికి దించాలి. ఈ సమయంలో పిక్క కండరాలు సాగుతున్న భావన కలుగుతుంది. తర్వాత నెమ్మదిగా మడమలను పైకి లేపాలి.

ఇలా పది సార్లు చేసి, విశ్రాంతి తీసుకోవాలి. మరోసారి ఇలాగే చేయాలి.

జాగ్రత్త: దీన్ని చాలా నెమ్మదిగా, కదలికలను నియంత్రణలో ఉంచుకొని చేయాలి. తూలకుండా చూసుకోవాలి. మెట్ల పక్కన రెయిలింగ్‌ను పట్టుకోవాలి.

మడమ తిప్పటం

నేల మీద కూర్చొని, కాళ్లు తిన్నగా చాచాలి. ఎడమ కాలును కుడి కాలు మీద మోపాలి. కుడికాలుకు రబ్బరు బ్యాండును కట్టి, దాన్ని ఎడమ పాదం వెనక నుంచి తేవాలి. రబ్బరు బ్యాండును చేత్తో గట్టిగా పట్టుకోవాలి.

కుడి పాదాన్ని నెమ్మదిగా ముందు వైపునకు చాచాలి. ఈ సమయంలో పాదం వెలుపలి వైపునకు సాగేలా చూసుకోవాలి. కాసేపు అలాగే ఉండి, యథాస్థితికి రావాలి.

దీని పది సార్లు చొప్పును రెండు పర్యాయాలు చేయాలి.

జాగ్రత్త: పాదం మరీ ఎక్కువగా నొప్పి పుట్టకుండా చూసుకోవాలి.

కాలి వేళ్లతో తువ్వాలు చుట్టటం

కుర్చీలో తిన్నగా కూర్చోవాలి. నేల మీద తువ్వాలు పరచి, దాని మీద ఒక పాదాన్ని పెట్టాలి.

కాలి వేళ్లతో తువ్వాలును పట్టుకొని, కుర్చీ వైపు మడవటానికి ప్రయత్నించాలి. దీన్ని 10 సార్ల చొప్పున రెండు పర్యాయాలు చేయాలి.

జాగ్రత్త: పాదం మొత్తం నేలకు ఆనించి ఉంచాలి. కేవలం వేళ్లతోనే ఈ వ్యాయామం చేయాలి.

పాదం పొర సాగదీత

కుర్చీలో కూర్చొని, ఒక కాలును మోకాలు మీదికి తీసుకురావాలి.

ఒక చేత్తో మడమను, మరో చేత్తో వేళ్లను పట్టుకోవాలి. నెమ్మదిగా వేళ్లను వెనక్కి లాగాలి. ఈ సమయంలో పాదం అడుగు భాగం సాగుతున్న భావన కలుగుతుంది.

వేళ్లను 20 సెకన్ల పాటు అలాగే పట్టుకొని, విశ్రాంతి తీసుకోవాలి. దీన్ని మూడు సార్లు చేయాలి. జాగ్రత్త: నెమ్మదిగా వేళ్లను సాగదీయాలి. ఎక్కువగా నొప్పి పుట్టకుండా చూసుకోవాలి.

పిక్క సాగదీత

చేతులకు అందేంత దూరంలో గోడకు ఎదురుగా తిన్నగా నిల్చోవాలి. గోడ మీద చేతులను ఆనించాలి.

రెండు పాదాలు నేల మీద సమతలంగా ఉండాలి. ఒక కాలును ముందుకు తెచ్చి, చేతులతో గోడను నొక్కుతూ ముందుకు వంగాలి.

ఈ సమయం లో పిక్క భాగం సాగుతున్న భావన కలుగుతుంది. 20 సెకన్ల పాటు అలాగే ఉండి, యథాస్థితికి రావాలి. రెండో కాలుతోనూ ఇలాగే చేయాలి.

జాగ్రత్త: ముందుకు వంగినప్పుడు వెనక కాలు, నడుం తిన్నగా ఉండాలి. మడమ నేల మీది నుంచి పైకి లేవకూడదు.

# ప్రోస్టేట్ ఉబ్బితే?

మగవారిలో 50 ఏళ్లు దాటాక ప్రోస్టేట్ గ్రంథి ఉబ్బటం చూస్తుంటాం. మూత్రాశయం దిగువన, మూత్రనాళం చుట్టూ కరచుకొని ఉండే ఇది చాలామందిలో క్రమంగా సైజు పెరుగుతూ వస్తుంటుంది. మూత్రాశయం, మూత్రనాళం మీద ఒత్తిడి కలగజేస్తుంది. దీంతో మూత్రం ధార సన్నబడటం, ధార రెండుగా పడటం, పూర్తిగా విసర్జన కాకపోవటం, తరచూ బాత్రూమ్‌కు వెళ్లాల్సి రావటం వంటి ఇబ్బందులు మొదలవుతుంటాయి. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే డాక్టర్‌ను సంప్రదించటం మంచిది. కొన్ని పరీక్షలతో సమస్యను గుర్తించి, పరిష్కార మార్గం చూపుతారు. ఒక్క మందులే కాదు.. కొన్ని తేలికైన ప్రవర్తన మార్పులతోనూ ప్రోస్టేట్ ఇబ్బందుల నుంచి ఉపశమనం పొందొచ్చు.

రాత్రి పడుకోవటానికి ఒకట్రెండు గంటల ముందు నీరు, ద్రవాలు తీసుకోవటం మానెయ్యాలి.

బయటికి ఎక్కడికైనా వెళ్తున్నప్పుడు ద్రవాలు మితంగానే తాగాలి.



మూత్రం వస్తున్నట్టు అనిపించగానే బాత్రూమ్‌కు వెళ్లాలి. బలవంతంగా ఆపొద్దు.

మూత్ర విసర్జనకు వేళలను నిర్ణయించుకోవాలి. మూత్రం రాకపోయినా కూడా ఆ సమయంలో విసర్జన చేయాలి.

బాత్రూమ్‌కు వెళ్లినప్పుడు మూత్రాశయం పూర్తిగా ఖాళీ అయ్యేంతవరకు విసర్జించాలి. దీంతో తరచూ బాత్రూమ్‌కు పరుగెత్తాల్సిన అవసరం తప్పుతుంది.

అలర్జీ, ముక్కుదిబ్బడ తగ్గటానికి సొంతంగా కొనుక్కొని వాడే కొన్ని మందులతోనూ మూత్రం ధార నెమ్మదించొచ్చు. మూత్రాశయం పూర్తిగా ఖాళీ కాకపోవచ్చు. కాబట్టి ఇలాంటి మందులు వాడేటప్పుడు జాగ్రత్త అవసరం.

# శ్వాసకు మత్స్యాసనం

కొన్ని ఆసనాలు కొన్ని జబ్బుల ఉపశమనానికి తోడ్పడతాయి. మత్స్యాసనం ఇలాంటిదే. గాఢంగా ఊపిరి తీసుకునేలా చేసే ఇది శ్వాసకోశ జబ్బుల లక్షణాలు తగ్గటానికి సాయం చేస్తుంది. అంతేకాదు, పీయూష గ్రంథినీ ఉత్తేజితం చేస్తుంది. ఛాతీ, మెడను సాగదీస్తుంది. మెడ, భుజాల్లో ఒత్తిడిని తగ్గిస్తుంది. మరి దీన్నెలా వేయాలి?

వెల్లకిలా పడుకోవాలి. పాదాలు తాకించి ఉంచాలి. చేతులను రెండు పక్కలా తిన్నగా చాచాలి. చేతులను పిరుదుల కిందికి తేవాలి. అరచేతులు నేలకు తాకేలా చూసుకోవాలి. మోచేతులు శరీరానికి అంటి ఉండాలి. శ్వాస తీసుకొని తల, ఛాతీని పైకి లేపాలి. ఛాతీని పైకెత్తుతూ తలను వెనక్కు వంచి, నేలకు తాకించాలి. మోచేతులతో నేలను గట్టిగా అదుముతూ తల మీద ఎక్కువ భారం పడకుండా చూడాలి. తొడలు, కాళ్లతో నేలను నొక్కుతూ ఛాతీని పైకి లేపాలి. వీలైనంత సేపు అలాగే ఉండాలి. నెమ్మదిగా గాఢంగా శ్వాస తీసుకొని, వదలాలి. తర్వాత తలను పైకి లేపి, ఛాతీని కిందికి దించాలి. యథాస్థితికి రావాలి. కాసేపు విశ్రాంతి తీసుకోవాలి.



జాగ్రత్త: అధిక రక్తపోటు, రక్తపోటు పడిపోవటం, పార్శ్వనొప్పి, నిద్రలేమి, మెడ నొప్పి, నడుం నొప్పితో బాధపడేవారు దీన్ని చేయరాదు.

# బద్ధకం బంధిస్తే?


వయసు మీద పడినవారిలో మలబద్ధకం ఎక్కువ. సాధారణంగా వారానికి మూడు కన్నా తక్కువసార్లు విరేచనం కావటాన్ని మలబద్ధకంగా భావిస్తుంటారు. అయితే ఎన్నిసార్లు విసర్జనకు వెళ్తున్నారనేది వ్యక్తులను బట్టి మారిపోతుంది. కొందరు రోజులో చాలాసార్లు విసర్జనకు వెళ్లొచ్చు. కొందరికి వారానికి ఒకట్రెండు సార్లే విరేచనం కావొచ్చు. తీరు ఏదైనా గానీ మునుపటి కన్నా తక్కువసార్లు విరేచనం అవుతున్నా, విసర్జనకు కష్టపడుతున్నా, మలం గట్టిగా, పొడిగా వస్తున్నా, నొప్పి పుడుతున్నా, పూర్తిగా విసర్జన కాలేదని అనిపిస్తున్నా సమస్యగానే పరిగణించాల్సి ఉంటుంది.

ఏంటీ సమస్య?

మలబద్ధకానికి మూలం పెద్దపేగు మలంలోని నీటిని మరీ ఎక్కువగా సంగ్రహించుకోవటం. మనం తిన్న ఆహారం జీర్ణకోశంలోకి ముందుకు సాగుతున్నప్పుడు పేగులు నెమ్మదిగా పోషకాలను గ్రహించుకుంటాయి. పాక్షికంగా జీర్ణమైన ఆహారం చిన్నపేగుల్లోంచి పెద్దపేగులోకి వెళ్లి, మలంగా ఏర్పడుతుంది. పెద్దపేగు దీనిలోని నీటిని గ్రహించుకొని, మరింత గట్టిపడేలా చేస్తుంది. మలబద్ధకం గలవారిలో జీర్ణకోశం నుంచి ఆహారం నెమ్మదిగా కదులుతుంది. దీంతో నీటిని సంగ్రహించుకోవటానికి పెద్దపేగుకు ఎక్కువ సమయం లభిస్తుంది. ఫలితంగా మలం పొడిగా, గట్టిగా అవుతుంది.

ఎందుకీ బద్ధకం?

మలబద్ధకానికి జీవన విధానం, మందులు, జబ్బుల వంటి అంశాలెన్నో కారణమవుతాయి.



ఆహారంలో తగినంత పీచు పదార్థం లేకపోవటం.

సరిపడినంత నీరు తాగకపోవటం.

వ్యాయామం, శారీరక శ్రమ అంతగా చేయకపోవటం.

దినచర్య మారటం.. అంటే ప్రయాణాలు చేయటం, భోజనం చేయకపోవటం, నిద్రించే వేళలు మారటం వంటివి.

మానసిక ఒత్తిడి.

విరేచనం అయ్యేట్టు అనిపించినా ఆపటం.

నొప్పి, కుంగుబాటు, ఛాతీ మంట, అలర్జీ తగ్గించే మందులు. ఐరన్ మాత్రలు. క్యాల్షియం ఛానెల్ బ్లాకర్ల వంటి కొన్నిరకాల అధిక రక్తపోటు మందులు. మానసిక జబ్బులు, మూర్ఛ మందులు.

హైపోథైరాయిడిజమ్, మధుమేహం, రక్తంలో క్యాల్షియం ఎక్కువగా ఉండటం, పెద్దపేగు క్యాన్సర్, పేగు పూత, పెద్దపేగులో తిత్తుల వంటి జబ్బులు.

తగ్గించుకునే మార్గమేది?

వృద్ధుల్లో మలబద్ధకం ఎక్కువే అయినా కొన్ని జాగ్రత్తలతో దీన్ని నివారించుకోవచ్చు.

తగినంత నీరు తాగటం చాలా ముఖ్యం. వృద్ధులు రోజుకు కనీసం 8–10 గ్లాసుల నీరు, ద్రవాలు తీసుకోవటం మంచిది. మలం గట్టిగా వస్తుంటే ఇంకాస్త ఎక్కువ నీరు తాగాలి. దీంతో మలం మెత్తబడి, సాఫీగా విరేచనం అవుతుంది.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy